Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 248 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్,గురువారం02-10-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375



## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కన్నుమూత

2లో

- హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి తుదిశ్వాస
- కొంతకాలంగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న దామోదర్ రెడ్డి



## బీఆర్ఎస్ పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదు

2లో

- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న కవిత
- రెండు నెలలు ఆగి ఎన్నికలు పెడితే వచ్చే నష్టమేంటని ప్రశ్న
- కోర్టులను ఈటల తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శ

# మహిళలపై నేరాల్లో తెలంగాణ టాప్..



భారత్‌లో మహిళలపై నేరాలు ఏమాత్రం తగ్గడం లేదు. 2023 సంవత్సరంలో దేశవ్యాప్తంగా దాదాపు 4.5 లక్షల కేసులు నమోదైనట్లు జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) తన తాజా నివేదికలో వెల్లడించింది. గత రెండేళ్లతో పోల్చితే ఈ సంఖ్య స్వల్పంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఎన్‌సీఆర్‌బీ ఈ నివేదికను రూపొందించింది.

నివేదిక ప్రకారం.. 2023లో మొత్తం 4,48,211 కేసులు నమోదు కాగా, 2022లో ఈ సంఖ్య 4,45,256గా, 2021లో 4,28,278గా ఉంది. దీన్నిబట్టి చూస్తే మహిళలపై నేరాలు క్రమంగా పెరుగుతున్నాయని స్పష్టమవుతోంది. దేశవ్యాప్తంగా ప్రతి లక్ష మంది మహిళలకు 66.2 నేరాలు జరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ కేసుల్లో ఛార్జిషీట్ల దాఖలు రేటు 77.6 శాతంగా నమోదైంది.

మహిళలపై నేరాల రేటులో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం గమనార్హం. తెలంగాణలో ప్రతి లక్ష మంది మహిళలకు 124.9 నేరాలు నమోదయ్యాయి. ఈ జాబితాలో రాజస్థాన్ (114.8), ఒడిశా (112.4), హర్యానా (110.3), కేరళ (86.1) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అయితే, అత్యధిక సంఖ్యలో కేసులు నమోదైన రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ (66,381) మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత మహారాష్ట్ర (47,101), రాజస్థాన్ (45,450), పశ్చిమ బెంగాల్ (34,691), మధ్యప్రదేశ్ (32,342) రాష్ట్రాలు నిలిచాయి.నమోదైన కేసుల్లో అత్యధికంగా భర్త లేదా వారి బంధువుల క్రూరత్వానికి (ఐపీసీ సెక్షన్ 498ఏ) సంబంధించినవే ఉన్నాయి. ఇలాంటి కేసులు 1,33,676 నమోదు కాగా, కిడ్నాప్, అపహరణ కేసులు 88,605 ఉన్నాయి. మహిళల గౌరవానికి భంగం కలిగించే ఉద్దేశంతో జరిగిన దాడులు 83,891 నమోదు కాగా, అత్యాచారం కేసులు 29,670గా ఉన్నాయి. వీటితో పాటు వరకట్న హత్యలు, ఆత్మహత్యకు ప్రేరేపించడం వంటి కేసులు కూడా గణనీయ సంఖ్యలో నమోదైనట్లు ఎన్‌సీఆర్‌బీ నివేదిక స్పష్టం చేసింది.



## దసరా తరువాత బిసి గర్జన

**హైదరాబాద్:** బిసిల సంక్షేమం, అభివృద్ధితో పాటు వారు రాజకీయంగా పైకి ఎదగాలన్న లక్షంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. మన బిసి రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చేసిన కృషి, పడిన తపన గురించి బిసిలకు వివరించేందుకు దసరా పండుగ త ర్వాత 'బిసి గర్జన' పేరిట భారీ బహిరంగ సభ ని ర్వహించాలని సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. బుధవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మ హేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామితో సమావేశమయ్యా రు. స్థానిక ఎన్నికల్లో వంద శాతం స్థానాలను కై వసం చేసుకోవాలని మంత్రులకు, పార్టీ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. జెడ్‌పిటిసి అభ్యర్థుల జాబితాను ఈ నెల ఏడవ తేదీన ప్రకటించే విధంగా కార్యాచరణను రూపొందించుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. బిసి రిజర్వేషన్లపై కోర్టులో దాఖలైన కేసు, ఈ నెల ఎనిమిదిన విచారణ, ఈ కేసులో పార్టీ బిసి నేతలతో ఇం ప్లీడ్ పిటిషన్ దాఖలు చేయించడం, జడ్‌పిటిసి పదవులకు పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులతో జాబితా సిద్ధం చేసుకోవడం ముఖ్యంగా బిసిల కోసం తాము పడిన కష్టాన్ని, తీసుకున్న చర్యల గురించి బిసిల్లోకి మరింతగా తీసుకెళ్ళాల్సిన అంశంపైనా వారు చర్చించారు. బిసిల సంక్షేమం, అభివృద్ధితో పాటు వారు రాజకీయంగా పైకి ఎదగాలన్న లక్షంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని

మిగతా 2లో

# మేడిగడ్డ పునరుద్ధరణ



**హైదరాబాద్:** బ్యారేజీలను మరమ్మతు చేయాలని జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డిఎస్‌ఏ ) తన రిపోర్టులో పేర్కొనగా ఆ నివేదిక ఆధారంగా పనులు మొదలు పెట్టాలని ప్రభుత్వం కాళేశ్వరం ప్రా జెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు మరమ్మతులు చేయాలని ప్రభుత్వం ని ర్ణయించింది. వాటి పునరుద్ధరణ డిజైన్ల కోసం ప్రభుత్వం టెండర్లు పిలిచింది. కాళేశ్వరం ప్రా జెక్టులో భాగమైన ఈ మూడు కీలక బ్యారేజీల పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టుల విషయంలో జరిగిన అవకతవక లు, అక్రమాలు, డిజైన్ లోపాలపై ఇప్పటికే రా ష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ డిజైన్‌లకు ఆహ్వానం పలకడం విశేషం. ఆ మూడు బ్యారేజీల డిజైన్ ఏజెన్సీలను ఎం పిక చేసేందుకు టెండర్‌లను ఆహ్వానించింది. దీంతో గతంలో ఎన్‌డిఎస్‌ఏ కమిటీ దర్యాప్తు ఆధారంగా రిహాబిలిటేషన్, రిపోర్టేషన్ డిజైన్లు రుపొందించాల్సి ఉంటుంది. అలాగే ఈ కొత్త డిజైన్ల కోసం ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్ర ప్రభుత్వం కంపెనీలకు గ డువు ఇచ్చింది. బ్యారేజీల పునరుద్ధరణకు ఈఓఐ పిలవాలని, మేడిగడ్డ, అన్నారం, సుం దిళ్ల బ్యారేజీలకు అవసరమైన కొత్త డిజైన్లను

మిగతా 2లో



## యుద్ధాల్లో సాంకేతికత పెరిగింది.. ఇది ఆందోళన కలిగించే అంశం:

2లో

- రాజ్‌నాథ్ సింగ్
- రక్షణ రంగంలో పరిశోధన, అభివృద్ధి బలోపేతం కోసం వినూత్న వ్యవస్థను రూపొందిస్తామన్న కేంద్రమంత్రి




దసరా పండగ కొత్త ఆరంభాలకు నాంది పలికే ఓ అద్భుతమైన పర్వదినం.. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన పండగ నుంచి మీ ప్రయత్నాలన్నీ దిగ్విజయం కావాలని కోరుకుంటూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక తరపున మరియు నా తరపున



ప్రతి ఒక్కరికి దసరా శుభాకాంక్షలు..

ఇట్లు మీ సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ జే.భాస్కర్

# దసరా తరువాత బిసి గర్జన

సూచించారు. ఇందులో భాగంగా బీసీ గర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కూడా ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ విషయంపై బిసి మంత్రులు, ఎమ్మెల్యేలతో మరోసారి ప్రత్యేకంగా సమావేశమై బహిరంగ సభను ఎక్కడ నిర్వహించాలి ?, ఏ తేదీన నిర్వహించాలి ? అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. శాసనసభ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన మేరకు రిజర్వేషన్లు కల్పించిన అంశంపై తిరిగి కామారెడ్డిలో బహిరంగ సభ నిర్వహించాలని అనుకున్నప్పటికీ భారీ వర్షాల కారణంగా వాయిదా వేసిన అంశం కూడా చర్చకు వచ్చింది. బీసీ గర్జనను కామారెడ్డిలోనే నిర్వహిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అయినట్టు తెలిసింది. ఈ అంశంపై అందరితో చర్చించాకే తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. 5వ తేదీ వరకు పిసిసికి ఆశావాహుల జాబితా ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి నామినేషన్ల దాఖలు ప్రారంభం కానున్నందున ఏడవ తేదీన అభ్యర్థుల జాబితా ప్రకటించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు ఈ నెల 5 వ తేదీకల్లా ఆశావాహుల జాబితా సిద్ధం చేసి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు అందజేయాలని జిల్లా ఇంచార్జీ మంత్రులకు, జిల్లా మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం మరోసారి గుర్తు చేసారు. అయితే ఆశావాహులు ఎంతమంది ఉన్నప్పటికీ వడబోసి ఒక్కో స్థానానికి ముగ్గురు పేర్ల చొప్పున మాత్రమే పంపిస్తే ఎంపికకు సులువు అవుతుందని సీఎం సూచించినట్లు తెలిసింది. వడబోతలో ఎప్పటి నుంచి పార్టీలో ఉన్నారు, పార్టీకి వారు ఏ మేరకు సేవలందించారు, సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల ఎంపిక జరగాలని సూచించారు. చడం జరిగింది. విజయావకాశాలు మెండుగా ఉన్న అభ్యర్థుల పేర్లనే పిసిసి అధ్యక్షుడికి పంపించాలని సూచించారు. ఎంపిటిసి అభ్యర్థుల ఎంపిక జిల్లా నేతలే.. ఇదిలాఉండగా ఎంపిటిసి అభ్యర్థుల ఎంపిక బాధ్యత జిల్లా నేతలదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేసారు. అభ్యర్థులను ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఎలాంటి వివాదాలకు తావు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ జిల్లా నేతలకు దిశా నిర్దేశం చేసినట్టు గాంధీ భవన్ వర్గాలు తెలిపాయి. పార్టీ కోసం అంకితమైన భావంతో పని చేసే నాయకులు, కార్యకర్తలనే ఎంపిక చేయాలని, పైరవీలకు ఛాన్స్ ఇవ్వరాదని పార్టీ రాష్ట్ర నాయకత్వం జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు, డీసీసీ ముఖ్య నేతలకు సూచించినట్టు సమాచారం. పైరవీలకు ఆస్కారం ఇవ్వవద్దని, పార్టీకి వారు అందించిన సేవలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పార్టీలో మొదటి నుంచి ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలని మహేశ్‌కుమార్ గౌడ్ సూచించినట్టు తెలిసింది.

# మేడిగడ్డ పునరుద్ధరణ

రూపొందించేందుకు అంతర్జాతీయ స్థాయి సంస్థల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ) కో రుతూ ప్రభుత్వం జాతీయ స్థాయిలో నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు ఈఓఐ పిలవాలని నీటిపారుద ల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా గత నెల 19వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. ఆ తర్వాత కేవలం రెండు వారాల్లోగా డిజైన్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించడంతో ఈ ప్రక్రియ మరింత వేగం పుంజుకుంది. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డిఎస్‌ఏ) సిఫార్సుల మేరకు ఈ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు. దీని ప్రకారం, వానాకాలానికి ముందు, ఆ తర్వాత బ్యారేజీల వద్ద భూభౌతిక, భూసాంకేతిక పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. డిజైన్ల తయారీకి అంతర్జాతీయ సంస్థల నుంచి ప్రభుత్వం ఈఓఐ కోరింది. వరద ప్రవాహం తగ్గిన తరువాత బ్యారేజీలను మరమ్మతు చేయాలని జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డిఎస్‌ఏ ) తన రిపోర్టులో పేర్కొనగా ఆ నివేదిక ఆధారంగా పనులు మొదలు పెట్టాలని ప్రభుత్వం సంకల్పించింది. డిజైన్ కన్సల్టెంట్ ఎంపిక ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. అదే సమయంలో తుమ్మిడిహట్టి వద్ద కూడా బ్యారేజీ నిర్మిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇప్పటికే వర్షా కాలానికి ముందు చేపట్టాల్సిన పరీక్షలను అధికారులు పూర్తి చేశారు. అయితే, ప్రస్తుతం వరదల కారణంగా వర్షాకాలం తర్వాత చేయాల్సిన పరీక్షలకు ఆటంకం ఏర్పడింది. ముఖ్యంగా మేడిగడ్డ బ్యారేజీకి డిసెంబర్ లేదా జనవరి వరకు, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలకు నవంబర్ వరకు వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో, సమయం వృథా కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రణాళికతో ముందుకెళ్తోంది. టెక్నికల్, ఫైనాన్షియల్ బిడ్ల ప్రక్రియ పూర్తయ్యేలోగా మిగిలిన పరీక్షలను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా అర్హత సాధించిన సంస్థలను సైతం ఈ పరీక్షల ప్రక్రియలో భాగస్వాములను చేయాలని యోచిస్తున్నట్లుగా సమాచారం. టెక్నికల్ బిడ్, ఫైనాన్షియల్ బిడ్ ప్రక్రియలు పూర్తయ్యేలోగా మూడు బ్యారేజీల్లో పరీక్షలు పూర్తవుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈనెల 15వ తేదీ సాయంత్రం ఏజెన్సీ ఎంపిక 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాకు కుంగింది. సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లోనూ భారీగా సీపేజీలు బయటపడ్డాయి. ఈ రెండు బ్యారేజీలకు తాత్కాలికంగా మరమ్మతులు చేసినప్పటికీ నీటి నిల్వకు అవకాశం లేకుండా పోయింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల శక్తి మంత్రిత్వశాఖకు లేఖ రాయగా సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో నిపుణుల కమిటీని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నియమించింది. ఈ కమిటీ గత ఏడాది మే నెలలో ప్రాథమిక నివేదిక ఇచ్చింది. డిజైన్లు, నిర్మాణం, నాణ్యత, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సహా అనేక వైఫల్యాలున్నట్లు గుర్తించింది. బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడానికి వీల్లేదని, అలా చేస్తే మరింత నష్టం వాటిల్లుతుందని పేర్కొంది. ఈ మేరకు కొన్ని డిజైన్లు, డ్రాయింగ్‌లను సూచించింది. ఈ మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బారేజీల పునరుద్ధరణ, రెస్టోరేషన్ డిజైన్ల కోసం ప్రసిద్ధ డిజైన్ ఏజెన్సీల నుంచి ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్‌ను ఆహ్వానించింది. సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయానికి డిజైన్ ఏజెన్సీలు తమ ప్రతి పాదనలను సీల్డ్ చేసిన కవర్‌లో ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు సమర్పించాలి. అదే రోజు సాయంత్రం 5 గంటలకు జలసౌధ భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ కవర్లు ఓపెన్ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రక్రియలో ఎంపికైన ఏజెన్సీలు ఎన్‌డిఎస్‌ఏ కమిటీ సూచనల మేరకు బ్యారేజీల పునరుద్ధరణ డ్రాయింగులు, డిజైన్లు సిద్ధం చేయాల్సి ఉంటుంది. పూర్తి వివరాలను నీటిపారుదల శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచినట్టు ఆ శాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కన్నుమూత

కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి (73) కన్నుమూశారు. గత కొంతకాలంగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. వారం క్రితం ఆరోగ్యం విషమించడంతో ఆయనను కుటుంబసభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. ఆయన అంత్యక్రియలు ఈ నెల 4న సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అంతకంటే ముందు, శుక్రవారం (అక్టోబర్ 3న) ఆయన భౌతికకాయాన్ని హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ నివాసానికి, సాయంత్రానికి ప్రజలు, కార్యకర్తల సందర్శనార్థం సూర్యాపేటకు తరలించనున్నారు. దామోదర్‌రెడ్డి మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని సీఎం గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు కూడా తమ సంతాపం ప్రకటించారు. దామోదర్‌రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ నేతలు అన్నారు. రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని కలిగి ఉన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ఆయన నాలుగు సార్లు శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. తుంగతుర్తి నియోజకవర్గం నుంచి 1985 నుంచి 2009 వరకు ఐదుసార్లు పోటీ చేసి.. నాలుగుసార్లు గెలిచారు. ఒక్కసారి మాత్రమే ఓడిపోయారు. 1988, 1989లలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. 1994లో కాంగ్రెస్ టికెట్ నిరాకరించినప్పుడు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలవడం ఆయన రాజకీయ పట్టుకు నిదర్శనం. 1999లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి టీడీపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. 2004లో టీడీపీ అభ్యర్థిపై మళ్లీ గెలిచారు. ఆ తర్వాత 2009లో సూర్యాపేట నుంచి గెలిచి, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో ఐటీ శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. దామోదర్ రెడ్డి 2014, 2018, 2023 ఎన్నికల్లో ఓడిపోయారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు శ్రీరామసాగర్ జలాలను తీసుకురావడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయం.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు

వెల్లడించారు. 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల ప్రాతిపదికన ధరలు ఇతర విషయాలను పరిగణనలోకి తీసుకుని పెంపుదల నిర్ణయం తీసుకున్నారు. బేసిక్ పే , పెన్షన్ పరిధిలో ఉండే ఇప్పటి 55 శాతం డిఎ, డిఆర్‌లను మూడు శాతం కలిపి ఈ ఏడాది జులై 1 నుంచి లెక్కకట్టి ఉద్యోగులు, పింఛన్‌దార్లకు చెల్లిస్తారని మంత్రి తెలిపారు. దేశంలో గోధుమ పంటకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ని క్వింటాలుకు 6.59 శాతం అంటే రూ 160 చొప్పున పెంచాలని కేంద్ర మంత్రిమండలి నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్‌లో ఆమోదం దక్కింది. ఇకపై క్వింటాలు ధర రూ 2,585 అవుతుంది. ఇంతకు ముందు వరకూ ఇది రూ 2,425గా ఉంది. దేశంలో ప్రధాన శీతాకాలపు అంటే రబీ పంటగా గోధుమ ఉంది. %ూశ్రీంశీ =ముఎ% - మేడిగడ్డ పునరుద్ధరణ రూ 11,440 కోట్లతో పప్పుల ఉత్పత్తికి సంకల్పం దేశంలో వివిధ రకాల పప్పుల వాడకానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర సమగ్ర రీతిలో ఆత్మనిర్భరత పథకం తీసుకువచ్చింది. ఆరు సంవత్సరాల పాటు అమలులో ఉండే ఈ పథకం అమలుకు రూ 11,440 కోట్ల ఆర్థిక కేటాయింపుల నిర్ణయానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పప్పుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడమే ఈ పథకం లక్ష్యం అని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ పథకం తీసుకువచ్చారు. నిత్యావసర ఆహార సరుకులు అయిన కందిపప్పు, మినప, పెసర ఇతరత్రా పప్పుల ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో ఈ పథకానికి సంకల్పించారు. 203032 నాటికి దీనిని 3650 లక్షల టన్నులకు చేర్చాలని సంకల్పించారని మంత్రి తెలిపారు. ఇప్పుడున్న హెక్టారుకు 881 కిలోల దిగుబడిని 1130 కిలోల స్థాయికి పెంచాలనేదే ఆలోచన అంతకు మించి మా ముందున్న లక్ష్యం అని ప్రభుత్వం తెలిపింది. %ూశ్రీంశీ =ముఎ% - రైతులు బలి 86వేల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య దేశంలో కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాలు (కెవిఎస్) ఆరంభించాలనే నిర్ణయానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీనితో మొత్తం మీద 86,000 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యా సౌకర్యం ఏర్పాట్లు జరుగుతాయి. కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిధిలో 7 కెవిఎస్‌లు ఆరంభిస్తారు. మిగిలిన వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు ఆరంభించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ సరైన సంఖ్యలో కెవిపిలు లేని చోట్లను గుర్తించారు. ఈ మేరకు ఆమోదిత కెవిపిలలో 20 వరకూ ఆయా జిల్లాలో నెలకొల్పుతారని మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులకు తెలిపారు. కొత్తగా కేంద్రీయ విద్యాలయాల స్థాపనకు రూ 5862.55 కోట్లు వ్యయం అవుతుంది. జాతీయ విద్యావిధానంలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రత్యేకించి వెనుకబడిన జిల్లాల్లో ఆదర్శ పాఠశాలలు నెలకొల్పాలనే తలంపునకు అనుగుణంగా ఇప్పుడు 57 కెవిపిలు కొత్తగా ఆరంభం అవుతాయి. %ూశ్రీంశీ =ముఎ% - మందస్తు జాగ్రత్తలు రాష్ట్రానికి కొత్తగా నాలుగు కేంద్రీయ విద్యాలయాలు : కిషన్‌రెడ్డి రాష్ట్రానికి కొత్తగా నాలుగు కేంద్రీయ విద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం కేటాయించడం శుభపరిణామమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 35 కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించగా, అందులో నాలుగు తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వడం సంతోషకరమని ఆయన బుధవారం ట్వీట్ చేశారు. ఇందుకు ప్రధాని నరేంద్ర మోడికి, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో, ములుగు జిల్లా కేంద్రం (గిరిజన ప్రాంతం)లో, జగిత్యాల రూరల్ మండలంలోని చెల్గలలో, వనపర్తి జిల్లా నాగవరం శివారులో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నదని ఆయన వివరించారు. ఇంకా నాలుగు వందల కోట్ల రూపాయలతో 832 పిఎం-శ్రీ పాఠశాలలను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. వెయ్యి కోట్ల రూపాయలతో ములుగు జిల్లాలో సమ్మక్క-సారక్క సెంట్రల్ లైబ్రరీ విశ్వవిద్యాలయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీతో నాకు ఎలాంటి

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసమే తమ పోరాటమని ఆమె స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందే వరకు కేవలం రెండు నెలలు ఆగి ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేంటని ఆమె ప్రశ్నించారు. ఒకవైపు జీవో ఇచ్చి, మరోవైపు తమ అనుచరులతోనే కోర్టులో కేసు వేయించారని, ఈ విషయం సోషల్ మీడియాలో కూడా చర్చనీయాంశమైందని ఆమె వ్యాఖ్యానించారు. గ్రామాల్లో లేని సామాజికవర్గాలకు కూడా రిజర్వేషన్లు కేటాయించడం గందరగోళానికి దారితీస్తోందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన వివరాలను బయటపెడితే రిజర్వేషన్ల కేటాయింపులో స్పష్టత వస్తుందని కవిత సూచించారు. ఇదే సమయంలో, స్థానిక ఎన్నికలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపైనా కవిత తీవ్రంగా స్పందించారు. న్యాయస్థానాలను తప్పుదోవ పట్టించేలా ఈటల మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యలు సొంతమా లేక పార్టీవి చెప్పించారా అని నిలదీశారు. ఈ వ్యాఖ్యల పట్ల ఈటల రాజేందర్ బీసీ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. మరోవైపు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చి గెజిట్ విడుదల చేసిందని ఆరోపించారు. అయితే, బతుకమ్మ నిమజ్జన కార్యక్రమంలో సీఎం పాల్గొనడాన్ని ఆమె స్వాగతించారు. ఈ సందర్భంగా, తనకు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని కవిత స్పష్టం చేయడం గమనార్హం.

## యుద్ధాల్లో సాంకేతికత పెరిగింది.. ఇది ఆందోళన కలిగించే అంశం: రాజ్‌నాథ్ సింగ్

ప్రస్తుత యుద్ధాల్లో ఆధునిక సాంకేతికత వినియోగం ఆందోళనకరంగా పెరుగుతోందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. డిఫెన్స్ అకౌంట్స్ డిపార్టుమెంట్ 278వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన ప్రసంగిస్తూ, భారత రక్షణ రంగంలో పరిశోధన, అభివృద్ధిని బలోపేతం చేయడానికి ఒక వినూత్నమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించనున్నట్లు వెల్లడించారు. యుద్ధాల్లో ఆధునిక సాంకేతికత వినియోగం పెరగడంపై రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. అత్యాధునిక సాంకేతికతలు సంవత్సరాల తరబడి పరిశోధన మరియు అభివృద్ధి ఫలితంగా రూపొందించబడినవని ఆయన పేర్కొన్నారు. మనం కూడా ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులు మారుతున్నాయని, దేశ భద్రతా అవసరాలు కూడా పెరుగుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ కారణంగానే రక్షణ బడ్జెట్ ప్రతి సంవత్సరం పెరుగుతోందని ఆయన అన్నారు. బడ్జెట్ పెరుగుతున్నందున, దానిని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత కూడా రెట్టింపు అవుతుందని ఆయన స్పష్టం చేశారు. సాంకేతిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. దేశీయ సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి నిధులను పెంచుతున్నట్లు ఆయన తెలిపారు.

## కేసీఆర్ పాలన రైతులకు స్వర్ణయుగం : కేటీఆర్

తెలంగాణలో 2014 నుంచి పదేళ్ల కాలంలో రైతుల బలవన్మరణాలు తగ్గాయన్న జాతీయ నేర గణాంక విభాగం నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ ద్వారా స్పందన తెలియజేశారు. కేసీఆర్ రైతుబంధు పాలన రైతులకు స్వర్ణయుగమనే విషయం మరోమారు రుజువైందని ఆయన పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులవల్ల 2014 నుంచి 2023 మధ్య తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. %2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉన్నదని, అదే 2023లో ఆ ఆత్మహత్యల సంఖ్య 56కు తగ్గిందని కేటీఆర్ చెప్పారు. అంటే 96 శాతం తగ్గుదల నమోదైందని అన్నారు. దేశంలోని రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ వాటా 2014లో 10.9 శాతం ఉంటే.. 2023 నాటికి అది 0.51 శాతం తగ్గిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి తారుమారైందని విమర్శించారు. రెండేళ్లలోనే 700 మందికిపైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు: తెలంగాణలో కాం గ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రెండేళ్లలో 700కు పైగా అన్నదాతల బలవన్మరణాలు జరగడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో, ముఖ్యమంత్రిగా కే సీఆర్ అమలు చేసిన 'రైతు బంధు' వంటి పథకాల తో తెలంగాణ రైతుల జీవితాల్లో స్వర్ణయుగం నెలకొందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు (కేటీఆర్) స్పష్టం చేశారు. కేసీఆర్ సుపరిపాలన వల్లే రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు దేశంలో అత్యధికంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలే రుజువు చేస్తున్నాయని ఆయన పేర్కొన్నా రు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదికలోని వివరాలను ఉటంకించారు. అద్భుతమైన ప్రగతిని సాధించిన తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పరిస్థితి తారుమారైందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలన ముగిసే నాటికి 56 ఆత్మహత్య లు నమోదైతే,' కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన త ర్వాత కేవలం రెండేళ్లలోనే సుమారు 700కు పైగా అన్నదాతల బలవన్మరణాలు నమోదయ్యాయి. ఇ ది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ, అమానవీయ పాలనకు నిదర్శనమని విమర్శించారు. ఎన్‌సిఆర్‌బి ని వేదిక ప్రకారం పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ హయాం లో రైతుల ఆత్మహత్యల తగ్గింపు దేశంలోనే అత్యధికంగా తెలంగాణలోనే నమోదైందని తెలిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1, 347 గా ఉంటే, కేసీఆర్ పాలన ముగిసే నాటికి, 2023 నాటికి ఆ సంఖ్య కేవలం 56కు తగ్గిందని చెప్పా రు. అంటే, రైతుల బలవన్మరణాల్లో 95.84 శాతం తగ్గుదల నమోదైందని వివరించారు. అలాగే, 2014లో దేశంలోని మొత్తం రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ వాటా 10.9 శాతంగా ఉండగా, 2023 నాటికి అది కేవలం 0.51 శాతానికి తగ్గిందని తెలిపారు. ఈ గణాంకాలు కేసీఆర్ పాలన సుపరిపాలనకు, మానవత్వంతో కూడిన పాలనకు నిదర్శనమని ఆయన ఉద్ఘాటించారు. రైతు సంక్షేమ పథకాలే కారణం రైతుల ఆత్మహత్యలు ఇంత భారీ స్థాయిలో తగ్గడానికి కారణాలను కేటీఆర్ వివరిస్తూ తాము అమలు చేసిన రైతు బంధు, రైతు బీమా వంటి కార్యక్రమాలు, యుద్ధప్రాతిపదికన సృష్టించిన సాగునీటి సౌకర్యాలు, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా వంటి అంశాలన్నీ ఫలించాయని తెలిపారు. ఇవి రైతు సమాజంలో గొప్ప ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఆర్థికంగా స్థిరత్వాన్ని ఇచ్చాయని వివరించారు. ఈ అద్భుతమైన ప్రగతిని చూసి తాను చాలా సంతోషిస్తున్నానని ఆయన అన్నారు. 'పక్కనే ఉన్న మహారాష్ట్రలో బీజేపీ అధికారంలో ఉండి రైతుల ఆత్మహత్యలు విపరీతంగా జరుగుతున్నాయని తెలిపారు. దేశమంతా ఆలోచించాల్సిన విషయం ఒక్కటే తెలంగాణ ఇది చేయగలిగితే, మహారాష్ట్ర లేదా ఇతర రాష్ట్రాలు ఎందుకు చేయలేకపోతున్నాయి? ప్రభుత్వ సహకారం లేకపోవడం వల్ల ఏ ఒక్క రైతు కూడా చనిపోకుండా, ఆత్మహత్య చేసుకోకుండా ఉండేలా చూసేందుకు ఇతర రాష్ట్రాలు కూడా ఇదే బాటను అనుసరించాలని ఆయన అన్నారు. చివరగా రైతులు చల్లగా, నూరేళ్లు వర్ధిల్లి, సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ కేసీఆర్ రావాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఈ మార్పును సాధ్యం చేసి, తెలంగాణకు గర్వకారణంగా నిలిచిన కేసీఆర్‌కి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్ర ఉద్యోగులకు డీఏ .. రాష్ట్ర ఉద్యోగులకు ఏదీ.. ఐదు డీఏలు ఎగ్గొట్టిన ఘనుడు సీఎం రేవంత్?

దేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్ పెట్టిన ఏకైక ప్రభుత్వం రేవంత్‌రెడ్డి సర్కారేనని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్నచూపు అని ప్రశ్నించారు. బుధవారం ఆయన సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ కమీషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేస్తూ .. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం మొండిచేయి చూపుతున్నదని హరీశ్‌రావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం 3% డీఏను మంజూరు చేస్తూ తీపి కబురు చెప్తే, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్ మాత్రం తెలంగాణ ఉద్యోగులకు చేదు ఫలితాలను అందిస్తున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, ఉద్యోగులపై వివక్షకు ఇది నిదర్శనమని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎకువ జీతం ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని చెప్పారు. దేశంలో ఎకడాలేనివిధంగా మొదటిసారి 42% పీఆర్సీ, రెండోసారి 31% పీఆర్సీ మొత్తంగా 73% పీఆర్సీ కేసీఆర్ ఇచ్చారని గుర్తుచేశారు. దసరా పండుగ రోజు రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ, డీఏ ప్రకటిస్తుందేమోనని ఉద్యోగులు ఆశగా చూశారని, కానీ వారికి నిరాశే మిగిలిందని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీది అభయహస్తం కాదు, భస్మాసుర హస్తమని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీంను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్.. చివరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను కూడా ఖతం చేస్తున్నదని ఎద్దేవా చేశారు. 15 నెలలుగా ఉద్యోగుల వేతనాల నుంచి పెన్షన్ కోసం కట్ చేసిన కాంట్రిబ్యూటరీ ఫండ్ రూ.5,500 కోట్లు ప్రభుత్వం వాడుకున్నదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత పోలీస్ సిబ్బందికి ఐదు ఏరియర్స్, ఐదు సరెండర్ లీవులు, 14 డీఏలు పెండింగ్ ఉన్నాయని, పోలీసుస్టేషన్‌కి ఇచ్చే అలవెన్స్‌లను కూడా బంద్ పెట్టారని హరీశ్‌రావు విమర్శించారు

సత్యమేవ జయతే



# ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

**రాజకీయ పార్టీ నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన : జిల్లా కలెక్టర్ మైరియు ఎలక్షన్ అథారిటి ప్రతీక్ జైన్....**





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..జిల్లాలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్,వార్డు మెంబర్ల ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించి, సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి) ని పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహిం చేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటీని, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీలవారికీ కలెక్టర్ వివరించారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ డి ఇ ఓ, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డి పి ఓ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి మండలానికి అధికారులను నియమించడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి,వీడియో వింగ్, తదితర ఎన్నికల నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అధికారులను నియమించి ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.కల్లెక్టేట్ కార్యాలయము లో ఎన్నికల సందర్బంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఫోన్ నెంబరు 08416-23529 కు సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) సుధీర్, (రెవెన్యూ) లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి ,డి పి ఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవకుడికి ఆర్టీసీ ఘన సన్మానం: రోడ్డు మరమ్మత్తులు చేసిన రత్నమొల్ల రవీందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు



సత్యమేవ జయతే - వికారాబాద్ జిల్లా / నవాబ్ పేట్ : సమాజ సేవలో నిత్యం ముందుండే వికారాబాద్ జిల్లా, నవాబ్ పేట్ మండలం, పులుమామిడి గ్రామానికి చెందిన లిరత్నమొల్ల రవీందర్ రెడ్డి (ఆర్ఆర్ఆర్)లిని ఆర్టీసీ అధికారులు బుధవారం ఘనంగా సన్మానించారు. తన సొంత ఖర్చుతో రహదారి మరమ్మత్తులు చేపట్టి, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేసిన రవీందర్ రెడ్డి సేవానిరతిని ఆర్టీసీ అధికారులు కొనియాడారు.

రోడ్డు మరమ్మత్తులు చేసి ఆర్టీసీ ప్రశంసలు:

రత్నమొల్ల రవీందర్ రెడ్డి గత కొంతకాలంగా తన సొంత డబ్బులతో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. ఈ క్రమంలోనే, తాజాగా నవాబ్ పేట్ మండల కేంద్రం నుండి మీనపల్లి గ్రామం వరకు ఉన్న ముఖ్యమైన రోడ్డుపై ఏర్పడిన గుంతలను ఆయన సొంత ఖర్చుతో పూడ్చి మరమ్మత్తులు చేపట్టారు. రవాణా వ్యవస్థకు అత్యంత కీలకంగా ఉండే ఈ రోడ్డుపై గుంతలు పూడ్చడం ద్వారా ప్రయాణికులకు, ముఖ్యంగా ఆర్టీసీ బస్సులకు, కలిగే ఇబ్బందులను రవీందర్ రెడ్డి తొలగించారు.

దీనిని గుర్తించిన వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ నమ్రత మరియు ఇతర ఆర్టీసీ అధికారులు రవీందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.

చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆకాంక్ష:

ఈ సందర్భంగా వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ నమ్రత మాట్లాడుతూ, "సమాజానికి తన వంతుగా సేవలు అందించాలని ఆలోచించి, ఆచరించే వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. అనునిత్యం రత్నమొల్ల రవీందర్ రెడ్డి చేస్తున్న సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవాలని" ఆకాంక్షించారు.బుధవారం జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు కే గోపాల్, బి. సుదర్శన్, శ్రీశైలం, సురేందర్, దాసులతో పాటు 400 మందికి పైగా ఆర్టీసీ కార్మికులు పాల్గొని రవీందర్ రెడ్డి సేవా స్ఫూర్తిని ప్రశంసించారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పద్మా ప్రతాప్ గౌడ్





కుత్బుల్లాపూర్,నవంబర్ 1, సత్యమేవ జయతే ప్రతినిధి:-బతుకమ్మ పండుగ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో,శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ మండపం వద్ద,శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలల్లో మహిళలతో కలిసి జీడిమెట్ల డివిజన్ మాజీ కార్పొరేటర్ పద్మ ప్రతాప్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పద్మా ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ...కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలను తెలియజేశారు. అన్ని కులాల వారు, పెద్ద, చిన్న అందరూ కలిసి జరుపుకునే పండుగ బతుకమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో,శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీటీసీ జడ్పీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం..



**. వికారాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి...**



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా....తెలంగాణ రాష్ట్రంలో మోగిన ఎన్నికల నాగారా నేపథ్యంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ సారథ్యంలో బిజెపి జిల్లా కార్యాలయం ఎన్నేపల్లిలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తరఫున జిల్లాలోని అన్ని సర్పంచ్, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాల్లో పోటీకి నిలబెడతామని, ఈ ఎన్నికలు కార్యకర్తల ఎన్నికలు కాబట్టి కార్యకర్తలు గెలుపు దిశగా ప్రయత్నం చేస్తూ గ్రామాల్లో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి నిధుల వల్లనే జరుగుతున్నాయని ఈ విషయాన్ని నాయకులు కార్యకర్తలు ప్రజలకు తెలియపరచి ప్రజాక్షేత్రంలో భారతీయ జనతా పార్టీ ని గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెన్న ఈశ్వరప్ప గారు మాట్లాడుతూ టిఆర్ఎస్, కాంగ్రెస్ లు కేవలం గెలుపు కోసం అమలు కానీ ఆచరణీయం కానీ వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టి గతంలో ఓట్లు దండుకున్నారని ప్రస్తుతం ఆ మోసాన్ని గమనించిన యావత్ తెలంగాణ ప్రజలు సంస్థాగత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడానికి సుముఖంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా ఎన్నికల కన్వీనర్ బాలిశ్వర్ గుప్తా, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప, మాజీ జిల్లా అధ్యక్షులు సదానంద రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్, జిల్లా ఎన్నికల కో కన్వీనర్ గణపురం వెంకటయ్య , అమరేందర్ రెడ్డి,ఉడిత్యాల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెంటయ్య గుప్తా, మాధవి, జిల్లా ఉపాధ్యక్షులు యాదయ్య, జి శివరాజ్, సుదర్శన్ గౌడ్, పటేల్ సాయి రెడ్డి, జిల్లా కార్యదర్శిలు రఘుపతి , జంటు పల్లి వెంకట్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాఘవేందర్, జిల్లా మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ప్యాట శంకర్, రవికుమార్ గౌడ్, సుధాకర్ ఆచారి, జడ్పీటీసీ ఇంచార్జిలు, ఎంపీటీసీ ఇంచార్జిలు, మండల పదాధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

సత్యమేవ జయతే - పెద్దపల్లి

పెద్దపల్లి : త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన స్ట్రాంగ్ రూంల విషయంలో సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ఏర్పాట్లను సక్రమంగా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్ లో గల మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూంల పరిస్థితిని బుధవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో కలిసి మదర్ థెరిస్సా కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.

ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను చేసుకోవాలన్నారు. ఎక్కడ ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వ మార్గదర్శకాలు నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట పెద్దపల్లి ఆర్ డీవో బొద్దుల గంగయ్య, పెద్దపల్లి జోన్ డీసీపీ కరుణాకర్, ఏసీపీ గజ్జి కృష్ణయాదవ్, తహసీల్దార్ దండిగ రాజయ్య యాదవ్ , ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శ్రీనివాస్, ఏవో పవన్ కుమార్ , పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవరనేని నిశాంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# పది నెలల తరువాత హత్యాయత్నం కేసును చేధించిన పోలీసులు.. ముగ్గురు అరెస్ట్

సత్యమేవ జయతే - గోదావరిఖని

గోదావరిఖని : గోదావరిఖని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత పది నెలల క్రితం జరిగిన హత్యాయత్నం కేసును ఎట్టకేలాగు పోలీసులు చేధించారు. పట్టణంలోని కోదండరామాలయ సమీపంలో సింగరేణి క్వార్టర్‌లో ఆర్ఎఫ్సీఎల్ అవుట్ సోర్సింగ్, ఫిజీషియన్ అసిస్టెంట్ యశ్వంత్ గుర్తు తెలియని వ్యక్తులు మారణాయుధాలతో దాడికి పాల్పడి హత్యాయత్నం చేశారు.

బాధితుడి భార్య ప్రతిమ పిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టారు. పలు కోణాల్లో విశ్లేషించిన పోలీసులు కుటుంబ సభ్యులు, బంధువులను విచారించారు. యశ్వంత్ ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలో నిందితుడి ముఖం రికార్డు కావడంతో దాని ఆధారంగా విచారణ చేపట్టామని వివరించారు.

ప్రధాన నిందితుడు కన్నం ఛత్రపతిని అతడి ఇంటి వద్ద



అదుపులోకి విచారించి అతడితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేశామని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. నల్లగుల ప్రసాద్ అలియాస్ సన్నీ , అనవేని సాయి తేజను అరెస్టు చేశామన్నారు.కన్నం సంధ్య పరారీలో ఉందని పేర్కొన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకోవడానికి కృషిచేసిన క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ రమేష్, సదానందం , శ్రీనివాస్, కానిస్టేబుళ్లు రమేష్ ,మధుకర్, శ్రీనివాస్‌ను సీఐ అభినందించారు.

సత్యమేవ జయతే
గురువారం 02 అక్టోబర్ 2025

## తెలంగాణ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ శాసనసభ్యులు మరియు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన అన్నారు దేవుడు అందరిని కాపాడాలని తెలిపారు. విజయదశమి పర్వదిన సందర్భంగా ప్రజలు చేపట్టిన ప్రతి పనిలోను విజయం సాధిస్తారని ఆయన ఆకర్షించారు..

## నవాబ్ పేట్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్ జవాళ్ళ బుచ్చయ్య గారు



సత్యమేవ జయతే – వికారాబాద్ జిల్లా / నవాబ్ పేట్ : నవాబ్ పేట్ మండల ప్రజలందరికీ తహసీల్దార్ శ్రీ జవాళ్ళ బుచ్చయ్య హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దసరా పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

తహసీల్దార్ బుచ్చయ్య గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, దసరా (విజయదశమి) పండుగ అసత్యంపై సత్యం సాధించిన విజయాన్ని, అధర్మంపై ధర్మం గెలుపొందిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేస్తుందన్నారు. "ప్రతి ఒక్కరి జీవితంలోనూ చెడుపై మంచి గెలవాలి. అమ్మవారి ఆశీస్సులతో మండల ప్రజలందరూ తాము చేపట్టిన ప్రతి పనిలో విజయం సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలి," అని ఆయన కోరుకున్నారు.

మండలంలోని ప్రజలందరూ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, అలాగే శాంతిభద్రతలకు సహకరిస్తూ, ఇరుగుపొరుగు వారితో సామరస్యాన్ని కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ నవాబ్ పేట్ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తూ, తహసీల్దార్ జవాళ్ళ బుచ్చయ్య గారు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీమతి ఉమా రామ్మోహన్ రెడ్డి...



సత్య మేవ జయతే. వికారాబాద్ జిల్లా.. పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో పరిగి ఎమ్మెల్యే %ం% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి ఉమా రామ్మోహన్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి,వారిని ప్రోత్సహించారు.మహిళా శక్తి, తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ ఉత్సవాలు మన సమాజానికి ఏకత్వం,ఆనందం మరియు సంప్రదాయాలను గుర్తుచేస్తాయని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## దుర్గ మాతను దర్శనం చేసుకున్న వికారాబాద్ టౌన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు కే గోపాల్ ముదిరాజ్...



.. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాలనీలో దుర్గామాతను దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోపాల్ దుర్గ మాత ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలి ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# లోకల్.. లెక్కలు.. ఇవీ..!

### లోకల్.. లెక్కలు.. ఇవీ..!

### - అభ్యర్థులు ఈ రూల్స్ తప్పక తెలుసుకోల్సిందే

### - పోటీ వయస్సు.. ఎన్ని స్థానాల్లో పోటీ చేయొచ్చో తెలుసా..




సత్య మేవ జయతే.వికారాబాద్, జిల్లా. : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసినప్పటి నుంచి పల్లెల్లో ఎన్నికల హడావుడి మొదలైంది. ఎంపీటీసీగా, జెడ్పీటీసీగా ఎలా నిలవాలనే అంశాలపై ఆశావాహులు జోరుగా చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో దర్శిని న్యూస్ ద్వారా అందిస్తున్న నిబంధనలు తెలుసుకోండి. రాష్ట్ర ఎన్నికల సంఘం వర్గాల ద్వారా ఈ సలహాలు, సూచనలు అందించడం జరుగుతుంది.

**రెండు స్థానాలకూ పోటీ చేయొచ్చు!**

జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసే వారు ఆ జిల్లాలోని గ్రామీణ ఓటరుగా నమోదై ఉండాలి. జిల్లా ఓటరుకు జిల్లాలోని ఏ జెడ్పీటీసీ స్థానం నుంచి అయినా పోటీ చేసేందుకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీచేసే వారు సంబంధిత మండలం ఓటరై ఉండాలి. ఆ ఓటరు ఆ మండలంలోని ఏ ఎంపీటీసీ స్థానం నుంచైనా పోటీ చేసేందుకు (రిజర్వేషన్ స్థానం వర్తింపును బట్టి) అవకాశం ఉంటుంది. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజాపరిషత్ ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదై ఉండాలి. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే వరకే మండల, జిల్లా పరిషత్ ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులకు అవకాశం ఉంటుంది. నోటిఫికేషన్ జారీ అయ్యాక ఎలాంటి అవకాశం ఉండదు. ఒక అభ్యర్థి జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు రెండింటికీ ఏకకాలంలో పోటీ చేయొచ్చని రాష్ట్ర ఎన్నికల కమిషన్ వర్గాలను బట్టి తెలుస్తోంది.

ఈ రిజర్వేషన్ల ద్వారా పోటీ

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి అభ్యర్థి 21 ఏళ్ల వయసు పూర్తిచేసుకుని ఉండాలి. మహిళలకు రిజర్వ్ చేసిన సీట్లలో వారే పోటీ చేయాలి. జనరల్ కేటగిరీ సీటుకు కూడా మహిళలు పోటీ పడొచ్చు. ఎస్టీలకు రిజర్వ్ చేసిన స్థానాల్లో పోటీ చేయాలంటే.. తెలంగాణకు సంబంధించి షెడ్యూల్డ్ తెగలుగా ప్రకటించిన ఏదేని ఒక కులం, తెగకు (కమ్యూనిటీకి) చెందినవారై ఉండాలి. ఎస్టీలు ఏ వర్గానికి రిజర్వ్ కాని సీటు (జనరల్)కు కూడా పోటీ చేయొచ్చు. ఎస్సీలు, బీసీలకు రిజర్వ్ చేసిన స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన షెడ్యూల్డ్ కులాలు లేదా వెనుకబడిన తరగతులుగా ప్రకటించిన ఏదైనా సామాజిక వర్గానికి చెందినవారై ఉండాలి. ఈ వర్గాల వారు కూడా ఏ విధంగానూ రిజర్వ్ కాని స్థానాలకు పోటీ చేయొచ్చు.

**పోటీకి వీళ్లు అనర్హులు..**

2018 తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని 22, 23, 24 సెక్షన్ల ప్రకారం అనర్హులై ఉండకూడదు. గతంలో జరిగిన గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నికల ఖర్చు వివరాలను సమర్పిచనందుకు, సరైన పద్ధతిలో సమర్పించనందుకు ఎన్నికల సంఘం ద్వారా అనర్హులుగా ప్రకటించినవారు పోటీకి అనర్హులు. క్రిమినల్ కోర్టు ద్వారా శిక్ష పడితే జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానానికి పోటీ చేసేందుకు అనర్హులు. శిక్ష ముగిసిన తేదీనుంచి ఐదేళ్ల పాటు అనర్హత వర్తిస్తుంది. 1955 పౌరహక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం శిక్ష పడినవారు కూడా అనర్హులు. మతస్థిమితం లేనివారు, చెవిటి లేదా మూగవారు అనర్హులు. దివాలా తీసిన లేదా దివాలా నుంచి వెలుపలికి రాని వ్యక్తిగా కోర్టు నిర్ణయించినవారు లేదా అందుకు (ఇన్‌సాల్‌వెన్సీ) దరఖాస్తు చేసుకున్న వారు అనర్హులు. మండల, జిల్లా పరిషత్ లేదా ఏదైనా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వాల ద్వారా చేపట్టిన ఏదైనా పనికి సంబంధించిన కాంట్రాక్ట్ పొందినవారు, అందులో భాగస్వామ్యం ఉన్నవారు అనర్హులు. ఏదైనా పారితోషికం పొందుతూ గ్రామ పంచాయతీ తరఫున లేదా దానికి వ్యతిరేకంగా లీగల్ ప్రాక్టీషనర్‌గా పనిచేస్తున్న వారు అనర్హులు. 1973 నేర శిక్షా స్మృతి ప్రకారం మేజిస్ట్రేట్‌గా ఆ గ్రామంలోని ఏదైనా ప్రాంతంపై అధికార పరిధి కలిగి ఉన్నవారు అనర్హులు. ప్రస్తుతం లేదా గత ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీకి బకాయి పడి, ఆ బకాయి చెల్లించాలని బిల్లు/నోటీస్ ద్వారా తెలియజేసినా నిర్ణీత గడువులోగా బకాయిలు చెల్లించని వారు అనర్హులు.

గ్రామ సహాయకునిగా (వీఆర్ఓ)గా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారి లేదా ఉద్యోగిగా కానీ లేదా స్థానిక సంస్థల్లో, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందుతున్న ఏదైనా సంస్థల్లో ఉద్యోగిగా ఉన్నవారు అనర్హులు. పార్లమెంట్ లేదా అసెంబ్లీ ద్వారా చట్టబద్ధత పొందిన ఏదైనా సంస్థలో కార్యవర్గ సభ్యుడిగా ఉండకూడదు. అవినీతికి పాల్పడినందుకు కేంద్రం లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు నుంచి తొలగింపబడిన వారు తొలగించిన తేదీ నుంచినుంచి అయిదేళ్ల వరకు పోటీకి అనర్హులు అన్ని ప్రకటన చేస్తారు.

# రిజర్వేషన్ల లడాయి.. జనాభా లేకున్నా వర్తింపు

### రిజర్వేషన్ల లడాయి.. జనాభా లేకున్నా వర్తింపు

### - స్థానిక నాయకుల్లో ఆందోళన

### - అధికారులకు వినతి పత్రాలు



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా స్థానిక సంస్థల రిజర్వేషన్ల లడాయి జోరందుకున్నది. నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు చెబుతున్న అధికారులు పంచాయతీల పరిధిలోని ఏ ఒక్కరు లేని వర్గాలకు రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారంటూ స్థానిక నాయకులు నిలదీస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 20 జడ్పీటీసీలు, 20 ఎంపీపీలు, 168 ఎంపీటీసీలు, 473 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్లు ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఉండగా.. లక్కీ డ్రాలు తీసి వాటిని ఖరారు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో రిజర్వేషన్లు ఆశావహులను తీవ్ర అసంతృప్తికి గురి చేయగా, స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామ పంచాయతీల్లో అసలు జనాభా లేని వర్గాలకు రిజర్వేషన్లు వచ్చాయి. రిజర్వేషన్ల ప్రకారం ఆయా స్థానాల్లో పోటీ చేసే వారు లేకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొన్నది. జీరో జనాభా ఉన్న వర్గాలకు రిజర్వేషన్లు ప్రకటించడంతో స్థానిక నాయకులు రిజర్వేషన్ల ప్రక్రియను తప్పు పడుతున్నారు. సవరించాలంటూ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు.

ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని సవర్‌గాం, పీసర, ఆరెపల్లి గ్రామ పంచాయతీలు బీసీలకు రిజర్వు చేశారు. దీంతో ఆ గ్రామాలకు చెందిన నాయకులు బీసీ జనాభా లేని పంచాయతీల్లో ఎలా రిజర్వు చేస్తారంటూ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. సవర్‌గాంలో 505, పీసరలో 425, ఆరెపల్లిలో 377 జనాభా ఉంది. వీటిలో బీసీలు ఒక్కరు లేకున్నా వారికి రిజర్వేషన్లు కల్పించారంటూ వినతిపత్రంలో పేర్కొన్నారు. రిజర్వేషన్లు మార్చి ఎస్టీ లేదా జనరల్‌కు కేటాయించాలని స్థానికులు కోరారు.

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చిట్యాలబోరి గ్రామ పంచాయతీలో మొత్తం గిరిజన జనాభా ఉండగా, సర్పంచ్ స్థానం బీసీ(మహిళ/పురుషుడు)లకు కేటాయించారంటూ స్థానికులు ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. గ్రామ పంచాయతీ జనాభా 485 ఉండగా.. ఇందులో మహిళలు 260 మంది, పురుషులు 225 మంది ఉన్నారు. వీరిలో ఓటర్ల సంఖ్య 305 ఉండగా.. మహిళలు 165 మంది, పురుషులు 140 మంది ఉన్నట్లు స్థానికులు తెలిపారు. మొత్తం జనాభా గిరిజనులేనని, ఇతర వర్గాలకు చెందిన వారు ఎవరూ లేరన్నారు. సర్పంచ్ స్థానం బీసీలకు రిజర్వు కావడంతో పోటీ చేసే అభ్యర్థులు లేరని వారు ఫిర్యాదులో సూచించారు. గ్రామ పంచాయతీలో అందరూ గిరిజనులు ఉండడంతో రిజర్వేషన్ మార్చాలని కోరారు.

మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం రాజారాం గ్రామ పంచాయతీని 2019లో ఎస్సీలకు రిజర్వు చేశారు. ఎస్సీ ఓటర్లు లేకపోవడంతో ఎన్నిక జరగలేదు. ఈసారి కూడా అదే పరిస్థితి నెలకొన్నది.

మంచిర్యాల జిల్లాలోని కల్లంపల్లి పంచాయతీని బీసీలకు రిజర్వు చేశారు. ఇక్కడ బీసీ ఓటర్లు లేరు. దీంతో ఎన్నికలకు దూరమయ్యే పరిస్థితి నెలకొన్నది.

మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని మెట్‌పల్లి పంచాయతీలో ఆరు వార్డులు ఉండగా.. వీటిని ఎస్సీలకు కేటాయించారు. సర్పంచ్ పదవి మాత్రం బీసీలకు కేటాయించడంతో ఏ ప్రాతిపాదికన కేటాయించారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

నిర్మల్ జిల్లా ఖానాపూర్ రూరల్ మండలం అటవీ సారంగాపూర్ పంచాయతీలో గిరిజనులు ఉండగా బీసీలకు కేటాయించారు. ఆదివాసీ గ్రామాల్లో బీసీలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. దస్తురాబాద్ మండం పెర్కపల్లిని ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. ఇక్కడ బీసీ జనాభా అధికంగా ఉండడంతో బీసీలకు కేటాయించాలని ఆందోలనలు చేస్తున్నారు. అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తున్నారు.

– ఎస్టీకి కేటాయించాలి..

వేమనపల్లి, సెప్టెంబర్ 30 : మా గ్రామ పంచాయతీలో మొత్తం 299 మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడ ఎస్సీలు 35 మంది ఓటర్లు ఉన్నారు. ఇక మిగతా వారంతా ఎస్టీలే. ఇక్కడ ఒక్కరు కూడా బీసీ లేరు. కానీ ఇక్కడ సర్పంచ్ ఎన్నికల కోసం బీసీ జనరల్ కేటాయించారు. అది రద్దు చేసి ఎస్టీ రిజర్వేషన్ కేటాయించాలి. 2019లో ఎస్టీ మహిళకు కేటాయిస్తే ఎన్నికలు జరిగాయి. కానీ ఈసారి బీజీ జనరల్ ఎందుకు కేటాయించారో అర్థం కావడం లేదు.

%–

% కుర్సం సత్తయ్య, కల్లంపల్లి

– అసలు ఎస్సీలే లేరు

వేమనపల్లి, సెప్టెంబర్ 30 : మా గ్రామ పంచాయతీలో 266 మంది ఓటర్లు ఉన్నారు. 184 మంది ఎస్టీ ఓటర్లు, 76 మంది బీజీ ఓటర్లు, ఆరుగురు ఓసీ ఓటర్లు ఉన్నారు. ఇక్కడ అసలు ఎస్సీలే లేరు. కానీ ఎస్సీ రిజర్వేషన్ కేటాయించారు. ఎస్టీ, బీసీలున్న మా గ్రామ పంచాయతీలో 2019లో ఎస్సీకి కేటాయించారు. అప్పుడు ఎన్నికలు నిలిచిపోయాయి. ఇప్పుడు మళ్లీ ఎస్సీ మహిళకు రిజర్వ్ చేశారు. మళ్ళీ ఎన్నికలకు బ్రేక్ పడనున్నది. ప్రస్తుతం కేటాయించిన రిజర్వేషన్‌ను తొలగించి ఎస్టీ రిజర్వు చేయాలి.

%–% జింజిరి నగేశ్, రాజారం

సత్యమేవ జయతే


## శ్రీ దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న పరిగి ఎమ్మెల్యే దంపతులు..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి పట్టణంలోని బహార్ పేట్ హనుమాన్ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత అమ్మవారిని పరిగి ఎమ్మెల్యే %ద% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఉమారెడ్డి గార్ల దంపతులు స్థానిక నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. ఆకాంక్షించారు.

## అనంతపద్మనాభ స్వామి ఆలయం లో పూజలు చేసిన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దసరా బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి అనంతపద్మనాభ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, మంగళహారతి, పెరుగు బసంతం వేడుకల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లో లీడర్ మాట్లాడుతూ ప్రజలపై అనంతపద్మనాభుడి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు అన్ని కష్టాల నుండి విముక్తి పొంది ఆరోగ్యం, సంపద, ఆనందం, శాంతితో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు...

## అనంతపద్మనాభుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి: మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్....





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దంపతులు దసరా బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వికారాబాద్ పట్టణం, ఆలంపల్లి లోని అనంతపద్మనాభ స్వామి ఆలయంలో నిర్వహించిన స్వామి వారి ప్రత్యేక పూజ, మంగళహారతి మరియు పెరుగు బసంతం వేడుకల్లో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ప్రజలు అన్ని కష్టాల నుండి బయటపడి, ఆరోగ్యం, సంపద, ఆనందం మరియు శాంతి లభించేల చూడాలని ఆ పద్మనాభుడిని వేడుకున్నారు.
ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

సత్యమేవ జయతే - గచ్చిబౌలి

గచ్చిబౌలి : గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని మహిళలకు, ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సద్దుల బతుకమ్మ పండుగ ప్రత్యేకత ఎంతో విశిష్టమైందని, తొమ్మిది రోజుల బతుకమ్మలలో తొమ్మిదో రోజు జరుపుకునే సద్దుల బతుకమ్మ అత్యంత ప్రధానమని చెప్పారు. దుర్గాష్టమి, మహానవమి పర్వదినాలు కలిసిన సందర్భంలో బతుకమ్మ పూజలకు విశేష ప్రాధాన్యత ఉందని రామచందర్ యాదవ్ పేర్కొన్నారు.మహిళలు వివిధ రకాల పూలతో అందమైన బతుకమ్మలను తయారు చేసి పసుపుతో గౌరీ దేవిని ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. ఐదు రకాల నైవేద్యాలు పెరుగన్నం, చింతపండు పులిహోర, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం, నిమ్మకాయ అన్నం తోపాటు ప్రత్యేక లడ్డూలను అమ్మవారికి సమర్పించారు.
సాయంత్రం సమయంలో మహిళలు, యువతులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడి, నృత్యాలతో సందడి చేశారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, పట్టు చీరలు, ఆభరణాలతో మెరిసిన ఆడవాళ్లు ఈ వేడుకలకు విశేష ఆకర్షణగా నిలిచారు. అనంతరం బతుకమ్మలను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేసి, నైవేద్యాలను



పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో సౌజన్య రాము కుటుంబం తయారు చేసిన ప్రత్యేక బతుకమ్మ అందరినీ ఆకట్టుకుంది. మహిళా సంఘం నాయకురాళ్లు సత్తెమ్మ, జయారెడ్డి, రాధారాణి రెడ్డి, పుష్పారెడ్డి, స్టెమ్మలాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు కే. నరసింహ యాదవ్, రవి నాయక్, అంజిరెడ్డి, తెలుగు సుభాష్ ముదిరాజ్, నగేష్ యాదవ్, యువజన నాయకులు డీజే భవన్, లవణాచారి, భేరి చంద్రశేఖర్ యాదవ్, సాయి చంద్ పైల్వాన్, అశోక్, కుమార్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
బతుకమ్మ, దసరా పండుగలు దేశ ప్రజలందరికీ సుభిక్షం, ఆనందం తేవాలని భేరి రామచందర్ యాదవ్ ఆకాంక్షించారు.

# ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడిని పరామర్శించిన పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ

సత్యమేవ జయతే -ములుగు ములుగు జిల్లా, ఏటూరునాగారం కేంద్రానికి చెందిన రాందాస్ సర్వేశ్వరావు గారు ఇటీవల వ్యవసాయ పనుల నిమిత్తం రోడ్డు దాటుతున్న క్రమంలో ప్రమాదం జరిగి కాలు విరిగింది. ఈ విషయం మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి సీతక్క గారు తేది 01.10.2025 అనగా ఈ రోజున వారి స్వగృహమునకు వెళ్లి బాధితుడు ఆరోగ్య వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యుల పట్ల అండగా ఉంటామని తెలిపిన మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారు...

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణి, లార్డ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, అదేవిధంగా రాష్ట్ర, జిల్లా,మండల,గ్రామ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ



# మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు.. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు




సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మద్యం తాగి ఎందుకు డబ్బుల కోసం ఓ వ్యక్తిని దారుణంగా గొంతుకు ఉరివేసి హత్య చేసిన ఘటన గత నెలలో చోటుచేసుకుంది. హత్యకు గురైన వ్యక్తి వివరాలు సైతం తెలియకపోవడంతో గత 25 అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన వన్ టౌన్ ఎస్ హెచ్ఓ రఘుపతి దర్యాప్తు చేపట్టారు. ఇందుకోసం ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి రంగంలోకి దింపారు. దీంతో అయితే జరిగిన పరిసర ప్రాంతాల లో ఉన్న సీసీ కెమెరాల రికార్డింగ్స్‌ను పోలీసులు పరిశీలించి కేసును ఛేదించారు. ఎస్‌హెచ్‌వో రఘుపతి కథనం ప్రకారం.. సెప్టెంబర్ 6న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద గల ఓ కిరాణా షాపు ముందర గుర్తు తెలియని వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెంది ఉండడంతో స్థానికుల సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి మెడకు గుర్తులు ఉండడంతో పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తాడు లాంటి దాంతో మెడకు బిగించి హత్య చేసినట్లుగా తేల్చారు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో పోలీసులు దర్యాప్తు కొనసాగించారు. మంగళవారం నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో కోటగిరి మండలం జిల్లాపల్లి పామ్ గ్రామానికి చెందిన షేక్ అహ్మద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. దీంతో నిందితుడు ఆధ్యా తానే చేసినట్లుగా అంగీకరించాడని వెల్లడించారు. గత నెల 6న రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఆ వ్యక్తిని మద్యం తాగిందుకు డబ్బులు అడిగినందుకు ఇవ్వానని సమాధానం ఇవ్వడంతో ఆగ్రహించి అతడిని హత్య చేసి మృతుడి జేబులో నుండి రూ. 2వేలు, సెల్ ఫోను దొంగిలించకపోయినట్లు నిందితుడు అంగీకరించాడని వివరించారు. దీంతో నిందితుడు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్‌హెచ్‌వో రఘుపతి పేర్కొన్నారు.

సత్యమేవ జయతే

గురువారం 02 అక్టోబర్ 2025

## చికిత్స పొందుతూ కన్నుమూశాడు..!

### రైల్వే ప్రమాదంలో గాయపడిన ఏఎస్ఐ మృతి...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..తాండూరు, : కదులుతున్న రైలు ఎక్కబోయి ప్రమాదానికి గురైన రైల్వే ఏఎస్ఐ చికిత్స పొందుతూ ప్రాణం విడిచాడు. మంగళవారం రాత్రి తాండూరు రైల్వే స్టేషన్లో రైలు ఎక్కబోయి ఏఎస్ఐ మారుతి(49) ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. కర్ణాటక రాష్ట్రం చించొల్లి తాలూకా మర్పల్లికి చెందిన మారుతి కల్బుర్గి జిల్లా జేడిహళ్లి పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి తాండూరు నుంచి బెంగుళూరు వెళ్లేందుకు వచ్చారు. అప్పటికే యశ్వంత్ పూర్ రైలు ముందుకు కదలడంతో మారుతి రైలు ఎక్కేందుకు పరిగెత్తారు. రైలు కదులుతుండడంతో ఆయన అదుపుతప్పి పడిపోయారు. ఈక్రమంలో ఆయన రెండు కాళ్లకు గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ఆయనను చికిత్స నిమిత్తం తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు ఆయనను మెరుగైన వైద్యం కోసం కల్బుర్గి జిల్లాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మారుతి మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.

## నీటి సమస్య ఏర్పడకుండా చేసిన మాజీ కౌన్సిలర్ మీరు తాహెర్ అలీ...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వార్డులో కాలనీకి సరఫరా చేసే బోరు వైరింగ్ కాలిపోవడంతో 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ మీర్ తాహెర్ అలీ బుధవారం మరమ్మత్తు చేయించారు. కాలనీలో నీటి సరఫరా చేసే బోరు చెడిపోవడంతో కాలనీవాసులు మాజీ కౌన్సిలర్ మీర్ తాహెర్ అలీ కి తెలియజేయడంతో దసరా పండగ ముందు నీటి సరఫరా ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు అవుతుందని తెలిసి తాహెర్ అలీ మున్సిపల్ సిబ్బంది అహ్మద్, రాజు సాయిలు తో కలిసి దగ్గరుండి బోరు మోటర్ కాలిన వైరింగ్ రిపేరు చేయించి బోరు మరల నీటి సరఫరా చేసే విధంగా చేశారు. దసరా పండుగ సమయానికి బోరు మోటర్ బోరు మోటరు మరమ్మత్తు చేయించినందుకు కాలనీవాసులు మీర్ తాహెర్ కి తమ సంతోషం వ్యక్తం చేశారు...

## కోటమైసమ్మ జాతర నేపథ్యంలో వాహనాల దారి మళ్లింపు





సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి (కారేపల్లి) మండలం ఉసిరికాయలపల్లిలో గురువారం నుండి ప్రారంభమయ్యే కోట మైసమ్మ జాతర సందర్భంగా వివిధ మార్గాల్లో వాహన రాకపోకలకు దారి మళ్లింపు చేయడం జరిగిందని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి తెలిపారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ విలేకరులతో మాట్లాడుతూ.. ఖమ్మం నుండి ఇల్లెందు వెళ్లే సాధారణ ప్రయాణికుల వాహనాలు రఘునాథపాలెం, కామేపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్, గాంధీనగర్, సీతారాంపురం, లలితాపురం మీదుగా వెళ్లాలని సూచించారు. అదే విధంగా ఇల్లెందు నుండి ఖమ్మం వెళ్లే వాహనదారులు లలితాపురం, సీతారాంపురం, గాంధీనగర్, కారేపల్లి, కామేపల్లి క్రాస్ రోడ్, కొత్త లింగాల, ముచ్చెర్ల, పండితాపురం, మంచుకొండ, రఘునాథపాలెం మీదుగా వెళ్లాలన్నారు. కారేపల్లి మీదుగా జాతరకు వచ్చే వాహనదారులు పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ పార్కింగ్‌లో తమ వాహనాలు నిలపాలన్నారు. గాదెపాడు, గాంధీనగర్, సీతారాంపురం నుండి వచ్చే వాహనాలు లలితాపురం, సదిమారు మీదుగా పోలంపల్లి పార్కింగ్ స్థలానికి చేరుకోవాలన్నారు. ఆటోలకు పోలంపల్లి క్రాస్ రోడ్ వద్ద, ద్విచక్ర వాహనాలకు స్వాగత ముఖ ద్వారం (ఆర్చ్) వద్ద పార్కింగ్ స్థలం కేటాయించినట్లు చెప్పారు. లారీలు, ట్రాక్టర్లు, బస్సులు, కార్లు, ఇతర వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ చేస్తే జరిమానాలు విధించనున్నట్లు ఆయన హెచ్చరించారు. వాహనదారులు పోలీసులకు సహకరించి కోరారు.

# దసరా ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి : డీఎస్పీ చంద్రబాను

సత్యమేవ జయతే – ఇల్లెందు

ఇల్లెందు : ప్రతి సంవత్సరం ఇల్లెందు పట్టణంలో అత్యంత ఘనంగా జరిగే దసరా ఉత్సవాలు ఈసారి కూడా ప్రజలందరి ఆనందోత్సవాల మధ్య ప్రశాంత వాతావరణంలో జరగాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను కోరారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రేపు జే.కే. సింగరేణి గ్రౌండ్‌లో నిర్వహించబోయే జమ్మి వేడుకలకు ప్రజలు విస్తృతంగా సహకరించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆయన కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. పండుగ రోజుల్లో చిన్న పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దు మీదకు పంపరాదని తల్లిదండ్రులను హెచ్చరించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పట్టణంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని, ప్రజలు పోలీసులకు సహకరించి పండుగ విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ తాటిపాముల సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చెయ్యాలి,స్థానిక ఎన్నికలల్లో సత్తా చాటాలి : మంత్రి సీతక్క





-అభివృద్ధి, సంక్షేమమే ఈ అభ్యర్థుల గెలుపు లక్ష్యం...ప్రజాసేవలో అంకితభావం అభ్యర్థిలను గెలిపించుకుందాం.

-ఈసీ ఇచ్చిన రిజర్వేషన్లపై మాపై నిందలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

-ములుగు జిల్లా మరియు ఏటూరునాగారం మండలం సమగ్రాభివృద్ధి దిశగా పయనిస్తోంది...



సత్యమేవ జయతే -ఏటూరు నాగారం

ఏటూరునాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి, అభివృద్ధి సంక్షేమమే ఈ అభ్యర్థుల గెలుపు లక్ష్యం, ప్రజాసేవలో అంకితభావం ఉన్న అభ్యర్థులను గెలిపించుకుందాం అదేవిధంగా ఈసీ ఇచ్చిన రిజర్వేషన్లపై మాపై నిందలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అసహనం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ విషం కక్కుతున్నారు. ఏటూరునాగారం మండలానికి బస్ డిపో, సెంట్రల్ లైటింగ్, అగ్నిమాపక భవనం, గ్రామ గ్రామాన సిసి రోడ్లు, ముస్లిం కమ్యూనిటీ హాల్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ రుణాలు వేల కోట్ల నిధులు, మేడారం కు 150 కోట్లు, కొండాయి బ్రిడ్జికి 16 కోట్లు, కొత్త రేషన్ కార్డులు, 50వేల పైగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉచిత బస్సు, సన్న బియ్యం పంపిణీ, ఏటూరునాగారం మండలం నుండి డీఎస్పీగా నియమితులైన ప్రవీణ్ గారికి అభినందనలు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ అభివృద్ధి దిశగా పరుగెత్తుతుందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వం ప్రజలకు ఇప్పటికి బాకీ పద్ధారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, అదేవిధంగా రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సీపీఎం పోటీకి సిద్ధం



సత్యమేవ జయతే – అచ్చంపేట

అచ్చంపేట : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సీపీఎం సిద్ధంగా ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ వెల్లడించారు. అచ్చంపేట పట్టణంలో సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుల, మండల కార్యదర్శుల సమావేశం దేశనాయక్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచుల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్ర జెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని, పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటం నిర్వహిస్తున్న సీపీఎంకు ఎన్నికల్లో మద్దతు తెలిపి అత్యధిక స్థానాలు గెలిపించాలని పిలుపునిచ్చారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. అధిక వర్షాలు భారీ వర్షాల వలన నష్టపోయిన రైతాంగానికి పంట పరిహారం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, బి ఆంజనేయులు, చింతల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు మల్లయ్య, ఎం శంకర్ నాయక్, పరశురాములు, చింతల నాగరాజు, బాలస్వామి, శివ వర్మ, వర్దన్ సైదులు, మల్లేష్, తారాసింగ్, మధు, రవి, శ్రీనివాస్, దశరథం, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# దేశ టెలికాం రంగంలో బీఎస్ఎన్ఎల్‌ది విశిష్ట స్థానం : జనరల్ మేనేజర్ వెంకటేశం

సత్యమేవ జయతే - నల్గొండ

నల్గొండ : బీఎస్ఎన్ఎల్ స్థాపించిన పాతికేళ్ల కాలంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు నాంది పలికి మారుమూల ప్రాంతాలకు సైతం 4జీ సేవలు అందించి దేశ టెలికాం రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించిందని బీఎస్ఎన్ఎల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రిన్సిఫల్ జనరల్ మేనేజర్ పి.వెంకటేశం అన్నారు. భారత సంచార నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా బుధవారం సిల్వర్ జూబ్లీ వార్సికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులందరూ పట్టణంలో సంస్థ సర్వీసుల గురించి వివరిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత ప్రభుత్వం చేపట్టిన ఆత్మనిర్బర్ లో భాగంగా స్వదేశీ 4జీ మొబైల్ సాంకేతికతతో సుమారు లక్ష మొబైల్ టవర్లను దేశానికి అంకితం చేశారని తెలిపారు.

గతంతో కన్నా ఈ సంవత్సరం సేవలను మరింత మెరుగుపరుస్తూ ప్రజలకు అనుగుణంగా సేవలను అందిస్తూ ఎలాంటి రవాణా సౌకర్యాలు సక్రమంగా లేని 28 వేల మారుమూల గ్రామాలకు సైతం 1జీ సేవలను అందించినట్లు తెలిపారు. దీని ద్వారా మారుమూల గ్రామ, పల్లె, గిరిజన ప్రాంతాల్లో కూడా వినియోగదారులకు వేగవంతమైన మొబైల్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. దేశీయ టెలికాం రంగంలో బీఎస్ఎన్ఎల్ నిరంతరం ప్రజలకు ఆధునిక,




చవక, నమ్మదగిన సేవలను అందిస్తూ ముందంజలో ఉంటూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రవేశపెట్టిన ఫ్రీడమ్ ప్లాన్ (1రూపాయితో సిమ్) కు అత్యంత ప్రజాదరణ లభించిందన్నారు. ముఖ్యంగా బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవలు, ఎఫ్ఎటీహెచ్ సేవలు, ఎంపీఎల్ఎస్, వీపీఎస్, ఐఎఫ్ టీవీ, ఇంటర్నెట్ లీజ్ లైన్ సేవలు ద్వారా వినియోగదారులందరికీ సమగ్ర టెలికాం పరిష్కారాలను అందిస్తోందన్నారు.

అతి తక్కువ ధరలతో కొత్తగా ప్రవేశ పెట్టిన ఎస్ఐటీహెచ్ ప్యాకేజీలు రూ.299, రూ.899 లో భాగంగా వినియోగదారులకు ఇంటర్నెట్ అపరిమిత వాయిస్ కాల్స్, టీవీ ఛానెల్స్, ఓటీటీలు వినియోగదారులందరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు. బీఎస్ఎన్ఎల్ విశ్వసనీయ సేవలతో ప్రజలకు మరింత సమీపంగా ఉంటూ, ఆధునిక సాంకేతికతను అందించడంలో ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం మురళీకృష్ణారెడ్డి, ఐఎస్ఏ సత్యనారాయణ, ఎజీఎంలు సుబ్బారావు, శరత్‌కుమార్, రాములు, సిబ్బంది ఉట్కూరి అశోక్ రెడ్డి, నరేందర్. వెంకన్న పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బీవీబీ జంక్షన్‌లో పాత పద్ధతిలోనే ట్రాఫిక్



సత్యమేవ జయతే - బంజారాహిల్స్ బంజారాహిల్స్ : జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించే ప్రణాళికలో భాగంగా బుధవారం నుంచి కొన్ని మార్పులు చేశారు. రెండేళ్ల క్రితం జూబ్లీహిల్స్ రోడ్ నెం 1, రోడ్ నెం 45 ప్రాంతాల్లో కొన్నిమార్పులు చేసిన సంగతి తెలిసిందే. బీవీబీ స్కూల్ నుంచి అగ్రసేన్ జంక్షన్‌కు వెళ్లే వాహనాలు జర్నలిస్టు కాలనీకి వెళ్లి యూటర్న్ ద్వారా వెళ్లేవి. అగ్రసేన్ చౌరస్తావైపు నుంచి జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీ వైపు వెళ్లాల్సిన వాహనాలు బీవీబీ జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి మోహన్‌బాబు ఇంటివద్ద ఉన్న యూటర్న్ ద్వారా సీవీఆర్ చానెల్ మీదుగా వెళ్లేవి.

అయితే ఇటీవల ఈ చౌరస్తాలో ట్రాఫిక్ ఇబ్బందులు పెరగడంతో పాత పద్ధతిలోనే రాకపోకలు అనుమతిస్తే ఎలా ఉంటుందనే విషయంపై అధికారులు ఆలోచిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రయోగాత్మకంగా వారం రోజుల పాటు బీవీబీ జంక్షన్‌లో పాత పద్ధతిలోనే ట్రాఫిక్‌ను అనుమతించాలని నిర్ణయించారు. బుధవారం ట్రాఫిక్ డీసీపీ రాహల్ హెగ్డే బీవీబీ జంక్షన్ వద్ద చేపట్టిన మార్పులను పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

## 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్! అవి ఎక్కడెక్కడంటే..?




కేంద్ర మంత్రివర్గం రానున్న 9 ఏళ్లలో దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాలకు ఆమోదం తెలిపింది. రూ.5,862.55 కోట్లతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల విద్యావసరాలను తీర్చడమే లక్ష్యం. 2020 ప్రకారం బాల్వటిక తరగతులతో 17 రాష్ట్రాలలో వీటిని ఏర్పాటు చేయనున్నారు.

%రానున్న తొమ్మిది సంవత్సరాలలో దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాలను ప్రారంభించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వీటి మొత్తం ఆర్థిక వ్యయం రూ.5,862.55 కోట్లుగా అంచనా. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల పెరుగుతున్న విద్యా అవసరాలను తీర్చడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు.

మంజూరైన మొత్తంలో రూ.2,585.52 కోట్లు మూలధన వ్యయం కోసం, రూ.3,277.03 కోట్లు కార్యాచరణ వ్యయం కోసం కేటాయించారు. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానం (%చీజూ%) 2020కి అనుగుణంగా, మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ-ప్రైమరీ తరగతులైన బాల్వటికలను కలిగి ఉంటాయి.సమతుల్య ప్రాంతీయ కవరేజీపై దృష్టి సారించి, 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ కొత్త కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. వాటిలో 20 కేంద్రీయ విద్యాలయాలు లేని జిల్లాల్లో, 14 ఆకాంక్షాత్మక జిల్లాల్లో, నాలుగు వామపక్ష తీవ్రవాదం (%ూఔఇ%) ప్రభావిత ప్రాంతాల్లో, ఐదు ఈశాన్య, కొండ ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్నారు. హెూం మంత్రిత్వ శాఖ స్పాన్సర్ చేసిన ఏడు కెవిలను, రాష్ట్ర/యుటి అధికారులు స్పాన్సర్ చేసిన 50 కెవిలను ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఇఎ) ఆమోదించింది.

## 35 ఏళ్ల మహిళను పెళ్లి చేసుకున్న 75 ఏళ్ల వృద్ధుడు.. మర్నాడే ఘోరం..!

వృద్ధాప్యంలో మళ్ళీ పెళ్లి చేసుకుని కొత్త జీవిత భాగస్వామితో ఇంటికి వచ్చిన సంగరు రామ్ కి తన జీవితంలో పెళ్లి రోజే చివరి రోజని బహుశా తెలియకపోవచ్చు. మన్భవతి చెప్పిన ప్రకారం వివాహం తర్వాత సోమవారం వారిద్దరూ ఇంటికి వచ్చారు. ఇద్దరూ చాలా సేపు మాట్లాడుకున్నారు. రాత్రి భోజనం తర్వాత తన భర్త ఇద్దరుకొడుకులతో ఇంటి బయట పడుకున్నాడు.%ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లాలో, 75 ఏళ్ల వ్యక్తి 35 ఏళ్ల మహిళను కోర్టులో వివాహం చేసుకున్నాడు. తర్వాత ఒక ఆలయంలో వివాహం చేసుకున్నాడు. వివాహం జరిగిన మరుసటి రోజే వృద్ధ భర్త అనుమానాస్పద స్థితిలో మరణించాడు. ఈ దిగ్భ్రాంతికరమైన సంఘటన గౌరబాద్‌షాపూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని కుచ్‌ముచ్ గ్రామంలో జరిగింది. ఈ గ్రామంలో నివసించే 75 ఏళ్ల సంగ్రూరామ్ ఒక సంవత్సరం క్రితం తన భార్యను కోల్పోయాడు. సంగ్రూర్‌కు పిల్లలు లేరు. ఒంటరిగా నివసిస్తున్నాడు. దీంతో తాను జీవితాంతం జీవిత భాగస్వామితో గడపాలని నిర్ణయించుకున్నాడు. సంగ్రూర్ కోర్టులో 35 ఏళ్ల మన్భవతి అనే ముగ్గురు పిల్లల తల్లిని రెండవ వివాహం చేసుకున్నాడు.తన వృద్ధ భర్త సంగ్రురామ్ మరణించిన తర్వాత.. ముగ్గురు పిల్లల తల్లి అయిన మన్భవతి.. మాట్లాడుతూ.. తమ వివాహానికి ముందు సంగ్రురామ్ తన ఆస్తిని.. తన పేరు మీద బదిలీ చేస్తానని తనకు హామీ ఇచ్చాడని చెప్పింది. అంతేకాదు తన ముగ్గురు పిల్లల భవిష్యత్తు కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయలను కూడా డిపాజిట్ చేస్తానన్నాడని చెప్పింది. దీంతో సంగ్రురామ్ మాటలను నమ్మి.. తాను కోర్టులో వివాహం చేసుకున్నామని.. అయితే పెళ్లి జరిగిన మర్నాడే సంగ్రురామ్ మరణించాడని చెప్పింది.ఒక సంవత్సరం క్రితం సంగ్రురామ్ మొదటి భార్య మరణించింది. ఆ తరువాత సంగ్రురామ్ మళ్ళీ పెళ్లి చేసుకోవాలని కోరుకున్నాడు. అయితే సంగ్రురామ్ అన్నయ్య మంగ్రు రామ్ కుటుంబం, ఇతర గ్రామస్తుల నుంచి చాలా ఒత్తిడి వచ్చింది. సంగ్రురామ్ మేనల్లుళ్ళు ఢిల్లీకి వచ్చి తమతో నివసించాలని సూచించారు. తమ దగ్గర ఉంటే తిండికి ఉండడానికి ఎటువంటి సమస్య కలుగదని చెప్పారు. అయితే సంగ్రురామ్ నిరాకరించాడు.. పైగా తన భూమిలో కొంత భాగాన్ని అమ్మేసి.. జలల్పూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నివసిస్తున్న 35 ఏళ్ల ముగ్గురు పిల్లల తల్లి అయిన మన్భవతిని వివాహం చేసుకున్నాడు.ఇద్దరూ కోర్టులో వివాహం చేసుకున్నారు. వివాహం తర్వాత స్థానికుల సమక్షంలో ఒక ఆలయంలో పూలమాలలు మార్చుకున్నారు. సంగ్రురామ్.. మన్భవతి నుదుట సింధూరం దిద్ది తన భార్యగా చేసుకున్నాడు. మన్భవతి తన (ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు) ముగ్గురు పిల్లలతో కలిసి సంగ్రురామ్ ఇంటికి వెళ్ళింది. అయితే మర్నాడే ఆమె భర్త మరణించాడు.వృద్ధాప్యంలో మళ్ళీ పెళ్లి చేసుకుని కొత్త జీవిత భాగస్వామితో ఇంటికి వచ్చిన సంగరు రామ్ కి తన జీవితంలో పెళ్లి రోజే చివరి రోజని బహుశా తెలియకపోవచ్చు. మన్భవతి చెప్పిన ప్రకారం వివాహం తర్వాత సోమవారం వారిద్దరూ ఇంటికి వచ్చారు. ఇద్దరూ చాలా సేపు మాట్లాడుకున్నారు. రాత్రి భోజనం తర్వాత తన భర్త ఇద్దరుకొడుకులతో ఇంటి బయట పడుకున్నాడు. తనని తన కుమార్తెతో కలిసి ఇంటి లోపల పడుకోమని కోరాడు. మంగళవారం ఉదయం.. తాను వెళ్లి భర్తని నిద్రలేపినట్లుబయట ఉన్న మంచం మీద పడుకున్న అతని మెడ వేలాడుతూ కనిపించిందని చెప్పింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. పెద్ద కాంట్రాక్టర్లు మాత్రమే సుఖంగా ఉన్నారని, కానీ వేలాది ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగులు మాత్రం జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు.

గత ఐదు నెలలుగా సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ ఉద్యోగులకు జీతాలు అందలేదని గుర్తు చేసిన ఆయన, చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు కూడా విడుదల కాలేదని మండిపడ్డారు. దసరా వంటి పెద్ద పండుగ సమయానికే ఉద్యోగుల కుటుంబాలు ఎంత కష్టాల్లో ఉన్నాయో సర్కార్ గ్రహించలేకపోతుందా? అని ప్రశ్నించారు."బంధువులు ఇంటికొస్తే ఏం పెట్టాలి? పిల్లల చదువు, కుటుంబ ఖర్చులు ఎలా నిర్వహించాలి? అని ఆవేదన చెందుతున్న ఉద్యోగుల పరిస్థితి తెలుసుకోవడం ముఖ్యమని" ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు.కేవలం మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకున్న బడా కాంట్రాక్టర్లే సుఖంగా ఉంటే సరిపోతుందా? సాధారణ ఉద్యోగుల కష్టాలు పట్టించుకోవడం అవసరమని సీఎం రేవంత్ రెడ్డి గారిని నిలదీశారు.

# పండగ రద్దీ వేళ ప్రయాణికులకు శుభవార్త.. సికింద్రాబాద్ నుంచి ఏకంగా 1450 స్పెషల్ రైళ్లు!

దసరా పండుగ నెల పొడవునా పండుగ సీజన్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, భారత ప్రభుత్వం రైలు సేవలను పెంచడం ద్వారా ఈ రద్దీని నిర్వహించడానికి ఈ చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా దక్షిణ మధ్య రైల్వేలు ఈ పండుగ సీజన్ కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేయడం ద్వారా పండుగ సీజన్ రద్దీని నిర్వహించడానికి..

పండుగ సీజన్ రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే స్పెషల్ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. సుమారు 1,450 ప్రత్యేక రైళ్లను నడపడంతోపాటు మరో 500 పాసింగ్-త్రూ స్పెషల్ సర్వీసులను అందిస్తుంది. అలాగే పలు మార్గాల్లో నడిచే సుమారు 350 సాధారణ రైళ్లకు అదనపు కోచ్‌లను ఏర్పాటు చేస్తుంది. ఈ స్పెషల్ సర్వీసులన్నీ ఈ ఏడాది నవంబర్ చివరి వరకు కొనసాగుతాయని స్పష్టం చేసింది.

దసరా పండుగ నెల పొడవునా పండుగ సీజన్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, భారత ప్రభుత్వం రైలు సేవలను పెంచడం ద్వారా ఈ రద్దీని నిర్వహించడానికి ఈ చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా దక్షిణ మధ్య రైల్వేలు ఈ పండుగ సీజన్ కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేయడం ద్వారా పండుగ సీజన్ రద్దీని నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రయాణీకుల హెూల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేస్తున్నారు. రోజుకు 1.3 లక్షల మంది రాకపోకలు సాగించే అవకాశం ఉన్నందున నవంబర్ చివరి వరకు ఈ ప్రత్యేక ఏర్పాట్లు అమలులో ఉంటాయని వెల్లడించింది. ఇక్కడి నుంచి బయలుదేరే ప్రత్యేక రైళ్లు ప్రధానంగా హైదరాబాద్, సికింద్రాబాద్, లింగంపల్లి, కాచిగూడ, చెర్లపల్లి వంటి ప్రధాన స్టేషన్ల




నుంచి బయలుదేరి.. విశాఖపట్నం, తిరుపతి, రక్సౌల్, కొల్లం, దానపూర్, మైసూరు, బెంగళూరు, కాన్పూర్, హౌరా, భువనేశ్వర్, మధురై వంటి డిమాండ్ అధికంగా ఉండే స్టేషన్లకు వెళ్తాయి.

సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రయాణీకుల హెూల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేస్తున్నట్లు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ శ్రీధర్ మంగళవారం తెలిపారు. ఈ స్టేషన్‌లో రోజుకు సాధారణంగా 1.3 లక్షల మంది ప్రయాణికులు వస్తారని అంచనా. రద్దీని నియంత్రించడానికి నియమించబడిన రైలు 1 నుంచి 10 ప్లాట్‌ఫారమ్‌ల వద్దకు వచ్చిన తర్వాతే స్టేషన్‌లోకి ప్రవేశించడానికి అనుమతి ఉంటుంది.

అలాగే ఇతర ప్రధాన స్టేషన్లలో వచ్చే, వెళ్ళే ప్రయాణీకులకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లను ఉపయోగించి వేరు చేస్తారు. ఇందుకు బారికేడ్లు ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్, గుంతకల్, విజయవాడ, గుంటూరు, నాందేడ్, ఇతర స్టేషన్లలోనూ దీనిని అమలు చేయనున్నారు. గరిష్ట ప్రయాణ సమయాల్లో క్యూ లైన్లు, జనసమూహ కదలికలను నియంత్రించడానికి %ర్పాఫీ% సిబ్బంది, టికెట్ తనిఖీ సిబ్బందిని నియమిస్తున్నారు. %జజుఎ% నిఘా కూడా ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణీకులకు సహాయం చేయడానికి ఎంక్వైరీ-కమ్-ఫెసిలిటేషన్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా తగినంత ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని క్యాటరింగ్ స్టాల్ నిర్వాహకులకు అధికారులు సూచించారు. రియల్ టైమ్ రైలు సమాచారం, ప్లాట్‌ఫామ్ సమాచారం, టికెట్ బుకింగ్, ఫుడ్ ఆర్డరింగ్, ఫిర్యాదు నమోదు కోసం ప్రయాణీకులు రైల్‌వన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. రాబోయే దీపావళి పండగ సమయంలో కూడా ఈ చర్యలు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు.

# 'బేర్' పంట.. సిరులు ఇంట..



బంగ్లాదేశ్ నుంచి మొక్కల దిగుమతి
మూడెకరాల్లో ఏడాదికి
28 టన్నుల పైనే దిగుబడి
గంగరేగు పండును
పోలిన మధురమైన పంట సాగు
సేంద్రియ పద్ధతిలోనే సాగు..
కిలోకు రూ.30 నుంచి
రూ.100 వరకు
అమ్మకం



'కాశ్మీర్ యాపిల్ బేర్' పండు చూడటానికి గంగరేగు పండును పోలి ఉంటుంది. కానీ అది గంగరేగు కాదు. యాపిల్‌ను పోలి ఉంటుంది. అయినా అది యాపిల్ కాదు. పై రెండింటినీ పోలినట్టుండే 'కాశ్మీర్ యాపిల్ బేర్' అది. తినగానే చాలా మధురంగా ఉంటుంది. ఈ 'బేర్' పంటను సాగు చేసే రైతులు జిల్లాకు ఒకరు లేక అసలు ఉండకపోవచ్చు. ఎందుకంటే, ఈ పంట సాగుపై రైతుల్లో అవగాహన తక్కువ. సాగు చేస్తే దిగుబడి వస్తుందో? రాదో? ఒక వేళ వచ్చినా తగిన డిమాండ్ ఉంటుందో..? లేదో? అన్న సందేహాలే అధికంగా ఉంటాయి. సంప్రదాయ సాగుకు భిన్నంగా వ్యవహరించే వాళ్లు మాత్రమే ఇలాంటి పంటలపై ఆసక్తి చూపుతూ కష్టాన్ని ఇష్టంగా చేసుకొని, నాలుగు రూపాయలు వెచ్చించి అయినా సఫలమవుతుంటారు. ఈ పండ్లకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది. రేగు పండు తిన్న మరు క్షణం నుంచే నోటికి ఏదో జిగురు పదార్థం అంటుకున్న భావన చాలా సేపటి దాకా కలుగుతుంది. ఈ పండ్ల సాగును రంగారెడ్డి జిల్లా, తుక్కుగూడ (హైదరాబాద్ నగర శివారు) పరిధిలోని ఇమాంగూడ గ్రామానికి చెందిన బక్కారం బుచ్చిరెడ్డి అనే రైతు మొట్టమొదటి సారిగా సాగు చేశారు. ఇప్పటికే రెండు విడుతలుగా కాతను కోశారు.

**సంప్రదాయ పంటలకు భిన్నంగా..**

బక్కారం బుచ్చిరెడ్డి హైదరాబాద్ నగర శివారులోని (తుక్కుగూడ) ఇమాంగూడ వాసి. పదో తరగతి వరకే చదువుకున్న రైతు. బుచ్చిరెడ్డి తనకున్న భూమిలో సంప్రదాయ పంటలను కాకుండా ఆరుతడి పంటలను వేసి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని తపించేవారు. ఈ నేపథ్యంలో ఒకరోజు యూ ట్యూబ్‌లో 'కాశ్మీర్ యాపిల్ బేర్' పంట సాగు గురించి భద్రాచలవాసి రాజు సాగు చేసిన విధానాన్ని చూశారు. చూసిందే తడవుగా రాజు గురించి తెలుసుకొని, తన వ్యవ సాయ క్షేత్రానికి వెళ్లి ఆ పంట సాగు వివరాలను తెలుసుకొని బుచ్చిరెడ్డి సైతం సాగు చేసేందుకు సన్నద్ధమయ్యారు. రాజు సహాయంతో ఒక్కో మొక్కకు రూ.150 చొప్పున 1500 మొక్కలను బంగ్లాదేశ్ నుంచి తెప్పించారు. తనకు ఉన్న మూడెకరాల్లో ఒక ప్రణాళిక ప్రకారం, 'బేర్' పంటను సాగు చేయడం మొదలు పెట్టారు. ఇందుకు దాదాపు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు అయినట్టు చెబుతున్నారు.

**పకడ్బందీగా ఫెన్సింగ్**

మూడెకరాల పంట సాగుకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడ కుండా, కోతులు, గబ్బిలాలు, పిట్టలు రాకుండా కట్టుదిట్టంగా జాలీతో కూడిన ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి మొక్కకూ పటిష్టమైన ఒక వెదురు బొంగు, డ్రిప్ ఇరిగేషన్ ఉండేలా ఏర్పాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మూడెకరాలకు సరిపోయేలా 1350 మొక్కలను నాటారు. వీటి సాగుకు గింజలున్నప్పటికీ, గింజలతో కూడిన సేద్యం సరిగా రాదని, 'వై' ఆకృతిలో ఉన్న మొక్క అంటులనే సాగుకు వినియోగిస్తు న్నారు. సాధారణంగా గింజలతో కూడిన సాగు కూడా ఉంటు ంది. కాని, వ్యవసాయం ఆధునిక పోకడలో భాగంగా క్లోనింగ్ ద్వారానే పంటల అధిక దిగుబడి, ఉత్పత్తి తీసుకురావొచ్చని వ్యవసాయదారులు, శాస్త్రవేత్తల ప్రగాఢ విశ్వాసం.



**సేంద్రియ పద్ధతిలోనే పంట సాగు**

బుచ్చిరెడ్డి 1350 మొక్కలను మూడెకరాల్లో నాటారు. అయితే, గత ఫిబ్రవరి మాసాంతంలో పంట సాగును ఆరంభించారు. తొలుత ఎదుగుతున్న మొక్కలకు చీడ, పురుగు ఆవరించడంతో తెలిసిన మందులెల్లా వాడి డబ్బులు పోగొట్టుకున్నారు. కానీ, మొక్కను ఆవరించిన పురుగు మాత్రం పోలేదు. అయితే, ఇప్పటికే సాగు చేస్తున్న వారి సలహాలు, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారుల సలహాలను తీసుకొని సేంద్రియ పద్ధతిలో పురుగు, చీడలకు చెక్ పెట్టారు. గో మూత్రం, పచ్చిమిర్చి, ఎల్లిగడ్డతో పాటు పొగాకు మిశ్రమాన్ని కలిపి, మరిగించి, ప్రతి 200 లీటర్ల నీటికి 12 లీటర్ల ఈ ద్రావణాన్ని పిచికారీ చేశారు. దీంతో మొక్కలను ఆవరించి ఉన్న పురుగు, చీడల పీడ విరగడయ్యింది. మొక్క ఎదుగుదల పదిహేను ఫీట్లను మించిపోయే అవకాశం ఉంది. అయితే, ఐదు నుంచి ఆరు ఫీట్ల వరకు రాగానే మొక్క ఎదిగే జుట్టును కత్తిరించాలని చెబుతున్నారు. అలా చేస్తేనే మొక్క మనకు అందుబాటులోకి వస్తున్నదని, పంటను కోయడానికి వీలవుతున్నదని అంటున్నారు.

**ప్రతి మొక్క నుంచి 20 కేజీలపైనే దిగుబడి**

మొక్క నాటిన నాలుగు నెలల నుంచే కాతకు వస్తుంది. అయితే, నాటిన ప్రతి మొక్క 20 కేజీల పైనే దిగుబడి ఇస్తుంది. ఇప్పటికే బుచ్చిరెడ్డి రెండు విడుతలుగా కాతను కోసినట్టు తెలిపారు. ఒక ఎకరాకు తొమ్మిది నుంచి పది టన్నుల మేర దిగుబడి వస్తుంది చెబుతున్నారు. అయితే, ఈ 'బేర్' ధర మార్కెట్‌లో రూ.32 నుంచి రూ.100 వరకు అమ్ముడవుతున్నదని చెబుతున్నారు. పంటను ప్రస్తుతం పహాడిషరీఫ్ మార్కెట్‌కు తరలిస్తున్నట్టు తెలిపారు. కాగా, మార్కెట్‌లో రూ.30 వరకు అమ్మకం జరుగుతుందని పేర్కొంటున్నారు. నిత్యం సాగు చేసే వరి, వేరు శనగ లాంటి పంటల వల్ల శ్రమ అధికం, దిగుబడి రాకపోగా, వచ్చిన దిగుబడికి ధరలు ఉండవని చెబుతున్నారు.

**మొదట ఇబ్బందులు వస్తాయి..**

ఈ పంట సాగు కోసం జిల్లా స్థాయి ఉద్యాన అధికారులు, ఇతర జిల్లాల రైతులను కూడా కలిశా. ఇందుకు పలువురి సలహాలు, సూచనలు తీసుకున్నా. భద్రాచలంలో రాజు అనే రైతు సహాయంతో ప్రస్తుతం ఈ పంటను సాగు చేయగలుగుతున్నా. ఆ మిత్రుడి ద్వారానే బంగ్లాదేశ్ నుంచి 1500 మొక్కలను తెప్పించా. 1350 మొక్కలను మూడెకరాల్లో నాటాను. మిగతా 150 మొక్కలను స్థానికంగా నా మిత్రులకు పంచాను. పంట సాగు మొదట్లో కాస్త ఇబ్బందులు ఎదురైనా.. వాటన్నింటినీ అధిగమించా. ఇప్పటికే రెండు దఫాలుగా పంటను మార్కెట్‌కు తరలించా. ఈ పంట సాగుకు రూ.5 లక్షల వరకు ఖర్చు అయ్యింది.



# మినుము పంటను ఆశించే ప్రధాన తెగుళ్లు..



మన తెలుగు రాష్ట్రాల్లో వరికోతలు అనంతరం మినుమును రబీ, వేసవి పంటలుగా పండిస్తారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 15 లక్షల టన్నుల మినుము పంట ఉత్పత్తి అవుతుంది. ఈ పంటను సాగు చేయడానికి ఖరీఫ్ సీజన్లో జూన్ 15 నుండి జులై 15 వరకు అనుకూలంగా ఉంటుంది. రబీ సీసన్లో ఐతే అక్టోబర్ నెల అనుకూలంగా ఉంటుంది. మినుము పంటను ఆశించే పలు రకాల తెగుళ్ల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మినుము పంటల్లో పల్లాకు తెగులు,సీతాఫలం తెగులు, ఆకు ముడత తెగులు, శిలింద్ర తెగుళ్లు, కోరినోస్పోరా ఆకు మచ్చ తెగుళ్లు అధికంగా వ్యాపిస్తున్నాయి.

**పల్లాకు తెగులు:** ఈ తెగులుకు జెమిని వైరస్ కారణం. మినుము పంటకు ఈ జెమిని వైరస్ అనేది తెల్లదోమ ద్వారా వ్యాపిస్తుంది. పంటకు ఈ తెగులు వ్యాపిస్తే మొక్కల ఆకులపైనా పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఎక్కవగా వ్యాపిస్తే ఆకులు పూర్తిగా పసుపు రంగులోకి మారి, పైరు మొత్తం పసుపు రంగులో కనబడుతుంది. ఒకవేళ పైరును 40-50 రోజుల తర్వాత ఆశించినట్లైతే కాయాలి వంకరలు తిరిగి, గింజ యొక్క నాణ్యత తగ్గిపోతాది. మరియు మార్కెట్ లో ధర కూడా తగ్గుతుంది.

**నివారణ:** పల్లాకు తెగులును తట్టుకునే రకాలైన ఎల్.బి.జి. 752, టి.బి.జి 104, ఎల్.బి.జి. 787, పి.యు. 31 సాగు చేసుకోవాలి. పొలం చుట్టూ రక్షక పంటగా జొన్న కాని, మొక్కజొన్న కాని నాలుగు వరుసలలో విత్తుకోవాలి. ఈవిధంగా చేయడం వలన వైరస్ తెగుళ్ళను వ్యాప్తి చేసే పేనుబంక మరియు తామర పురుగులను ఒక పొలం నుండి వేరొక పొలంకి వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చు.

**విత్తన శుద్ధి:** పైరు తోలి దశలో ఆశించే పురుగులను నివారించడానికి 5గ్రా. థయోమిథాక్సమ్ 70 డబ్ల్యు.ఎస్. లేదా 5 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. మందుతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పొలంలో తెగులు మొక్కలను ఆశించే కలుపు మొక్కలను తీసివేయాలి. పొలంలో అక్కడక్కడ 20 గ్రీజు పూసిన పసుపు రంగు అట్టలను పొలంలో అమర్చుకోవాలి.

**వరి పంటను ఆశించే ప్రధాన తెగుళ్ల .. వాటి నివారణ**

**సీతాఫలం తెగులు:** దీనిని బొబ్బరాకు తెగులు అని కూడా పిలుస్తారు. ఈ తెగులు అనేది లీఫ్ క్రింకిల్ వైరస్ ద్వారా వ్యాపిస్తుంది. పేనుబంక పురుగుల వలన ఒక మొక్క నుండి మరొక మొక్కకు వ్యాప్తి చెందుతుంది. ఈ తెగులు సోకక ఆకులు అనేవి ముదురు ఆకుపచ్చ రంగులోకి మారతాయి. ఈ తెగులు సోకితే సాధారణంగా పూత పూయవు, లేదా పూసిన 15 రోజులు ఆలస్యంగా పూస్తాయి.

**నివారణ:** తెగులు సోకినా మొక్కలను పీకివేయాలి. ఈ తెగులు అనేది విధానం ద్వారా కూడా వ్యాపిస్తుంది కాబట్టి తెగులు సోకినా మొక్కల నుండి విధానాలను సేకరించకూడదు. పేనుబంక నివారణ కొరకు ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా అసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా థయోమిథాక్సమ్ 0.2 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

**ఆకు ముడత తెగులు:** ఈ తెగులును తలమూడు తెగులు అనికూడా పిలుస్తారు. ఈ వైరస్ తెగులు తామర పురుగుల ద్వారా వ్యాప్తి చెందుతుంది. తెగులు ఆశించిన మొక్కల ఆకుల అంచులు వెనకకు ముడుచుకొని మెలికలు తిరిగి గిడసబారి రాలిపోతాయి. ఆకుల అడుగు భాగం లోని ఈనెలు ఎర్రగా రక్త వర్ణాన్ని పోలి ఉంటాయి.

**నివారణ:** దీని నివారణకు తెగులు సోకిన మొక్కలను పీకి తగలబెట్టడం ద్వారా పైరు లోని ఇతర మొక్కలకు వ్యాపించకుండా అరికట్టవచ్చు. తెగులు వ్యాప్తికి కారకమైన తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 1.5 మి.లీ లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

**వరి పంటను ఆశించే ప్రధాన తెగుళ్ల .. వాటి నివారణ**

**బూడిద తెగులు :**

ఈ తెగులు ఆశించిన మొక్కల ఆకుల మీద తెల్లని మచ్చలు ఏర్పడతాయి. ఆకులమీద బూడిద లాంటి పొర ఏర్పడటం వలన కిరణజన్య సంయోగ క్రియ తగ్గి దిగుబడులు తగ్గడమే గాక గింజ నాణ్యత కూడా తగ్గుతుంది. తెగులు ఉధృతి ఎక్కువైనప్పుడు తెల్లని బూడిద లాంటి పొర కాండము, పిందెలు మరియు కాయల మీద కూడా వ్యాప్తి చెందుతుంది. రాత్రి పూట చలి గాను, పగటి పూట వేడి గాను ఉన్నటువంటి వాతావరణ పరిస్థితులు బూడిద తెగులు ఆశించడానికి మరియు ఉధృతి పెరగటానికి అనుకూలమైనవి.

**నివారణ :** తెగులు నివారణ కొరకు మైక్లోబ్యుటానిల్ 1.0 గ్రా. లేదా హెక్సాకోనజోల్ 2.0 మి.లీ లేదా ప్రోపికోనాజోల్ 1.0 మి.లీ లీటరు నీటికి కలిపి 10 - 15 రోజుల వ్యవధిలో అవసరాన్ని బట్టి మందులను మార్చి పిచికారి చేసుకోవాలి.



# స్ట్రాబెర్రీ పంట... లక్షల్లో ఆదాయం



స్ట్రాబెర్రీ అంటే ఇష్టం ఉండనివారు ఉండరు. ఎర్రని రంగులో ఉన్నఈ పండును చూడగానే నోరూరుతుంది. ఒక్కసారి తింటే ఆ పండు మాధుర్యం మనల్ని మరిచిపోనివ్వదు.గతంలో విదేశాలకు మాత్రమే పరిమితమైన స్ట్రాబెర్రీ పంట ఇప్పుడు మన దేశంలో కూడా విస్తరణ జరుగుతుంది.

స్ట్రాబెర్రీ పంటను కోరాపుట్ జిల్లాలోని కోటియా ప్రాంతంలో అధికంగా సాగు చేస్తున్నారు. ఇక్కడ రైతులు అధికారుల సహాయంతో ఎక్కువ దిగుబడిని సాధిస్తున్నారు మరియు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. ఈ స్ట్రాబెర్రీల రుచి కూడా చాలా బాగుంటుంది.

స్ట్రాబెర్రీ సాగు కోరాపుట్ జిల్లాలోని కోటియా ప్రాంతంలో అధికంగా ఉంది. ఈ ప్రాంతంలో పండిస్తున్న స్ట్రాబెర్రీ రుచి అద్భుతంగా ఉంది అని సీఎం నవీన్ పట్నాయక్ కొనియాడారు. సాధారణంగా కొండ ఛాయా ప్రాంతాలైన దక్షిణ, నైరుతి ఒడిశా జిల్లాలో ఈ స్ట్రాబెర్రీ పంటను పండించడానికి అనుకూలంగా ఉంటుంది.

సముద్ర మట్టానికి సుమారు 3,000 అడుగుల ఎత్తులో ఉన్న కొరాపుట్, నువాపడా జిల్లాల్లో స్ట్రాబెర్రీ పండించవచ్చు. దీంతో వాణిజ్యపరంగా ఇక్కడ పంటను అభివృద్ధి చేసేందుకు అధికారులు చురుకుగా సన్నాహాలు చేస్తున్నారు.

కోరాపుట్ జిల్లాలోని వ్యవసాయ సఖ అధికారులు అక్కడి రైతులకు స్ట్రాబెర్రీ పంటను ఎలా పండించాలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించారు. మొదట ఈ స్ట్రాబెర్రీ పంటను 5 ఎకరాల్లో సాగు ప్రారంభించారు. 55,000 స్ట్రాబెర్రీ మొక్కలను పూణే నుంచి తెప్పించారు. ఇక్కడి ప్రభుత్వం ఇంచుమించుగా 45 రైతు కుటుంబాలకు స్ట్రాబెర్రీ సాగు శిక్షణా అందించారు. సాగు ఫలితాలు 50 రోజుల్లోనే కనిపించడంతో సాగుపై ఆసక్తి చూపారు. కోటియాలో స్ట్రాబెర్రీ సాగు ఊహకు అందని విధంగా ఫలితాలు ఇచ్చింది. ప్రస్తుతం 20 ఎకరాల్లో విస్తీర్ణంలో స్ట్రాబెర్రీ సాగుకు శ్రీకారం చుట్టారు.

**వరి సాగుకు ప్రత్యామ్నాయ పంటలుగా బ్రహ్మి, వస పంటలు..**

రైతు సాధికారత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ అరబింద కుమార్ పాఢీ ఇటీవల కొటియా పర్యటన పురస్కరించుకొని స్టాబెర్రీ సాగు రైతులతో సమావేశమయ్యారు. స్ట్రాబెర్రీ సాగుకు పూర్తిస్థాయిలో సహాయం అందజేయనున్నట్లు తెలియజేశారు. సాగు విస్తరణకు అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

రైతులు నారు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. స్ట్రాబెర్రీ సాగు ఒకసారి విజయవంతమైతే ఇతర పండ్ల సాగు కంటే చాలా లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు.

ఇక్కడ స్ట్రాబెర్రీ పంట లాభసాటిగా సాగుతుంది. ఒక చిన్న స్ట్రాబెర్రీ ప్యాకెట్ అమ్మితే రూ.100 వరకు లాభం వస్తుంది అని రైతులు హర్షం వ్యక్తం చేసారు. మొదటి ఏడాదిలోనే రూ. 4.60 లక్షల టర్నోవర్ రావడం విశేషం. ఈ విస్తీర్ణం కొరకు 6 లక్షల మొక్కలను నాటినట్లు జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేషన్ వర్గాలు తెలిపాయి.

## ఎడిటోరియల్

# రోడ్డు ప్రమాదాలను అరికట్టేదెలా?



రాష్ట్రంలో వరుస ప్రమమాదాలతో రోడ్లు నెత్తురోడ్డు తున్నాయి. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట రహదారులపై ఎందరో ప్రాణాలు కోల్పోవడం, క్షతగాత్రులు కావడం జరుగుతున్నది. ప్రభుత్వ అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్న ప్రమాదాలు, మృతుల సంఖ్య తగ్గడం లేదు. అతివేగం, డ్రైవింగ్, నిర్లక్ష్యం వల్ల వేలాది మంది బతుకులు గాలిలో కలిసిపోతున్నాయి.రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా మలుపుల వద్ద జరుగుతున్నాయి. ఇరుకురోడ్లు,వంతెనలను బ్లాక్ స్పాట్ లుగా గుర్తించి ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేపట్టినా ఆశించిన మార్పు కనిపించడం లేదు.ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. 2019లో రోడ్డు ప్రమాదాలవల్ల 6,946 మంది మృతిచెందగా, 21,999 మంది గాయపడ్డారు. 2020 జూన్ 30 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 8,712 రోడ్డు ప్రమాదాలు జర గగా 2,592మంది మృతిచెందితే 9,173 మంది గాయ పడ్డారు.ఈ ఏడాది రాష్ట్రంలో కరోనా మృతుల కంటే ప్రమాదపు మృతులే ఎక్కువగా ఉన్నాయి. అంటే పరిస్థితు లను అర్థం చేసుకోవచ్చు.లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా రోడ్డుప్రమాదాలు భారీగా తగ్గాయి. జనవరి నుంచి జూన్‌వరకు దేశంలో 35శాతం రోడ్డు ప్రమా దాలు తగ్గినట్లు కేంద్రప్రభుత్వం వెల్లడించింది. 2019 తొలి ఆర్నెలల్లో మృతుల సంఖ్య 79,678 నమోదుకాగా, 2020 తొలి ఆర్నెలల్లో 56,288 మంది మృతిచెందారు.ఈ మధ్య ప్రమాదాలకు సంబంధించిన వార్తలేకుండా పత్రికలేదంటే అతిశయోక్తి లేదు. ప్రతిరోజు ఏదో ఒక చోట ప్రమాదాలు జరిగి ప్రాణాలను కోల్పోవడం ప్రతిఒక్కరు చూస్తూనే ఉంటారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలను అరికట్టవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నది.ఏదైనా ఒక కుటుంబంలో ఎవరైనా ఇలాంటి ప్రమాదాల బారినపడి మరణిస్తే ఆ కుటుంబం అంతా మాన సికంగా,ఆర్థికంగా వెనుకబడి రోడ్డునపడాల్సి నంతపనవుతుంది.రెప్పపాటు వ్యవధిలో జరిగే ఇలాంటి ప్రమాదాల గురించి సమగ్రంగా అధ్యయనం చేసి, విశ్లేషించి దానికిగల కారణాలను కనుక్కొని అరికట్టడానికిగల చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉన్నది. అలాగే వాహనదారులు సైతం ఎంతో జాగ్రత్తవహించాల్సిన అవసరం ఉన్నది. ప్రస్తుతం సమాజంలో ప్రతి కుటుంబంలో ఏదో ఒకవాహనం లేకుండా ఉండ లేనిపరిస్థితి.గతంలో సైకిళ్ల మాదిరిగా ఆర్థిక స్తోమతకనుగుణంగా ద్విచక్రవాహనాలు వాడటం జరుగుతుంది. అది కూడా ఒక నిత్యావసర వస్తువ్లుగా మారిందని చెప్పవచ్చు.ఆర్థికంగా కొంత మెరుగ్గా ఉన్నవారి ఇంట్లో ఎంతమంది యువకులు ఉంటే అన్ని వాహనాలు.అలాగే పట్టణాలు, నగరాలలో ఉన్న ధనవం తుల ఇళ్లలో ఎలాంటి వాహనాలు ఉంటాయో అందరికీ తెలి సిందే. మారుతున్న కాలానికనుగుణంగా ఎవరికివారు వారి పనుల నిమిత్తం పలురకాల వాహనాలను ఉపయోగించుకోవ డం జరుగుతుంది.

అలాగే గతంతో పోలిస్తే రహదారులు సైతం పెద్దవై వేగాన్ని నిరోధించకుండా మారి, నడుపుతున్న సమయంలో ఒక్క క్షణం అజాగ్రత్త వహించిన ప్రమాదాల బారినపడక తప్పనిపరిస్థితి నెలకొంది. రోడ్డు ప్రమాదాలనేవి చాలా రకాలుగా జరుగుతున్నాయి.

అజాగ్రత్త వహించడం, మద్యంమత్తులో వాహనాలు నడపడం, అతివేగం వలన శీతా కాలంలో ఏర్పడే మంచువలన రహదారులు సరిగ్గా కనబడక పోవడం,తెల్లవారుజామున నిద్రమత్తులో వాహనాలు నడపడం, అనుకోకుండా ఏదైనా అకస్మాత్తుగా వాహనాలకు అడ్డురావడం, రోడ్డు భద్రత విద్యకు సంబంధించిన జ్ఞానంలేకపోవడం, అను కోకుండా వాహనంలో ఏవైనా సమస్యలు ఏర్పడటం, రహదా రులు సక్రమంగా ఉండకపోవడం లాంటి కారణాలవలన ప్రమాదాలు జరిగితే, ఒక్కొక్కసారి ఎదుటివాహనం అజాగ్రత్త కారణంగా ప్రమాదాలబారినపడి ప్రాణాలు కోల్పోయిన సంఘ టనలు సైతం జరగడం అందరికీ తెలిసిందే.మన రాష్ట్రంలో చిత్రపరిశ్రమకు చెందిన ప్రముఖుల కుమారులు,రాజకీయ నాయకుల పుత్రసంతానం రోడ్డుప్రమాదంలో చనిపోయిన ప్పుడు ఎంతో చర్చ జరిగి, త్వరలోనే ప్రమాదాన్ని అరికట్టే చర్యలను తెలిపేవారు. కానీ ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్లు మళ్లి జరుగుతూనే ఉన్నాయి. సెలబ్రిటీ కుటుంబాలకు చెందిన వారెందరో ప్రమాదాలకు గురవ్తుతున్నా మనకి తెలియకపో వచ్చు. ఎందుకంటే వారికంతా ప్రాధాన్యత సంతరించుకోదు. ఏదిఏమైనా ప్రాణం విలువ వెలకట్టలేనిది. తల్లిదండ్రుల పుత్ర శోకాన్ని ఎవరు తగ్గించలేరు.వారి కుటుంబంలోటును ఎవరు పూడ్చలేరు.ఉదయం ఇంటి నుండి బయలుదేరామా? సాయం కాలం ఇంటికెళ్లేదాకా మనిషి జీవితానికి భద్రతలేకుండా పోయింది.

రోడ్డు ప్రమాదంలో ఒక్కొక్కసారి ఎంత జాగ్రత్తగా వ్యవహరించినా మృత్యువు ఏ సమయంలో ఎలా వస్తుందో తెలియని పరిస్థితి. కేవలం వాహనదారులే ప్రమాదాలకు గురి కాకుండా ఒక్కొక్కసారి అమాయక పాదాచారుల ప్రాణాలు వాహనాలకు బలైపోవడం చూస్తుంటాం. ముగ్గురు ఎక్కే ఆటో లో పదిమందిని ఎక్కించడం, ఇద్దరెక్కే మోటార్ సైకిలుపై ఐదారుగురు ఎక్కడం, హెల్మెంట్, సీట్‌బెల్ట్ పెట్టుకోకపోవడం, రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం, తాగి వాహనం నడపడం, మొబైల్‌లలో మాట్లాడుతూ వాహనం నడపడం, అస్తవ్యస్థమైన రోడ్లు, ఇలాంటి సందర్భాలలో ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుంది.రోడ్డు ప్రమాదాలకు గురై ఎంతో మంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా విశాలమైన నాలుగు మార్గాల రోడ్డు, ఔటర్ రింగు రోడ్డులపై ఎక్కువగా జరుగుతుంటాయి. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని పురస్కరించుకోని శాస్త్రవేత్తలు ఎన్నో రకాలైన వాహనాలు కనిపెడుతూ తయారు చేస్తుంటారు.లక్షలు, లక్షలు పెట్టి వాహనాలు తీసుకొని నిదానంగా వెళ్లకుండా అతివేగంతో వెళ్లి రెప్పపాటు క్షణంలో నియంత్రణ కోల్పోయి, ఏం జరుగుతుందో అని ఆలోచించకముందే ప్రాణాలను కోల్పోయే ప్రమాదాలు జరుగుతున్నాయి.

ప్రమాదాలు జరగడంలో అతివేగం ఎంత ప్రాధాన్యత సంతరించుకున్నదో మద్యం కూడా అంతే ప్రాధాన్యత కలిగి ఉన్నది.ఇంకొన్ని ప్రమాదాలు మద్యంమత్తు లో వాహనాలను నడుపుతూ విచక్షణాజ్ఞానాన్ని కోల్పోయి ప్రమాదాలబారిన పడుతుంటారు. కొన్ని సర్వేలను పరిశీలిస్తే ప్రమాదాలలో ప్రాణాలను కోల్పోయినవారిలో అత్యధికం యువతే ఉండటం బాధాకరం.

నేటి ఆధునికయుగంలో అభి వృద్ధి చెందుతున్న శాస్త్రసాంకేతిక రంగాన్ని ఉపయోగించు కుంటూ ప్రపంచంలో ఏమూలాన ఏం జరిగిన క్షణంలో తెలిసిపోతుంది. ప్రత్యేకంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జాతీయ రహదారులపైననే జరుగుతుంటాయి. అస్తవ్యస్తమైన రోడ్లవల్లకావొచ్చు.

ఘాట్‌రోడ్డులు ఎక్కువగా ఉండటం, అదే విధంగా అతివేగం, రహదారులు వంకరటింకరగా వ్లుంటూ ఎలాంటి ప్రమాదనివారణ బోర్డులు లేకపోవడం వలన కూడా ఇలాంటి ప్రమాదాలుజరిగే అవకాశమున్నది. ప్రభుత్వం ప్రమాదాల నివారణకు కఠినమైన చట్టాలను వినియోగించాలి.డ్రైవర్ల కు లైసెన్సుజారీ చేసేటప్పుడు ప్రభుత్వం అమలుపరిచే చట్టాలపై అవగాహన కల్పించాలి. వారందరికీ సూచనలిస్తూ, చట్టా లను అతిక్రమిస్తే జరిగేనష్టాన్ని ముందుగానే తెలియచేయాలి. రోడ్డుభద్రత అధికారులు రోడ్లను జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎప్ప టికప్పుడు మరమ్మతులు చేయిస్తుండాలి.

# అక్రమ వ్యాపార వలలో జంతు ప్రపంచం



పులి చర్మం, ఖడ్గమృగం కొమ్ము, ఏనుగు దంతం కాదేదీ అక్రమ రవాణాకు అనర్హం అన్నట్లుగా ఏటా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న జంతువుల అక్రమ రవాణా విలువ 51,882 కోట్ల ఎనభై నాలుగు లక్షల రూపాయలు.వందేళ్ల క్రితం ప్రపంచవ్యాప్తంగా లక్షకుపైగా ఉన్న పులుల సంఖ్య 2015 నాటికి నాలుగువేలు మాత్రమే ఉన్నాయి. తర్వాత అత్యంత తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటున్న జంతువులు ఏనుగులు దంతాల కోసం ఇరవైవేల ఏనుగులను వధిస్తున్నారు. ఇంకా ఖడ్గమృగాలు, సముద్ర తాబేళ్లు, సింహాలు వేటకు బలైపోతున్నాయి. గత నాలుగు దశాబ్దాల్లో వియత్నాంలో 12 రకాల జీవజాతులు అంతరించిపోయాయి.కారణం బెల్టులు, చెప్పులు అలంకరణ వస్తువులు, సౌందర్యసాధనాలు, ఆహార పదార్థాల వంటి అనేక రకాల వస్తువుల తయారీలో జంతువుల మాంసం, ఎముకలు, అవయవాలు వినియోగిస్తున్నారు.ప్రపంచంలోని ఎన్నోరకాల జీవకోటికి ఆశ్రయం ఇస్తున్న గ్రహం భూమి. భూమి కేవలం మానవుడు సొత్తు కాదు. అన్నిరకాల జంతువులు, మొక్కలకు భూమిపై బతికే హక్కు ఉంది.

అయితే మన అత్యాశే, సాంకేతిక పరిజ్ఞానం పేరుతో జరుగుతున్న అభివృద్ధి, జరుగుతున్న వినాశనం మిగతా జీవజాలానికి ఉరిబిగిస్తోంది. పారిశ్రామికీకరణతో ఇబ్బడి ముబ్బడిగా వెలువడుతున్న విషవాయువ్లులు భూమ్మీద ఉష్ణోగ్ర తను పెంచేస్తున్నాయి. దీంతో ప్రకృతి సమతుల్యం దెబ్బతిని జంతురక్షణ కరవవుతోంది.ఇప్పటికే విచ్చలవిడిగా వేటాడటం, కళేబరాలకు పంపటం, అడవ్లులను నరికివేయడం, కార్చిచ్చుల వల్ల జంతువుల ఉనికికి పెను ప్రమాదం ఏర్పడింది.

మనిషి స్వార్థానికి అవి ఆహారం మారి చిక్కిశల్యం అజంతురక్షణ కరవవుతోంది.తున్నాయి. దీంతో జంతు ప్రపంచం కలవరం చెందుతుంది. ఆకలయితేనే జంతువుని వేటాడే లక్షణమున్న ఒక పులి బతికి ఉందంటే 100 చదరపు కిలోమీటర్ల అడవి పచ్చగా జీవంతో ఉన్నట్లే. జీవ వైవిధ్యం ఫరిడవిల్లుతుంది.

కాని వాతావరణ మార్పుల కార ణంగా భూమి మీద దాదాపు లక్ష జీవజాతులు అంతరించిపోయే ముప్పును ఎదుర్కొంటున్నాయి. న్యప్రాణుల అక్రమ రవాణా పెరిగిపోతుండటంతో జంతువ్లుల సంఖ్య రోజురోజుకి తగ్గిపో తుంది. ఇందుకు నిదర్శనమే జంతువుల నుంచి తయారు చేసే వస్తువుల అక్రమ వ్యాపారం ఏడు నుండి పది బిలియన్ డాలర్లు సుమారు 35 నుంచి 50 వేల కోట్లు ఉంటుందని అంచనా. మనం విడుదల చేసే కర్బన్ అనేక జంతువులపైనే కాక వాటి పునరుత్పత్తి ప్రక్రియను దెబ్బతీస్తుంది. జంతువ్లుల చర్మం, దంతాలు, ఎముకలు, వెంట్రుకలు గోళ్లు మాంసం అవయవాలను అక్రమ వ్యాపారం చేసే స్మగ్లర్లు, వేటగాళ్ల వలలో జంతు ప్రపంచం విలవిల్లాడుతోంది. పులి చర్మం, ఖడ్గమృగం కొమ్ము, ఏనుగు దంతం కాదేదీ అక్రమ రవాణాకు అనర్హం అన్నట్లుగా ఏటా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న జంతువుల అక్రమ రవాణా విలువ 51,882 కోట్ల ఎనభై నాలుగు లక్షల రూపాయలు.

వందేళ్ల క్రితం ప్రపంచవ్యాప్తంగా లక్షకుపైగా ఉన్న పులుల సంఖ్య 2015 నాటికి నాలుగువేలు మాత్రమే ఉన్నాయి. తర్వాత అత్యంత తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటున్న జంతువులు ఏనుగులు దంతాల కోసం ఇరవైవేల ఏనుగులను వధిస్తున్నారు.

ఇంకా ఖడ్గమృగాలు, సముద్ర తాబేళ్లు, సింహాలు వేటకు బలైపోతున్నాయి. గత నాలుగు దశాబ్దాల్లో వియత్నాంలో 12 రకాల జీవజాతులు అంతరించిపోయాయి. కారణం బెల్టులు, చెప్పులు అలంకరణ వస్తువ్లులు, సౌందర్యసాధనాలు, ఆహార పదార్థాల వంటి అనేక రకాల వస్తువుల తయారీలో జంతువుల మాంసం, ఎముకలు, అవయవాలు వినియోగిస్తున్నారు. ఖడ్గ మృగం కొమ్ములో కేన్సర్ను తగ్గించే లక్షణం ఉందని ఆఫ్రికా దేశస్తుల నమ్మకం. ఆ కొమ్ముతో తయారు చేసిన కప్పుతో మంచినీళ్లు,కాఫీ,టీ లాంటివి తాగినా ఆరోగ్యంగా ఉంటామని మరికొందరు విశ్వసిస్తారు. స్వీడన్‌కు చెందిన నేషనల్ పోలీస్‌ఫర్ ఎన్విరాన్మెంట్ క్రైమ్ బృందం గతంలో చెప్పింది.2009నాటి లెక్కల ప్రకారం ఖడ్గమృగం కొమ్ము ధర కిలో దాదాపు 20 లక్షలు, ఇప్పుడైతే 30 నుంచి 40 లక్షలకుపైనే ఉండొచ్చని అంచనా.పులి, చిరుతపులి, ఎముకలు, గోళ్లు, వెంట్రుకలు, ఇతర భాగాలకు ఆసియాలోని పలు దేశాల్లో బాగా గిరాకీ ఉంది.బాగా ఎదిగిన పులి చర్మానికి అక్రమ మార్కెట్లో 18 లక్షల ధర ఉంటుందని అంచనా. పులి ఎముకల నుంచి తయారు చేసే జిగురుకు ఒక పౌండుకు లక్ష రూపాయలుపైగానే ఖరీదు. వన్యప్రాణుల స్వచ్ఛంద సంస్థ ట్రాఫిక్ గణాంకాల ప్రకారం పులి ఎముకల వైన్ఒక్క సీసా రెండువేల నుంచి ఐదువేల దాకా అమ్ముతారని పేర్కొంది. చైనీయులు వీటిని ఎక్కువగా సేవి స్తారు. ఎలుగుబంటి శరీరంలో నుండి విడుదలయ్యే పైత్యర సాన్ని చైనా సంప్రదాయ వైద్యంలో మందుల తయారీలో వినియోగిస్తారు. ఎలిఫెంట్ ట్రేడ్ ఇన్ఫర్మేషన్ సిస్టం లెక్కల ప్రకారం 1989-2009 మధ్య డమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో లో అక్రమంగా రవాణా అవుతున్న 15562 రెండు కిలోల ఏనుగుదంతాలు, టాంజానియాలో సీజ్ చేసిన ఏనుగు దంతాలు 76293 కిలోలు అధికారులు పట్టుకోవడం నిదర్శనం.ఒక్క ఆఫ్రికాలోనే రెండేళ్ల కాలంలో లక్ష ఏనుగులు నేలకూలాయి. 179 ఏనుగు దంతాలు అక్రమంగా సరిహద్దులు దాటాయి. ఒక జాతిలోని అన్ని జీవులు మరణిస్తే ఆ జాతిని అంతరించిపోయిన జాతిగా పేర్కొంటారు.ఈ పరిస్థితులను మెరుగుపరిచకపోతే సమీప భవిష్యత్తులో అంతరించిపోయే దుర్భరమైన జాతి దుర్భలమైనవి, సంఖ్యాపరంగా పర్యావరణం భక్షక అంశాల వల్ల అంతరించిపోయే అవకాశం ఉన్నది. వన్యప్రాణుల సంరక్షణపై ప్రపంచదేశాలు చట్టపరమైన చర్యలు చేపట్టడానికి ఐక్యరాజ్య సమితి వాతావరణ కార్యక్రమం (యుఎన్ఇపి) ఆధ్వర్యంలో వన్యప్రాణుల వలస జాతుల రక్షణకై అంతర్జాతీయ వలస జాతుల భాగస్వామ్య పక్షాల సదస్సు ప్రతి మూడు సంవత్సరా లకు ఒకసారి నిర్వహిస్తూ వాటి సంరక్షణ చర్యలపై చర్చించడం జరుగుతోంది. ఆ జాతులను సంరక్షించడానికి తగిన విధంగా చర్యలు చేపట్టాలని ప్రపంచదేశాలను ఆదేశిస్తుంది. భారతదేశం లో కాలక్రమంలో సింహాల సంఖ్య దజనకు పడిపోవడంతో స్వాతంత్ర్యం తర్వాత 1965లో 258 చదరపు కిలోమీటర్ల పరిధిలో సింహాల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

**ప్రస్తుతం నేషనల్ పార్క్‌లో 550కి పైగా సింహాలు ఉన్నాయి.**

300 చిరుతలు, జింకలు నాలుగు కొమ్ముల జింకలు, నక్కలు వేట కుక్కలకు నిలయంగా మారింది. జీవవైవిధ్యానికి అడ్రస్‌గా మారింది గిర్ అటవీప్రాంతం. పడమటి కనుమలలోని పెరియార్ నేషనల్ పార్క్‌లో ఏనుగులు, జింకలు కొండముచ్చులు పెద్ద పులులు ఉండగా 40వరకు పులులను వెయ్యికిపైగా ఏనుగులు సంరక్షించ బడుతున్నాయి. ప్రస్తుత సమకాలీన పరిస్థితులకను గుణంగా నూతన విధానాలతో భూమి, ఆకాశం, నీటిలో నివసి స్తున్న వన్యప్రాణుల మనుగడకై కృషి చేయాలి. జీవవైవిధ్య సమతుల్యతలో వన్యప్రాణుల ప్రాముఖ్యతపై పాఠశాల స్థాయి లోనే అవగాహన కలిగించాలి. వన్యప్రాణుల సంరక్షణలో ప్రభు త్వానికి,అటవీ అదికారులకు సహకరించాలి. వన్యప్రాణి చట్టాలను గట్టిగా అమలు చేయాలి. జంతుబలులు నిషేధించాలి.

# దేశంలో పెరుగుతున్న ఆత్మహత్యలు

## జాతీయనేర గణాంక విభాగం గణాంకాల నివేదిక



భారతదేశంలో ఆత్మహత్యల సంఘటనలపై జాతీయ నేర గణాంక విభాగం (ఎన్‌సిఆర్ బి)గణాంకాల నివేదికను వెల్లడించింది. ఎక్కువ ఆత్మ హత్యలు చోటు చేసుకున్నాయని వెల్లడించింది. సగటున రోజుకు 381 మంది బలవన్మరణానికి పాల్పడ్డారని తెలిపింది.2019 ఏడాదిలో 1,39,123 మంది ఆత్మహత్య చేసుకోగా,2018లో 1,34,516మంది ఉన్నారు. వీరిలో 70.2 శాతం మంది పురుషులు, 29.8 శాతం మంది మహిళలు ఉన్నారు. ఆత్మహత్యలు చేసుకునేవారిలో పురుషులే ఎక్కువగా ఉన్నారని వెల్లడించింది.

గత ఏడాది ఇలా ఆత్మహత్యలు చేసుకున్నవారిలో ఎక్కువ శాతం 18 నుండి 30ఏళ్ల మధ్య వయసున్నవారే ఉన్నారు. దేశవ్యాప్తం గా ఆత్మహత్యలకు పాల్పడిన వారిలో 23.4 శాతం రోజు వారీ కూలీలు ఉన్నారు. నేషనల్ క్రైమ్స్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించిన గణాంకాలు కొంత ఆందోళనకరంగానే ఉన్నాయి. బలవన్మరణాలకు పాల్పడిన వారిలో 15.4 శాతం మంది గృహిణులు ఉన్నారు. ఇక సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఉన్నారు. 11.6శాతంమంది నిరుద్యోగులు10.2 శాతం మంది ఉన్నట్టు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. 18వేలకు పైగా కేసులతో మహారాష్ట్ర మొదటిస్థానంలో ఉండగా,తమిళనాడు లో 13వేలు,పశ్చిమబెంగాల్12వేలతో రెండు,మూడు స్థానం లో ఉన్నాయి.

తెలంగాణలో 7,675మంది చనిపోగా వీరిలో 2,858 మంది కూలీలని,499 మంది రైతులున్నారని వెల్ల డించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6,465మంది ఆత్మహత్యలు చేసుకోగా,వీరిలో వివాహం తర్వాత ఆత్మహత్యలుచేసుకున్న వారే ఎక్కువగా ఉన్నారని తేలింది.



ఆత్మహత్యలు చేసుకున్న వారిలో 53.6శాతం ఉరివేసుకోగా, 25.8శాతంమంది విషం తాగి, మరో3.8 శాతం మంది నిప్పు అంటించుకొని, 5.2 శాతంమంది నీళ్లలోదూకి ఆత్మహత్యకు పాల్పడగా, ఇంకొంద రు కుటుంబ సమస్యల కారణంగా 32.4 శాతం మంది, వివాహ సంబంధిత సమస్యల కారణంగా5.4శాతం మంది ప్రాణాలు కోల్పోయారు.

ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్, బీహార్, పుదుచ్చేరి, ఒడిశా, ఛండీగఢ్, మణిపూర్,ఢిల్లీలో ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోకపోవడం విశేషం.ఇటీవలికాలంలో కరోనా సమయంలో ఆత్మహత్యల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ఆర్థిక ఇబ్బందులతో గతమార్చి నుంచి కూడా ఆత్మహత్యలు పెరుగుతున్నాయి.

గతంతో పోలిస్తే ఇటీవలి కాలంలో ఆత్మహత్యలకు పాల్పడేవారిసంఖ్య పెరుగుతున్నది. దీనికి పాశ్చాత్య ప్రభావం, మానవ సంబంధాలు తగ్గడం కారణాలుగా చెప్పవచ్చు. గతంలో తీవ్రమైన సమస్య ఎదురైన ప్పుడే ఆత్మహత్యలకు ప్రయత్నించేవారు.ఇప్పుడు ప్రతి చిన్న సమస్యకూ ఆత్మహత్యే పరిష్కారమనిభావిస్తున్నారు. ఒకసారి ఆత్మహత్య ఆలోచనవస్తే కొద్దిసేపే ఉంటుంది.తర్వాత మర్చి పోతారు.కొన్నాళ్ల తర్వాత మళ్లీవస్తుంది.అటువంటి సమ యాన్ని గుర్తించి సాంత్వన చేకూర్చేలా మాట్లాడితే ఆ వ్యక్తిని రక్షించవచ్చని మానసిక నిపుణులు అంటున్నారు.

కావున ఈ సమయాన్ని గుర్తించేఅవకాశం తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు, స్నేహితులకు మాత్రమే ఉంటుంది. ప్రవర్తనలోఏమాత్రం తేడా వచ్చినా వెంటనే కౌన్సిలింగ్ చేయడం లేదా మానసిక వైద్యనిపుణుల వద్దకు తీసుకువెళ్లడం చేయాలి.

ఎక్కువమంది తమపై తల్లిదండ్రులు పెద్ద ఆశలు పెట్టుకున్నారని వాటిని నెరవేర్చలేకపోతున్నామనే బాధతోనూ, ప్రేమ విఫలమైందనే ఆవేదన, మాదకద్రవ్యాలకు బానిసలై విచక్షణ కోల్పోయి అఘాయిత్యానికి పాల్పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో మానసిక నిపుణులను ఏర్పాటు చేసుకుని వారి సమస్యలను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలి.

# గుండె లయ తప్పితే..?

బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతుండడంతో గుండెపోటుతో పాటుగా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య కూడా పెరుగుతున్నది.

గుండెజబ్బులు అనగానే వెంటనే గుండెపోటు గుర్తుకొస్తుంది. కానీ గుండెపోటు సమస్య మాదిరిగానే గుండెజబ్బు కూడా ఉంటుంది. హృదయ స్పందనలో తేడాల వల్ల ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అనే సమస్య ఇటీవల కాలంలో ఎక్కువైందన్నారు ఎస్టేర్ ప్రైమ్ ఆస్పత్రి ఇంటర్వేన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రఘు. బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతుండడంతో గుండెపోటుతో పాటుగా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య కూడా పెరుగుతున్నది. కాబట్టి దీనిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ రఘు సూచించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్టియల్ ఫైబ్రిలేషన్ వ్యాధికి గల కారణాలు, నివారణోపాయాలను వివరించారు.

**ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అంటే?**

గుండె సాధారణంగా నిమిషానికి 72 సార్లు కొట్టుకుంటుంది. ఈ హృదయ స్పందన ఒక క్రమపద్ధతిలో ఉండాలి. రెండు హార్ట్ బీట్ల మధ్య గ్యాప్ ఎక్కువైనా, తక్కువైనా హృదయ స్పందనలో తేడా వస్తుంది. దాంతో గుండె మరింత వేగంగా కూడా కొట్టుకోవచ్చు. ఇలా హృదయ స్పందనల్లో ఏర్పడే అపసవ్యతలనే ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అంటారు. దీనివల్ల శరీరంలోని అవయవాలకు రక్తం సక్రమంగా సరఫరా కాదు. దాంతో రక్తం అంతా గుండె గదుల్లోనే పేరుకుపోతుంది. ఇలా నిల్వ కాబడిన రక్తాన్ని క్రమంగా గడ్డలుగా ఏర్పరుస్తుంది. ఈ రక్తం గడ్డలు గుండెకు మాత్రమే పరిమితం కాకుండా శరీరం అంతటా ప్రయాణిస్తాయి. ఇవి మెదడుకు సులువుగా వెళ్తాయి. అలా మెదడు రక్తనాళాల్లో ఈ గడ్డలు చేరినప్పుడు మెదడుకు రక్తసరఫరాలో అంతరాయం కలిగి బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. పక్షవాతం రావడానికి 40 నుంచి 50 శాతం ఏట్రియల్ ఫిబ్రిలేషనే కారణం.



**ఎలా కనుక్కోవడం?**

ఆర్టియల్ ఫైబ్రిలేషన్ వల్ల హృదయ స్పందనల్లో వచ్చే హెచ్చుతగ్గులు స్థిరంగా ఉండవు. ఒక్కసారిగా తేడాలు వచ్చి, మళ్లీ మామూలవ్వొచ్చు. అందువల్ల ఈ సమస్యను ఈసీజీ ద్వారా తెలుసుకోవడం కూడా కొన్నిసార్లు కష్టం అవుతుంది. వైద్య సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన తరువాత హృదయ స్పందనల రేటును రికార్డు చేయడానికి అనేక రకాల డివైస్‌లు వచ్చాయి. యాపిల్ వాచ్‌లు, ప్రత్యేకమైన సాంకేతికత ద్వారా రూపొందించిన దుస్తుల ద్వారా కూడా వీటిని రికార్డు చేయవచ్చు. ఇంప్లాంటబుల్ లూప్ రికార్డర్ ద్వారా ఒక మైక్రోచిప్‌ని చర్మంలో అమర్చి, ఆర్టియల్ ఫైబ్రిలేషన్‌ను కనుక్కోవచ్చు. అయితే బీపీ, షుగర్ లాంటి వ్యాధులున్నవాళ్లు, అప్పటికే గుండెపోటు రావడం, గుండె పంపింగ్ సామర్థ్యం తక్కువగా ఉన్నవాళ్లు, ర్యుమాటిక్ హార్ట్ డిసీజ్ ఉన్నవాళ్లు, ఒకసారి స్ట్రోక్ వచ్చిన వాళ్లు ఈ పరీక్షల ద్వారా ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. ఈ సమస్య ఉన్నవాళ్లలో గుండెదడ, ఆయాసం ఉంటాయి. ఎప్పుడూ నీరసంగా ఉంటుంటారు. కానీ పెద్దవాళ్లయితే వయసు వల్ల వచ్చిన నీరసం అని సరిపెట్టుకుంటుంటారు. కానీ అశ్రద్ధ చేయకూడదు. షుగర్ ఉండి, ఇలాంటి లక్షణాలుంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.

**ఎందుకిలా?**

సాధారణంగా వయసు పెరిగినాకొద్దీ శరీరంలోని అవయవాల్లో తేడాలు వస్తాయి. వాటి పనితీరు మందగిస్తుంది. అలా గుండె కొట్టుకోవడంలో కూడా సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీనికి తోడు ఆధునిక జీవనశైలి వల్ల ముంచుకొచ్చిన అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధులు ఉన్నవాళ్లలో కూడా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య వచ్చే అవకాశం ఎక్కువ. అంతేకాదు, ర్యుమాటిక్ హార్ట్ డిసీజ్ వల్ల కూడా గుండె కొట్టుకోవడంలో తేడాలు వస్తాయి.

**పరిష్కారం ఎలా.?**

మందుల ద్వారా గుండె గదుల్లో రక్తం గడ్డ కట్టకుండా చేయవచ్చు. నోటి ద్వారా తీసుకునే యాంటి కోయాగ్యులెంట్ మందులు 65 నుంచి 70 శాతం స్ట్రోక్ రిస్క్ రాకుండా నివారిస్తాయి. అయితే వీటి వల్ల రక్తస్రావం అయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. అందువల్ల ఇప్పుడు కొత్త మందులు వచ్చాయి. నావల్ యాంటి కోయాగ్యులెంట్స్ అనే ఈ మందులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయి. రక్తస్రావం అయ్యే అవకాశం చాలా తక్కువ. ఈ సమస్య ఉన్నప్పటికీ మంచి చికిత్సలున్నాయి. కాబట్టి అవగాహన పెంచుకుని, సకాలంలో డాక్టర్‌ను సంప్రదించాలని డాక్టర్ రఘు సూచించారు.

# బరువు దించే.. బేరియాట్రిక్ కాలం మారుతున్నది...

విధానాలు, ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. దాదాపు అన్ని పనులూ టెక్నాలజీ సాయంతోనే జరిగిపోతున్నాయి. దీంతో శారీరక శ్రమ తగ్గిపోయింది. ఈ ధోరణి ఊబకాయానికి దారితీస్తున్నది. బరువు పెరిగేకొద్దీ జీవితం బరువుగా మారిపోతుంది. అయినా, నిర్లక్ష్యం చేస్తే తీవ్ర అనారోగ్య సమస్యలు రావచ్చు. ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదమూ ఉంది. బేరియాట్రిక్ సర్జరీలాంటి విధానాలతో ఊబకాయ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

**ఎవరికి చేయవచ్చు?**

బేరియాట్రిక్ సర్జరీ.. బరువును నియంత్రించే శస్త్రచికిత్స. ఇది 'బ్యరోస్' (బరువు) అనే పదం నుంచి వచ్చింది. అయితే, ఈ సర్జరీకి కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి. 40 బీఎంఐ (బాడీ మాస్ ఇండెక్స్)కంటే ఎక్కువ బరువు ఉన్నా.. లేదా 35 బీఎంఐ కంటే ఎక్కువ ఉండి.. మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఊపిరితిత్తులపై ఒత్తిడి (అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియా) తదితర సమస్యలతో బాధపడుతున్నా.. బేరియాట్రిక్ సర్జరీ చేయాలని ఓ నియమం. గత ఏడాది ఈ మార్గదర్శకాలకు కొన్ని మార్పులు చేశారు. ఆ ప్రకారం.. బీఎంఐ 35 కంటే ఎక్కువగా ఉన్నా.. బీఎంఐ 30 కంటే ఎక్కువ ఉండి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నా.. బేరియాట్రిక్ సర్జరీ చేయవచ్చు. భారతీయుల విషయానికొస్తే.. బీఎంఐ 27 కంటే ఎక్కువ ఉంటూ.. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు నిరభ్యంతరంగా ఈ సర్జరీకి వెళ్లవచ్చు.



**బీఎంఐ ప్రకారం..** ఒక వ్యక్తి బరువు (కిలోలలో)ను ఎత్తు (మీటర్ స్కేర్‌లలో)తో భాగిస్తే వచ్చే ఫలాన్నే సదరు వ్యక్తి బీఎంఐగా పరిగణిస్తారు. సాధారణ వ్యక్తుల బీఎంఐ 18–27 మధ్య ఉండాలి. అదే,18 కంటే తక్కువ ఉంటే పోషకాల లోపంతో బాధపడుతున్నట్టు. బీఎంఐ 27.5 కంటే ఎక్కువైతే ఊబకాయంగా పరిగణించవచ్చు.బీఎంఐ 35 కంటే ఎక్కువైతే.. మార్బిడ్ ఒబేసిటీ. ప్రాణాంతక ఊబకాయంగా భావించాలి. బీఎంఐ 50 కంటే ఎక్కువైతే.. 'సూపర్ ఒబేసిటీ'గా పరిగణిస్తారు. ఇది చాలా ప్రమాదకర స్థాయి. శరీరం రోగాల పుట్టగా మారిపోవచ్చు.

**జాగ్రత్తలు :** బీఎంఐ 25 స్థాయిలో ఉన్నప్పుడే అప్రమత్తమైతే మంచిది. ఆరోగ్యకరమైన ఆహార విధానాన్ని కొనసాగించాలి. చెడు కొవ్వులకు, ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉండాలి.రోజూ అరగంట అయినా వ్యాయామం చేయాలి. ఒత్తిడి పెంచుకోకూడదు. మూడుపదుల తర్వాత తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి. బరువు పెరగడం వల్ల.. షుగర్ స్థాయి పెరుగుతుంది. ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. ఫలితంగా శ్వాస సమస్య ఏర్పడుతుంది. సీ–పాప్ యంత్రాలు వాడాల్సిన పరిస్థితి ఉత్పన్నం అవుతుంది.

**కీళ్లనొప్పులు వస్తాయి...**

మహిళల్లో సంతానలేమి (ఇన్‌ఫెర్టిలిటీ) సమస్య వస్తుంది. ఫ్యాటీలివర్ ఏర్పడి.. సిరోసిస్‌కు దారితీసే ప్రమాదం ఉంది.

**నిర్ధారణ పద్ధతులు :** ఒక వ్యక్తి అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్న విషయాన్ని శాస్త్రీయంగా గుర్తించేందుకు రెండు పద్ధతులు ఉన్నాయి. మొదటిది.. అందరికీ తెలిసిన బీఎంఐ. రెండోది.. వెయిస్ట్ హిప్ రేషియో (నడుము/తుంటి నిష్పత్తి). ఈ నిష్పత్తి మహిళల్లో 0.8 కంటే తక్కువ ఉండాలి. పురుషుల్లో 1 కంటే తక్కువ ఉండాలి. అనంతరం రక్తపరీక్షలు, ఊపిరితిత్తులు, గుండె పరీక్షల ద్వారా ఏ అవయవంపై ఎంత ఒత్తిడి పడుతుందో తెలుసుకోవచ్చు.

**చికిత్సా విధానాలు :** అధిక బరువుకు రెండురకాల ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఒకటి సర్జికల్ పద్ధతి. దీన్నే బేరియాట్రిక్ సర్జరీ అంటారు. రెండోది.. ఎండోస్కోపిక్ పద్ధతి. బేరియాట్రిక్ పద్ధతిలో న్యూరో హార్మోనల్ సైకిల్‌ను నియంత్రించడంతో పాటు శరీరంలోని ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించి, ఇన్సులిన్ ఊటను బాగా పెంచుతారు. ఫలితంగా జీవక్రియ వేగవంతమై, కొవ్వు కరిగిపోతుంది. బేరియాట్రిక్ సర్జరీకి పెద్దగా సమయం పట్టదు. మొత్తం శస్త్రచికిత్స గంటన్నర నుంచి రెండు గంటల్లో పూర్తవుతుంది. రోగిని నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ చేయవచ్చు. శస్త్ర చికిత్స జరిగిన 10 రోజుల తరువాత రోగులు సాధారణ జీవనాన్ని గడపవచ్చు.

**ఎండోస్కోపిక్ పద్ధతి :** ఇది కూడా సురక్షితమైన విధానమే. కాకపోతే, 27–30 బీఎంఐ ఉన్నవారికే ఎండోస్కోపీ ద్వారా చికిత్స చేస్తారు. ఇందులో మళ్లీ రెండురకాలు. ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్ ఈ పద్ధతిలో రోగి పొట్టలోకి స్లైన్ నింపిన సిలికాన్ బెలూన్ పంపుతారు. దాదాపు ఆరు నెలల తర్వాత.. దాన్ని ఎండోస్కోపీ పద్ధతిలో తొలగిస్తారు. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆ తర్వాత మరో బెలూన్ పంపాలా లేదా అనేది నిర్ణయిస్తారు.

**బేరియాట్రిక్ సర్జరీతో ఉపయోగాలు**

70–80 శాతం అదనపు బరువు తగ్గిపోతుంది.

80–90 శాతం టైప్–2 డయాబెటిస్ నియంత్రణలోకి వస్తుంది.

70–80శాతం అధిక రక్తపోటు అదుపులోకి వచ్చేస్తుంది.

ఊపిరితిత్తులపై ఒత్తిడి తగ్గిపోతుంది. ఇక, సీ–పాప్ అవసరం ఉండదు.

మహిళల్లో సంతానలేమి సమస్య తీరిపోతుంది.అవయవ మార్పిడి అవసరమైన రోగులకు తగిన అవయవాలు లభిస్తాయి. ఎందుకంటే, అధిక బరువు సమస్య ఉన్న వారికి.. వారి పరిమాణానికి సరిపడా అవయవాలు లభించడం కష్టం.

**ఎండోస్లీవ్ :** ఎండోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ.. పద్ధతిలో రోగి పొట్ట సైజును తగ్గిస్తారు. దీంతో, ఇట్టే పొట్ట నిండిపోతుంది. తక్కువ ఆహారం తీసుకుంటారు. ఈ రెండు పద్ధతుల్లోనూ ఇన్‌పేషెంట్‌గా ఉండాల్సిన అవసరం రాదు. దాదాపుగా అదే రోజు డిశ్చార్జ్ చేస్తారు. తొలుత కొంత అసౌకర్యంగా అనిపించినా.. వెంటనే సర్దు కుంటుంది. ఈ విధానాల్లో తీవ్ర దుష్ఫలితాలు ఉండవు. అన్నిటికీ మించి ఊబకాయం వల్ల వచ్చే ప్రాణాపాయం తప్పుతుంది.

# తమలపాకుతో చాలా లాభాలు

**తమలపాకు ఆరోగ్యానికి మంచిది. ఇందులో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ సాయపడుతుంది. తమలపాకు తింటే మరెన్నో ఉపయోగాలు..**



ప్రతి రోజు 7 తమలపాకులను ఉప్పుతో కలిపి ముద్దగా నూరి వేడినీళ్లతో తీసుకుంటే బోద వ్యాధితో బాధపడుతున్న వారికి చక్కని ఫలితం కనిపిస్తుంది. తమలపాకు రసాన్ని రెండు కళ్లలోనూ చుక్కలుగా వేస్తే రేచీకటి సమస్య క్రమంగా తగ్గుతుంది. తమలపాకు రసాన్ని టీ స్పూన్ మోతాదులో తీసుకుంటే గుండె పనితీరు మెరుగుపడుతుంది. ఎక్కువగా కూర్చొని పనిచేసేవారికి సాధారణంగా ఎదురయ్యే సమస్య వెన్నునొప్పి. వేడిగా ఉండే తమలపాకు రసాన్ని కొబ్బరినూనెతో కలిపి బాగా మిక్స్ చేసి, వెన్నుకు మర్దన చేయడం వల్ల తక్షణ ఉపశమనం కలుగుతుంది. శ్వాస సంబంధిత సమస్యతో బాధపడేవారు ఆవనూనెను గోరువెచ్చగా చేయాలి. దీనిలో తమలపాకును నానబెట్టి ఈ మిశ్రమాన్ని ఛాతి మీద రాస్తే ఉపశమనం దొరుకుతుంది.రోజూ ఒక తమలపాకును తింటే మలబద్దకం సమస్య తగ్గిపోతుంది. దెబ్బలు తగిలినప్పుడు వాపు, రక్తం గడ్డ కట్టడం లాంటివి జరిగినప్పుడు తమలపాకును వేడి చేసి వాపు లేదా రక్తం గడ్డ కట్టిన ప్రాంతంలో కట్టులాగా కడితే వెంటనే ఉపశమనం కలుగుతుంది.భోజనం తర్వాత తమలపాకు తింటే నోరు శుభ్రమవుతుంది. ఇది జీర్ణక్రియకు బాగా తోడ్పడుతుంది. కానీ ఈ ఆకును అధికంగా తీసుకుంటే అనర్థాలు ఎదురవుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పాన్, ఇతర ఏ రూపంలో అయినా రోజుకు ఒక ఆకును మించి తీసుకోవద్దని చెబుతున్నారు.చుండ్రు సమస్యతో బాధపడుతున్నవారు తమలపాకులను ముద్దగా చేసి తలకు పట్టించాలి. గంటసేపు ఆగి తలస్నానం చేస్తే చుండ్రు సమస్య తగ్గుతుంది. ఇలా చుండ్రు సమస్య తగ్గేవరకు వారానికి రెండుసార్లు చొప్పున చేయవచ్చు.

# చలికాలంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడండిలా..!

చలికాలం వచ్చిందంటే చాలు.. పెద్దలకే కాదు.. పిల్లలకూ శ్వాస కోశ సమస్యలు ఎదురవుతుంటాయి. దగ్గు, జలుబు, జ్వరం తదితర అనారోగ్య సమస్యలు పెద్దల కన్నా పిల్లల్నే ఎక్కువగా ఇబ్బందులకు గురిచేస్తాయి. ఈ క్రమంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడం చాలా అవసరం. కింద సూచించిన పలు సలహాలను పాటిస్తే చలికాలంలో పిల్లల్ని ఇన్‌ఫెక్షన్లు, శ్వాసకోశ సమస్యల బారి నుంచి కాపాడవచ్చు. మరి ఆ సలహాలు, సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..! చలికాలంలో పిల్లలు పొద్దున్నే నిద్ర లేవడానికి బద్ధకిస్తుంటారు. ఈ సమస్య లేకుండా చేయాలంటే.. పిల్లల్ని రాత్రిపూట త్వరగా పడుకోబెట్టాలి. అలాగే తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాలను రాత్రి పూట ఇవ్వాలి. దీంతోపాటు పాలను కూడా తాగించాలి. దీంతో చక్కగా నిద్ర పడుతుంది. ఉదయాన్నే ఉత్సాహంగా నిద్ర లేస్తారు. చలికాలంలో రాత్రి లేదా పగలు ఎప్పుడైనా సరే పిల్లలు బయటకు వెళ్తుంటే ఉన్ని దుస్తులు వేయాలి. ఈ కాలంలో ఐస్‌క్రీములు, కూల్ డ్రింక్‌లు వంటివి కొనివ్వడం మానేయాలి. పిల్లల తలను కప్పి ఉంచేలా స్వెటర్, మంకీ క్యాప్‌లను ధరింపజేయాలి. చలికి పాదాలు పగలకుండా ఉండేందుకు సాక్సులు, షూ ధరింపజేయాలి. చేతులకు గ్లోవ్స్ వేయాలి.





# అన్ని ఫ్లూ జ్వరాలకీ ఒకే వ్యాక్సిన్!



జలుబు, దగ్గులతో అతలాకుతలం చేసేది ఫ్లూ. ఇప్పటికే కొన్ని రకాల ఫ్లూ వైరస్‌లకి వ్యాక్సిన్లు ఉన్నాయి. కాని కొన్ని రకాల వైరస్‌ల వల్ల కలిగే ఫ్లూని ఏమీ చేయలేకపోతున్నాం. అయితే ఇప్పుడు అన్ని రకాల ఫ్లూ వైరస్‌లనూ నియంత్రించడానికి ఒకే వ్యాక్సిన్‌ను రూపొందించడానికి కసరత్తు జరుగుతోంది. జలుబుకు మందులు వాడితే వారంరోజుల్లో వాడకపోతే ఏడు రోజుల్లో తగ్గుతుందని ఓ మాట ఉండనే ఉంది.

అంటే జలుబును నియంత్రించే సరైన చికిత్స లేదని అర్థం. జలుబు కొన్ని వేల రకాల వైరస్‌లలో ఏదో ఒకదానివల్ల కలుగుతుంది. ఇవన్నీ ఫ్లూ వైరస్‌లే. అందుకే ఇన్ని రకాల వైరస్‌లకు వ్యాక్సిన్లు తయారుచేయడం కష్టమైంది. కాని ఇప్పుడు అన్నిటికీ కలిపి ఒకే వ్యాక్సిన్‌ను తీసుకొచ్చే పనిలో ఉన్నారు పరిశోధకులు. ఫ్లూ వైరస్‌ల ఉపరితలం మీద హీమాగ్లుటినిన్ అనే ప్రొటీన్ ఉంటుంది. హోస్ట్ కణాలపై దాడి చేయడానికి ఇదే మార్గదర్శనం చేస్తుంది.

ఈ ప్రొటీన్ వల్లనే వైరస్ మనల్ని ఇన్‌ఫెక్ట్ చేస్తుంది. ఈ హీమాగ్లుటినిన్‌లో తల (హెడ్), తోక (స్టాక్) అనే రెండు భాగాలుంటాయి. వీటిలో తల భాగం అన్ని వైరస్‌లలో ఒకేలా ఉండదు. కాని స్టాక్ మాత్రం దాదాపుగా ఒకేలా ఉంటుంది. అందువల్ల హీమాగ్లుటినిన్ స్టాక్‌ను టార్గెట్ చేస్తూ వ్యాక్సిన్‌ను తయారుచేయవచ్చని భావిస్తున్నారు సైంటిస్టులు. ఇందుకోసం కైమెరిక్ హీమాగ్లుటినిన్ అనే ప్రొటీన్ రకంపై పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ఈ పరిశోధనలు విజయవంతం అయితే యూనివర్సల్ ఇన్‌ఫ్లుయెంజా వ్యాక్సిన్ రాక ఎంతో దూరంలో ఉండదంటున్నారు ప్రొఫెసర్ ఫ్లోరియన్ క్రామర్.



# కుల రక్కసి కరాళ నృత్యం అంతం చేద్దాం!



కర్నూలు జిల్లాలో కులరక్కసి కరాళ నృత్యం చేస్తోంది. కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో వళ్ళు గగుర్పొడిచే నిజాలు బయటపడ్డాయి. సుమారు ఎనభైతొమ్మిది గ్రామాల్లో పదిహేను రకాల కులవివక్షలు కనిపించాయి. అరవైనాలుగు గ్రామాల్లో దళితులకు దేవాలయ ప్రవేశంలేదు. ముప్పయి గ్రామాల్లో దళితులు రచ్చబండపై కూర్చోవడానికి వీల్లేదు. ఇప్పటికీ అక్కడ ఏడు గ్రామాల్లో టీ కొట్లలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతూ ఉంది. ఆరు గ్రామాల్లో దళితుల్ని హొటళ్ళలోకి అసలే అనుమతించరు. ఇరవైఏడు గ్రామాల్లో చాకలివారు దళితుల బట్టలు ఉతకరు. తొమ్మిది గ్రామాల్లో క్షురకులు దళితులకు క్షవరం చేయరు. ఈ పనుల కోసం వారు సమీపంలోని పట్టణాలకు వెళుతున్నారు.

"జుట్టు కత్తిరించడం మంగలి యొక్క పవిత్రమైన ధర్మం కాదు. ఇది ఒక వ్యాపారం. చెప్పులు కుట్టడం మాదిగవాడి పవిత్ర ధర్మం కాదు. అది కూడా వ్యాపారమే! ప్రదర్శించే పూజలు, హొమాలు, ఉత్సవాలలో కూడా అది జరుగుతోంది. ఇది బ్రాహ్మణుడి పవిత్రమైన ధర్మమేమీ కాదు. అలా అనుకోవడం మన అజ్ఞానం. మన అజ్ఞానం మీదే బ్రాహ్మణుడికి తిని కూర్చునే పెద్ద వ్యాపారం జరుగుతూ ఉంది!" అని అన్నారు మహాత్మా జ్యోతిరావు పూలే. ఆధునికులుగా మనకు తోచకపోతే పోయింది. కనీసం కొందరు మహానుభావులు చెప్పిన దాంట్లోంచి సారాంశమైన గ్రహించాలి కదా? ఇదే విషయం మీద డాక్టర్ రామ్ మనోహర్‌లోహియా ఏం చెప్పారో గమనించండి... "బ్రాహ్మణులు, కోమట్లు, షేక్‌లు, సయ్యద్‌లు పెద్ద కులాలకు చెందినవారు. కమ్మరి, కుమ్మరి, మంగలి, చాకలి, సాలె, మాల, మాదిగలు చిన్న కులాల వారు. వీరి సంఖ్య 90శాతం దాకా ఉంది. కుల భేదాల వల్ల వీరి మేధస్సు బందీ అయిపోయింది. వీరిని పైకి తెస్తే తప్ప, దేశ పునర్నిర్మాణం జరగదు. కాళ్ళూ, చేతులూ కదిలించకపోతే శరీరానికి పక్షవాతం వచ్చినట్లు... దేశానికీ పక్షవాతం వచ్చింది. దేశంలోని ఈ 90శాతం ప్రజలకు రెండువేల సంవత్సరాలుగా పక్షవాతం వచ్చింది. సమాజంలో వీరిని ఎక్కడికక్కడ పాతరేసి స్థిరపరిచారు. కదలిక లేకుండా చేశారు. బానిసత్వానికి మూల కారణం ఇదే. ఇప్పటికైనా మారకపోతే మరోసారి బానిసలమయ్యే ప్రమాదముంది." ఇలాంటి హెచ్చరికల్ని మనం ఇప్పటికైనా పట్టించుకోవాలా? వద్దా? ఇరవై ఒకటవ శతాబ్దపు అత్యాధునికులమని గొప్పలు పోవడం కాదు, అందుకు తగిన విధంగా ఆలోచనా సరళిని మార్చుకోవాల్సి ఉంది.

మంత్రాలయ మఠంలో– చదువుకున్న దళితులైనా సరే, కేవలం ఉడ్చడానికే అర్హులు! ఆ పని తప్ప మరో పని చేయనివ్వరు. బిల్లులు రాయడానికి గానీ, రిసెప్షనిస్ట్‌లుగా పని చేయడానికి గానీ వారికి అవకాశమివ్వరు. అక్కడవారు చదువుకున్న చదువు వృధా కావల్సిందే! కొన్ని ఊళ్ళలో దళితులు మోటారు వాహనాలపై తిరగకూడదు. పెళ్ళి ఊరేగింపులు సైతం వాహనాలపై చేసుకోగూడదు. కాలి నడకన వెళ్ళాల్సిందే. మంచి నీటి బావుల్లోకి సైతం దిగనివ్వరు. బావిలోంచి నీరే తోడుకోనివ్వనప్పుడు, ఇక నీళ్ళలోకి దిగి పనులు చేయనిస్తారా? దళితులతో కలిసి సహపంక్తి భోజనం చేయడమన్నది ఊహకు అందని విషయం. మంత్రాలయ మండలంలోని బసాపురంలో పెత్తందార్ల కార్లు వెళుతూ ఉంటే ఎంతటి విద్యావంతులైన, దళితులయినా సరే... టక్కున లేచి నిలబడి వంగి నమస్కారం పెట్టాల్సిందే. కర్నూలు మండలం దేవమడ గ్రామంలోనూ ఇంకా కొన్ని చుట్టుపక్కల గ్రామాల్లోనూ గ్రామ వాలెంటీర్‌లు దళితుల ఇండ్లకు వెళ్ళరు. వాళ్ళనే తమ ఇళ్ళకు పిలిపించుకుంటారు. ఉళ్ళోని ప్రతి ఇల్లూ తిరగడమన్నది గ్రామ వాలంటీర్ల ఉద్యోగ ధర్మం. దాన్ని పక్కన పెట్టి వ్యవహరించడం ఎంత తప్పూ? అయితే వారిని అడిగేవారు లేరు. మన తెలుగు రాష్ట్రాల్లోనే ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇంతటి వివక్ష కొనసాగుతూ ఉందంటే... మనుషులుగా మనమంతా తలవంచుకోవాలి. అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వోద్యోగులు, పరిపాలకులు సిగ్గుపడాలి!

కర్నాటకలో కొప్పల్ జిల్లా మయాపూర్ గ్రామంలో అగ్రవర్ణం వారు దళిత కుటుంబానికి ఇరవై అయిదు వేల రూపాయల జరిమాన విధించారు. ఎందుకంటే ఒక దళితుడు గుడి బయట నిలబడి, కళ్ళు మూసుకుని దేవుడికి దండం పెట్టుకుంటున్నాడు. ఆ సమయంలో వెంట ఉన్న అతని రెండేండ్ల కొడుకు గబుక్కున గుళ్ళోకి వెళ్ళిపోయాడు. తను దళితుడినని, తను గుళ్ళోకి వెళ్ళకూడదని ఆ పసివాడికి తెలియదు. ఆ రోజు ఆ పసివాడి పుట్టిన రోజు. అందుకే వాణ్ణి తీసుకుని తండ్రి గుడికి వెళ్ళాడు. వాణ్ణి చల్లగా చూడమని కోరుకుంటూ ఆ దళితుడు దండం పెట్టుకుంటూ ఉండగా... ఆ "ఘోర ప్రమాదం" జరిగిపోయింది. ఒక దళితుడు గుళ్ళోకి జొరబడ్డాడని, గుడి మైల పడిందనీ, దాన్ని ప్రక్షాళన చేయాలని... అందుకు 25వేలు ఖర్చు అవుతుందనీ పూజారులు బెదిరించారు. తనకు అంతశక్తి లేదని, తను ఒక నిరుపేదనని దళితుడు ఎంత మొత్తుకున్నా లాభం లేకపోయింది. అగ్రవర్ణ అహంకారం తగ్గలేదు. పెద్ద గలాటా జరిగింది. ప్రభుత్వాధికారుల చొరవతో విషయం సద్దుమణిగింది. ఇంగిత జ్ఞానం లేక, మానవత్వం లేక మనుషులు ప్రవర్తిస్తున్నప్పుడు – గోరుతో పోయేది గొడ్డళ్ళదాకా వస్తుంది. ఇది 2021 సెప్టెంబర్ సంఘటన. ఇలాంటి సంఘటనే తమిళనాడులో జరిగింది. ఒక గుళ్ళోకి దళిత మహిళను రానియ్యలేదు. ఆ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్‌కు తెలిసింది. వెంటనే ఆ గుడికి సంబంధించిన ఇరవైమంది పూజారుల మీద ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టించి వారిని జైలుకు పంపాడు. ఇతర రాష్ట్రాలలో కూడా అలా చేయగలిగే అవకాశం ఆయా మంత్రులకు, ముఖ్యమంత్రులకు ఉంటుంది. రాజ్యాంగం గురించి అందరూ గొప్పగా మాట్లాడుతారు కానీ, ఎవరైనా అలా చేస్తున్నారా?

మహిళల అభ్యున్నతికై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్త్రీలకు బస్సు ప్రయాణం ఉచితం చేశాడు. ఒకరోజు కన్యాకుమారి జిల్లా వాణీయం కుడి గ్రామానికి చెందిన సెల్వం అనే డెబ్బయేండ్ల మహిళ తన చేపల బుట్టతో బస్సు ఎక్కింది. చేపలు వాసన వస్తున్నాయంటూ కండక్టర్ బలవంతంగా ఆమెను బస్సు నుండి దింపేశాడు. అవి నిలువ చేపలు కావని, ఆ రోజు పట్టినవేనని, చేపలన్నాక కొంచెం వాసననొస్తాయనీ, అయినా తను ఎక్కువ దూరమేమీ రావడం లేదని ఆ వృద్ధురాలు ఎంత మొత్తుకున్నా కండక్టర్ వినలేదు. 'పాపం పోనీయండి' – అని తోటి ప్రయాణీకులు చెప్పినా, అతను వినిపించుకోలేదు. బలవంతంగా దింపేశాడు. ఆమె కుళచ్చళ్ బస్టాండ్‌లో అందరికీ తనకు జరిగిన అన్యాయం చెప్పుకుంది. ఆనోటా ఆనోటా అది సోషల్ మీడియాకెక్కింది. రవాణాశాఖ అధికారులకు, తర్వాత ముఖ్యమంత్రికీ తెలిసింది. ఆ వృద్ధురాలి హక్కును కాదన్నందుకు ఆ బస్సు కండక్టర్, డ్రైవర్‌లను సస్పెండ్ చేశాడు స్టాలిన్. అణగారిన వర్గాలకు ఎక్కడికక్కడ న్యాయం జరగాలంటే చిత్తశుద్ధి ఉన్న నాయకులు కావాలి. ఉట్టి 'భాషణ్'లిచ్చే నాయకులు వృధా కదా మిత్రోఉ?

మనుస్మృతి ప్రకారం మహిళలందరూ శూద్రులే. మహిళలకు పుట్టిన వారంతా శూద్రులే అవుతారు కానీ, మళ్ళీ అందులో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు ఎలా పుట్టగలరూ? పుట్టిన వాళ్ళందరూ శూద్రులే అయినప్పుడు అగ్ర–నిమ్న వర్గాలెందుకూ? ఇదంతా బుద్ధి తక్కువ వ్యవహారంగా అనిపించడం లేదూ? అది అలా ఉండనిచ్చి మరొక విషయం చూద్దాం. హిందూ దేవుళ్ళలో బ్రాహ్మణులు లేరు. అధిక భాగం క్షత్రియులే. అలా అయినప్పుడు బ్రాహ్మణ వర్గానికి మొదటి స్థానం ఎవడిచ్చాడు? ఇదంతా కాదు. మహిళలు శూద్రులయినప్పుడు, ఉన్న జనాభా అంతా శూద్రులే – అందరూ సమానులే. విజ్ఞాన శాస్త్రం అదే చెప్పింది – మానవజాతి అంతా ఒక్కటే కాబట్టి, అందరూ సమానులే – అని అంది. మనుధర్మ శాస్త్ర ప్రకారం కూడా మనుషులంతా సమానులే– అని మనం అర్థం చేసుకోవాలి. మనమంతా బాల్యంలో బాలకులం. యవ్వనంలో యువకులం. వృద్ధాప్యంలో పండుటాకులం... అంతే! మనువును తిరస్కరిస్తేనే ఎవరికైనా కాస్త బుద్ధిజ్ఞానం పెరుగుతుంది. రైల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఒక పెద్దాయన పక్కనున్న యువకుణ్ణి ఊహించని ప్రశ్న అడిగాడు. మీ కేస్ట్ ఏమిటీ అని! యువకుడు అందగాడే కాదు తెలివైనవాడు కూడా. విషయం గ్రహించి వెంటనే 'సాఫ్ట్‌వేర్' అండీ అన్నాడు.

"భలే జోకులేస్తావు బాబూ నేను అడిగింది వేరు. నువ్వు చెప్పేది వేరు. పోనీ, మీ నాన్నగారి కులమేమిటీ" అని మళ్ళీ అడిగాడు పెద్దాయన.

"ఆయనా? ఆయన ఎలక్ట్రికల్ అండీ" అన్నాడు యువకుడు.

'పోనీలే – నీకు చెప్పాలని లేనట్లుంది! ఈ మధ్య ఏమిటో కుర్రవాళ్ళు చిత్రమైన జవాబులు చెపుతున్నారు. కులం చెప్పుకుంటే నామోషీయేమో" – అని ముఖం మాడ్చుకుని, ముఖం కూడా తిప్పుకున్నాడు.

"మీరు పెద్దవారు. మీకు తిక్కతిక్కగా సమాధానాలు చెప్పాలని నాకు లేదు. విషయేమిటంటేనండీ... భగవద్గీతలోని నాలుగో అధ్యాయంలో పదమూడవ శ్లోకం ఒకసారి నెమరు వేసుకోండి. మీకే అర్థమవుతుంది!" అన్నాడు.

"అవునూ ఏముందు అందులో?" ఈ కుర్రాడికి గీతలోని విషయాలు కూడా తెలుసా? అని ఆశ్చర్యపోతూ అడిగాడు.

"గుర్తులేకపోతే ఫరవాలేదు. ఇంటికెళ్ళాక చూసుకోండి!" నవ్వుతూ బదులిచ్చాడు యువకుడు.

"సరే బాబూ చెబుదూ అందులో ఏముందో" అన్నాడు పెద్దాయన.

"ఏముందంటే... కులమనేది పుట్టుకతో కాదు, చేసే వృత్తితో వస్తుంది– అని ఉంది. దాని ప్రకారమే చెప్పానండీ అంతే – మిమ్మల్ని ఆటపట్టించాలని కాదు – మీకేమో కోపం వచ్చేసింది" అని నవ్వుకొనసాగించాడు. పెద్దాయనకు ఎక్కడో కలుక్కుమంది. 'జ్ఞానం' వయసు పెరిగితే రాదు – బుద్ధి పెరిగితేనే వస్తుందని అప్పుడే తెలుసుకున్నాడు. పాత తరహాలో ఇక మాట్లాడగూడదని కూడా అనుకున్నాడు.

మనుస్మృతి ప్రకారం– (త్రిన్ష:9/93) పురుషులు 24–30ఏళ్ళ వయసులో 8–12ఏళ్ళ వయసులో ఉన్న బాలికల్ని పెండ్లి చేసుకోవాలి. ఇదే కాక 3–4 ఏళ్ళ బాలికలకు 7–8ఏళ్ళ బాలురకు కూడా పెళ్ళిళ్ళు చేసిన ఆచారం ఈ దేశంలో ఉంది. మరి సమకాలీనంలో దాన్ని కొనసాగించడం లేదు కదా? అందుకే సంప్రదాయం ముసుగులో పనికిరాని ఆచారాల్ని వదిలేయాలి. అన్నీ ఆలోచించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేశాడన్న విషయం గుర్తుంచుకోవాలి!

**నేను విప్లవ కారుణ్ణి. అన్ని దేశాలూ నావే. నిజమైన విప్లవ కారుడు ఓ అద్భుతమైన ప్రేమికుడై ఉంటాడని నేను చెప్తే మీకు కాస్త ఆశ్చర్యంగానే ఉండొచ్చు. కానీ, ప్రేమించే గుణాన్ని కోల్పోయిన వాడు ఎన్నటికీ గొప్ప విప్లవకారుడు కాలేడు. ప్రపంచంలో ఎక్కడ ఎవరికీ అన్యాయం జరిగినా మనం గాఢంగా ప్రతి స్పందించడం చాలా అవసరం. ప్రతి వారికీ ఉండి తీరాల్సిన అద్భుతమైన లక్షణం అదే!**

## పుత్తడిబొమ్మ



పరిమళిస్తూ పువ్వులు పూస్తున్నాయ
పవన తరంగాలు పలుకరిస్తున్నాయ
పిల్లకాలువ పరుగులు పులకరిస్తున్నాయ
కోకిలమ్మ పాటలు వీనులవిందు
చేస్తున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
మమతల కోవెలలోని తలపులు
తెరవలేదే?

గోదారమ్మ హొయలు
పరుగులెడుతున్నాయ
చెట్లు కదిలి వానచినుకులు
తడిపేస్తున్నాయ
అందెల సవ్వడులు ఘల్లుమంటున్నాయ
అందమైన కురులు
సిగ్గులొలుకుతున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
కొలనులో విరిసిన తామరులు
పలుకలేదే?

ఇంద్రధనుస్సులోని రంగులు
కుంచెకంటాయ
పురివిప్పి మయూరములు
ఆటలాడుతున్నాయ
గువ్వా గోరింకలు గూటికి చేరుతున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
కమ్మని కలలుగన్న నా కంటికి
నిదురలేదే?

లేగదూడలు పాలకు చిందులేస్తున్నాయ
కడలి కెరటాలు తీరాన్ని తాకుతున్నాయ
తారకలు నింగిలో
మిలమిలమెరుస్తున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడిబొమ్మ
కానరాదే?
తరుముతున్న తరంగాలు నిలకడగ
నిలువలేదే?

ఉత్తరాలన్నీ పుస్తకాలుగా మారుతున్నాయ
చెదలు పట్టిన కాగితాలు
చిరిగిపోతున్నాయ
ఎదురుచూపులతో కళ్ళు
అలసిపోతున్నాయ
కానీ మనసు దోచిన పుత్తడి బొమ్మ
కానరాదే?
కథ కంచికి చేరుతుంటే చివరి చరణం
పాడలేదే!

# బాలసాహిత్యంలో కాల్పనిక కథల పాత్ర

తెలుగులో కథ లేదా కత ఒక సాహితీ ప్రక్రియ. తెలుగు అకాడమీ నిఘంటువు ప్రకారం కథ అనగా కొంత సత్యాంశతో కూడిన కల్పిత గద్యగ్రంథం. కథ అంటే నీతి. కథ ఒక రీతి. కథ అంటే నిజాయితీ. పిల్లలను చేరదీసి కథలు చెప్తే ఆ కథలే పిల్లలను వేలుపట్టి నడిపిస్తాయి. నీతి చంద్రికలై దారి చూపుతాయి. రోబోటిక్ యుగంలో ఉన్నా అంతరిక్షం లో విహరించిన బేతాళ కథలు చెప్పాల్సిందే. చందమామ వంటి పుస్తకాలు చదవాల్సిందే ఎందుకంటే ఆ కాల్పనిక శక్తే మానవజాతిని ఇంతవరకు నడిపించింది. పసిమనసుల్లో ఎన్నో ఆలోచనలు రేకెత్తింపచేసింది. ఎందుకు? ఏమిటి? ఎలా అన్న ప్రశ్నలు ఉదయింపచేసి పరిష్కారాలను ప్రసరింప చేసింది. అందుకే కథలు చెప్పకు అని పిల్లలను చిన్నబుచ్చకూడదు. వాళ్ళు చెప్పింది సావధానంగా వినాలి. మెచ్చుకోవాలి అప్పుడే వారి కళ్ళల్లోని వెలుగును మనం చూడగలుగుతాం. కథలు మేలుకొలుపులు. వినేకొద్దీ ఇంకా వినాలనిపిస్తాయి. చదివేకొద్దీ ఇంకా చదవాలనిపిస్తాయి. చెప్పేకొద్దీ ఇంకా చెప్పాలనిపిస్తాయి. తాతయ్య కథ చెప్తూ ఉంటే చందమామకి కునుకు రావాలి కాని మనవలకి రాదు. జీవితాంతం చెప్పినా తరగని కథలు పిల్లలకి దారిచూపే వెలుగురేఖలు. "జ్ఞానం కంటే ఊహాశక్తి చాలా గొప్పది" అన్నాడు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్. ఈ మాట అక్షరాల నిజం. పిల్లల్లో ఊహాశక్తిని పెంపొందించడానికి కథ చెప్పడం ఓ చక్కని మార్గం. ఆయన మరొక మాట కూడా చెప్పారు" మీ పిల్లలు తెలివైనవాళ్ళుగా ఎదగాలను కుంటే వాళ్లకు మంచి కాల్పనిక కథలను చదివి వినిపించండి అని. కాల్పనిక కథలకు ఉండే గొప్పతనం అటువంటిది. అనగా అనగా అనగానే పిల్లలు ఊహా ప్రపంచంలోకి వెళ్ళిపోతారు కథలోని పాత్రల్లో తమని తాము ఊహించుకుంటారు. దృశ్యాన్ని చూస్తే అనుభూతి లభిస్తుంది కానీ ఆలోచించే అవసరం ఎక్కువ ఉండదు. అయితే కథ చెప్పడం, చదవడం, వినడం వల్ల పిల్లల్లో కాల్పనిక జగత్తు విస్తృతవౌతుంది. సృజనాత్మక సామర్థ్యం పెరుగుతుంది. కథ వింటూ ఎన్నో ప్రశ్నలు అడుగుతూ ఉంటారు. దానివల్ల ఆలోచనా పరిధి పెరుగుతుంది. ప్రశ్నించే తత్వంతో పాటు సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుంది. అన్నిటికీ మించి వివిధ పదాలను పరిచయంచేస్తూ భాషా సంపత్తిని పెంచడానికి కథలు దోహదపడతాయి.పిల్లల్లో కల్పనాశక్తి అధికంగా ఉంటుంది. వాళ్ళు చిత్రవిచిత్రంగా ఊహించగలరు. ఆ ఊహలకు ప్రాణం పోయగలిగితే ఆ కల్పనాశక్తి బయటకు లాగగలిగితే వాళ్ళు కవులుగా, కళాకారులుగా, భావకులుగా తయారుకాగలరు. మానవత కలిగిన మంచి మనుషులుగా రూపు దిద్దుకుంటారు. సరియైన సూచన కాని ఆధారంకాని లేకుండా వారి కల్పనకు ఊపిరిపోయలేము. కొన్ని ఆధారాలు ఇచ్చి కథలు అల్లమనాలి. ఈ కథలు మనం అనుకున్న విధంగా ఉండాలని భావించకూడదు

వారికి ఇష్టమైన రీతిలో ఊహించనివ్వాలి. వాటిని భాషా నైపుణ్యపు అభ్యసనాలుగా మార్చగూడదు.

మాస్టారూ మేం పిల్లలం పువ్వుల్లాంటిపిల్లలం, పిట్టల్లాంటి పిల్లలం, మమ్మల్ని పువ్వులానే చూడండి గుభాళిస్తూ వికసిస్తాం. పిట్టల్లానే ప్రేమించండి రెక్కలువిప్పి దూసుకెళతాం మమ్మల్ని భయపెట్టకండి ఆలోచించనివ్వండి ఆకాశపుటంచులు చూస్తాం. మాకు స్వేచ్ఛనివ్వండి పురివిప్పి రంగులజల్లు కురిపిస్తాం. మమ్మల్ని ఆడుకోనివ్వండి ఆటల్లోనే పాఠాలు



నేర్చుకుంటాం.

పాడుకోనివ్వండి పాటల్లోనే ప్రపంచాన్ని తెలుసుకుంటాం అంటోంది పిల్లల అంతరంగం. అందుకే ఉపాధ్యాయులైనా తల్లిదండ్రులైనా వారికి తగిన స్వేచ్ఛనిచ్చి భయంలేకుండా మాట్లాడనివ్వాలి. కథలవల్ల పఠనాసక్తి పెరుగుతుంది. వ్యక్తిత్వ నిర్మాణం జరగాలంటే కాల్పనిక కథలు తప్పనిసరిగా చదివించాలి. అందుకే బాలసాహిత్యంలో కాల్పనిక కథలకే పట్టం కట్టడం జరిగింది. అందులోనూ పేదరాసిపెద్దమ్మ కథలన్నా, పంచతంత్ర కథలన్నా, భేతాళ కథలన్నా పిల్లలు చెవికోసుకుంటారు. రాకుమారులు మాంత్రికుల కథల్లో చాలాసార్లు పేదరాసి పెద్దమ్మ కనిపిస్తుంది. మంచి వాళ్లందరికీ తలలో నాలుకలా ఉండే ఆమెకి తెలియని విషయమే ఉండదు. తన దగ్గరికి వచ్చేవారికి తగిన సలహాలనిస్తూ సమస్యలనుంచి గట్టెక్కిస్తుంది. ఇలాంటి కథలు చదవడం, వినడం వల్ల పరోపకారబుద్ధి సమస్యా పరిష్కారం పిల్లల్లో అలవడతాయి. పిల్లల్ని ఊహాలోకాల్లో విహరింపచేసే కథల్లో ముఖ్యమైనవి జానపద కథలు. ఇవి చదవడం వల్ల రాజుల సాహసాలు, విశాల హృదయం, ముందుచూపు, మంత్రుల బుద్ధికుశలత, విదూషకుల హాస్యచతురత వంటివి జానపద కథల్లో చదివి పిల్లలు ఉత్తేజితులౌతారు.

రోజువారీ దినచర్యలో విసుగెత్తిపోయినపుడు ఊహాశక్తి మందగిస్తుంది సరిగ్గా అలాంటప్పుడే రెక్కలు కట్టుకుని ఎక్కడికైనా ఎగిరిపోవాలనిపిస్తుంది. ఆ సమయంలో కాల్పనిక కథ చదివినట్లయితే అకస్మాత్తుగా ఏ పిల్ల పిశాచమో ప్రత్యక్షమై అడవిలోకి తీసుకెళ్ళి మర్రిచెట్టు తొర్రలోని రత్న రాశులని చూపించవచ్చు. కోరిన చోటికి చిటికెలో చేర్చే పావుకోళ్లు సొంతం కావచ్చు. రెక్కల గుర్రాలు, పుష్పకవిమానాలు, పరకాయప్రవేశాలు ఇంకా అనేకానేక అలౌకిక అనుభూతుల్ని కలుగజేసే సమ్మోహనాశక్తి కాల్పనిక కథలకుంది. "చీమలచేత, పక్షులచేత మాట్లాడించడంలోనే గొప్పతనముంది" అంటారు గోల్డ్‌స్మిత్ అనే రచయిత. పిల్లలు సాధారణంగా జానపద కథలు ఇష్టపడతారు. జానపదకథలన్నీ అద్భుతరసాన్ని కలిగి ఉంటాయి. ఈ కథలు పిల్లల్ని కొత్త ప్రపంచంలోకి తీసుకుని పోతాయి. వాళ్ళల్లో ఊహాశక్తిని పెంపొందింపచేస్తాయి అందువల్ల పిల్లలు ఎక్కువగా ఇష్టపడతారు. మామూలుగా కనిపించనటువంటి ఆకాశంలో ఎగిరే చాప, మంత్రదండం, నీళ్లను మంత్రించి జల్లితే మనిషి జంతువుగా మారడం లాంటివి పిల్లలకి ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. భేతాళ కథలని కూడా పిల్లలు ఎంతగానో ఇష్టపడతారు. ఈ కథల్లోని భేతాళుని ప్రశ్నలకు రకరకాల సమాధానాలు ఊహిస్తారు పిల్లలు. పిల్లల ఊహలకందని విధంగా జవాబు చెప్తాడు విక్రమార్కుడు. అదే పిల్లలకి ఆసక్తిని కలిగిస్తుంది. ఈ కథల్లో తార్కికభావన ధర్మసందేశం మొదలగునవి ఉంటాయి. ఈ రకమైన కాల్పనిక కథలు పిల్లల మనసులమీద చెరగని ముద్రవేస్తాయి. అదే విధంగా వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా ఎంతగానో దోహదపడతాయి. చదువులో రాణించినా రాణించకపోయినా ఈ బాలసాహిత్యం చదివినవారు మాత్రం గొప్ప వ్యక్తులుగా తయారు అవుతారు. పిల్లల మనోవికాసానికి, ఆనందానుభూతికి, కలలను సాకారం చేసుకోవడానికి కాల్పనిక కథలు ఎంతగానో దోహదపడ తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.అందుకే కాల్పనిక కథలకు బాలసాహిత్యంలో ప్రత్యేకమైన స్థానముంది.

# ముల్తానీ మట్టితో సౌందర్య పరంగా ఎన్నో ప్రయోజనాలు!



**ముల్తానీ మట్టి అనేది ప్రత్యేక సుగుణాలు గల ఓ రకమైన మట్టి పదార్థం. దీన్ని ఇంగ్లిష్ లో ఫుల్లర్స్ ఎర్త్ అని సంబోధిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా సౌందర్యం కోసం వినియోగించే ఎన్నో ఉత్పత్తుల్లో దీని భాగస్వామ్యం ఉంది. పారిశ్రామిక, మరెన్నో అవసరాలకూ దీన్ని వినియోగిస్తారు. ఈ మట్టితో ఉన్న ప్రయోజనాలేంటన్నది తెలుసుకుందాం...**

### ఈ మట్టిలో ఏమున్నాయి...?

హైడ్రస్ అల్యూమినియం సిలికేట్స్ (మినరల్స్) ఉంటాయి. వీటిలో మోంట్ మోరిల్లోనైట్, కాలినైట్, అట్టాపుల్జైట్, కాల్సైట్, డోలమైట్, క్వార్ట్జ్, క్యాల్షియం బెంటోనైట్, మెగ్నీషియం క్లోరైడ్ మొదలైనవి కూడా ఉన్నాయి. ప్రపంచంలో అమెరికా, జపాన్, మెక్సికో దేశాల్లో దాదాపు 90 శాతం ముల్తానీ మట్టి తయారవుతోంది. చర్మ రక్షణ ఉత్పత్తిగా దీనికి పేరు. దీనిలో ఉండే మెగ్నీషియం క్లోరైడ్ తో మొటిమలు తగ్గిపోతాయి. అయితే, ప్రపంచవ్యాప్తంగా లభించే ముల్తానీ మట్టి రకాలన్నీ ఒకే కాంపౌండ్లతో ఉండవు. కొన్నింటిలో వేర్వేరు కాంపౌండ్లు ఉంటాయి. అయిన ప్పటికీ మొత్తం మీద ఈ మట్టిని సౌందర్య కోసం వినియోగించడం ఎక్కువగానే ఆచరణలో ఉంది. మన దేశంలో ఎక్కువ శాతం ఫేస్ ప్యాక్ ఉత్పత్తుల్లో ఇ ది తప్పకుండా ఉంటుంది. శిరోజాల సౌందర్యానికీ ఇది ఉపయోపడుతుంది. ముల్తానీ మట్టి వాడడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు వుండవు.

### ఉపయోగాలు...

సాధారణంగా ముల్తానీ మట్టిని ప్యాక్ లా వేసుకున్నప్పుడు బాగా గట్టిపడుతుంది. దీనిలో ఉన్న కాంపౌండ్లు చర్మంపైన ఉన్న మృత కణాలను పట్టేసుకుంటాయి. అలాగే, చర్మంలోపల ఉన్న నూనె, సెబమ్ ను సైతం తొలగిస్తాయి. ముల్తానీ మట్టిలో ఉన్న గుణాలతో చర్మం పొడిబారకుండా ఉంటుంది. చర్మం నిగారింపు, తెల్లగా మారేందుకు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ ను తొలగించేందుకు ఇది ఉపయోపడుతుంది. చర్మంపైన మలినాలను కూడా తొలగించేస్తుంది. చర్మంపై ర్యాషెస్ ను కూడా తగ్గించే గుణాలున్నాయి.

### మెడపై నల్లగా ఉంటే...?

ముల్తానీ మట్టికి చర్మాన్ని పూర్తిగా శుద్ధి చేసే శక్తి ఉంది. చర్మంపై ఉన్న మురికిని శుభ్రంగా వదిలించేస్తుంది. దీంతో ముల్తానీ మట్టిని రోజ్ వాటర్, గంధంచెక్క పొడితో కలిపి మెత్తటి పేస్ట్ లా చేసుకుని మెడపై ప్యాక్ లా వేసుకుంటే నల్లదనం తగ్గిపోతుంది. వారానికోసారి ఇలా చేస్తే చాలు.

### నల్లమచ్చలు, మచ్చలు

దీనిలో ఉన్న మినరల్స్ చర్మంపై ఉన్న నల్ల మచ్చల్ని తొలగించడంలో ఉపయోగపడతాయి. ఇందుకోసం ఇంట్లోనే ముల్తానీ మట్టితో ఫేస్ ప్యాక్ వేసుకోవాల్సి ఉంటుంది. ముల్తానీ మట్టి, పెరుగు, పొదీనా పొడి లేదా ఆకులు అవసరమవుతాయి. ముందుగా ముల్తానీ మట్టి, పెరుగు సమాన భాగాలను తీసుకుని పేస్ట్ లా కలుపుకోవాలి. 30 నిమిషాల తర్వాత పొదీనా కూడా ఒక భాగం తీసుకుని వీటితో కలిపేసుకోవాలి. దీన్ని నల్లమచ్చలున్న చోట ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ప్రతీ రోజూ వేసుకోతగిన ఈ ప్యాక్ తో కొన్ని రోజుల్లో మార్పు కనిపిస్తుంది. ఇంకా ముల్తానీ మట్టిని, ఆలివ్ ఆయిల్, క్యారట్ గుజ్జును సమాన భాగాలుగా తీసుకుని ముఖంపై ప్యాక్ లా వేసుకుని 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి.

### మొటిమలు

చాలా మంది యువతీ, యువకుల్లో కనిపించే సమస్య ఇది. మొటిమలను ముల్తానీ మట్టి తగ్గించడంతోపాటు మళ్లీ మళ్లీ తరచుగా రాకుండా నివారించగలదు. చర్మంలోని నూనె పదార్థాలను తీసివేస్తుంది. మొటిమలను, బ్లెమిషెస్ ను నియంత్రిస్తుంది. వేపాకుల పేస్ట్ ఒక చెంచాడు, రెండు చెంచాల ముల్తానీ మట్టి, చిటికెడు కర్పూరం, రోజ్ వాటర్ ను కలిపి పేస్ట్ లా కలుపుకోవాలి. దీన్ని మొటిమలపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేసుకోవచ్చు. వారానికోసారి వేసుకుంటే సరిపోతుంది.

### జిడ్డు చర్మం గల వారు

జిడ్డు చర్మం గల వారికి తరచుగా మొటిమలు వస్తుంటాయి. అందుకే జిడ్డు చర్మం గల వారు ముల్తానీ మట్టి రెండు చెంచాలు, ఒక చెంచాడు టమాటా జ్యూస్, పావు చెంచా నిమ్మరసం, ఒక చెంచా తేనె అన్నీ కలిపి ముఖంపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి.

కమలా లేదా నారింజ పండ్ల తొక్కల పొడి, ముల్తాని మట్టిని సమాన భాగాలుగా తీసుకుని రోజ్ వాటర్ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖంపై అప్లయ్ చేసుకుని ఆరిపోయిన తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల అధికంగా ఉన్న నూనె తొలగిపోయి చర్మంపై మొటిమలు రాకుండా ఉంటాయని ఢిల్లీకి చెందిన చర్మ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ దీపాలి భరద్వాజ్ చెబుతున్నారు.

### పాలిపోయిన చర్మానికి

ఎండకు పాలిపోయిన చర్మాన్ని తిరిగి మామూలు స్థితికి తీసుకురావడంలో ముల్తానీ మట్టి మంచిగా పనిచేస్తుంది. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, చెంచాన్నర కొబ్బరి నీరు, చెంచా పావు పంచదార కలిపి ముఖం, మెడపై రాసుకుని 20 నిమిషాల తర్వాత బాగా ఎండినట్టు అనిపిస్తే తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. ముల్తానీ మట్టిని, ఏదైనా సహజ నూనెతో కలిపి ప్యాక్ లా కూడా వేసుకోవచ్చు. ఎండలోకి వెళితే ముఖంతోపాటు పలు ఇతర భాగాల్లోనూ చర్మం పాలిపోతుంది. అందుకోసం ఇదే మిశ్రమాన్ని శరీరమంతా ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేస్తే సరిపోతుంది. వారానికోసారి ఈ విధానం కొనసాగించొచ్చు. ఎండదెబ్బ ప్రభావం బాగా ఉన్న చోట దీన్ని ప్యాక్ లా వేసుకుంటే ఉపశమనంగా ఉంటుంది. చర్మానికి కొత్త శక్తి కూడా వస్తుంది. బాగా వేడిగా ఉన్నప్పుడు ముల్తానీ మట్టిని నీటితో కిలపి శరీరమంతటికీ రాసుకుని కొం సమయం తర్వాత స్నానంచేస్తే ఉపశమన్లగా ఉంటందన.



### సాగిపోయే చర్మానికి

వయసు మీద పడుతున్న కొద్దీ చర్మం సాగిపోయే గుణం పెరుగుతుంది. ముడతలు పడతాయి. అటువంటి వారు ముల్తానీ మట్టి సాయం తీసుకోవచ్చు. నేటి రోజుల్లో బాగా ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, నిద్ర తక్కువ కావడం వల్ల మధ్య వయసులోనూ చర్మం సాగుదల కనిపిస్తోంది.

ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టి అంతే మొత్తం పెరుగుతో కలుపుకోవాలి. పెరుగు లేకపోతే నీరు వాడుకోవచ్చు. ఓ గుడ్డును తీసుకుని అందులోని ద్రవాన్ని ఈ మిశ్రమంతో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపిన తర్వాత ముఖం, ముడతలు కనిపించే చోట ప్యాక్ లా వేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే సరిపోతుంది.

### మృత చర్మం తొలగింపునకు

చర్మంలోని మృత కణాలను తొలగించడంలో ముల్తానీ మట్టికి మంచి పేరుంది. చర్మంలోని పొరల్లో ఉన్న మృత కణాలను ఇది తొలగిస్తుంది. దీంతో చర్మం గాలిని పీల్చుకోగలుగుతుంది. ముల్తానీ మట్టిని తేనె, బాదం లేదా జీడిపప్పు కలిపి మిక్సర్ లో పేస్ట్ లా చేసుకోవాలి. దీంతో ముఖాన్ని రుద్దుకుంటే మృత కణాలు, మురికి, నూనె, వైట్, బ్లాక్ హెడ్స్ అన్నీ పోతాయి.

### చర్మం ప్రకాశవంతంగా మారేందుకు

చర్మం నిగారింపునకు ముల్తానీ మట్టి మంచి పరిష్కారం. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, ఒక స్పూను పెరుగు, ఒక స్పూను కీరదోస, రెండు చెంచాల శనగ పిండి, పాలు అన్నీ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖం, మెడపై రాసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.

### నల్లమచ్చలు

కళ్ల కింద నల్లటి వలయాలు, మెడపై, ముఖంపై నల్లమచ్చలు కొందరిలో కనిపిస్తుంటాయి. అటువంటి వారు ఒక ఆలుగడ్డ కోరులో సగం తీసుకుని దానికి తాజా నిమ్మరసం, ముల్తానిమట్టి, ఒకస్పూను తాజా వెన్న కలిపిన మిశ్రమాన్ని కళ్లు మూసుకుని చుట్టూ కళ్లపై ప్యాక్ లా వేసుకోవాలి. అరగంట తర్వాత కడిగేసుకోవాలి.

### కొత్త చర్మం

చర్మం తాజాదనంతో నిగారింపు సంతరించుకోవాలంటే అందుకు... ఆరెంజ్ తొక్కల పొడి, మంచి గంధం పొడి, ముల్తాని మట్టి, వీటికి శనగపిండి, తులసి ఆకుల పొడిని కలిపి పేస్ట్ లా చేసుకుని ముఖంపై ప్యాక్ వేసుకోవాలి. 20 నుంచి 30 నిమిషాల తర్వాత కడిగేస్తే చర్మం తాజాదనంతో మెరిసిపోతుంది.

అలాగే చర్మంలోని మృత కణాలు, మురికి వదిలిపోవాలంటే నిమ్మరసం, పంచదార, సగ్గుబియ్యం, ఒక టీ స్పూను ముల్తానీ మట్టిని తీసుకోవాలి. ముందు సగ్గుబియ్యాన్ని, నిమ్మరసంతో కలిపి ఓ పాత్రలో ఉంచి పొయ్యి పైన తక్కువ మంటపై ముద్ద అయ్యే వరకు ఉంచి దింపేయాలి. చల్లబడిన తర్వాత దానికి పంచదార, ముల్తాని మట్టి చేర్చి బాగా కలుపుకోవాలి. ముఖంపై కళ్ల భాగం మినహా మిగిలిన ప్రాంతంలో దీన్ని రాసుకోవాలి. పది నిమిషాల తర్వాత టవల్ ను వేడి నీటిలో ముంచి దాంతో ముఖంపై ఉన్న ప్యాక్ ను మెల్లగా తొలగించుకోవాలి. తర్వాత మామూలు నీటితో ముఖాన్ని కడిగేసుకని మాయిశ్చరైజర్ రాసుకోవాలి.

### మెరిసే జుట్టుకోసం

ముల్తానీ మట్టి శిరోజాల సౌందర్యానికీ మంచిగా ఉపయోపడుతుంది. మూడు చెంచాల ముల్తానీ మట్టిని కోడిగుగ్డు సొనతో కలిపి, దీనికి నిమ్మరసం, ఉసిరి రసం, ఒక స్పూన్ బీరు కలిపి దాన్ని శిరోజాలకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత షాంపూతో కడిగేసుకుంటే సరిపోతుంది.

### అందమైన పెదాలకు

ముల్తానీమట్టిని పెదాలకు పూతలా వేసుకోవడం వల్ల వాటికి కొత్త అందం వస్తుంది. ముల్తానీ మట్టి రక్తప్రసరణ సరిగా జరిగేందుకు తోడ్పడుతుంది. దీంతో పెదాలు ఎర్రగా, ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వస్త్రాలపై మరకలు తొలగించడంలోనూ ముల్తానీ మట్టి ఉపయోపడుతుంది. కొన్ని రకాల సబ్బుల్లో దీన్ని ఒక పదార్థంగా ఉపయోగిస్తున్నారు.

# వ్యాయామం తరువాత... చేయాలిలా!

**కొందరు వ్యాయామం పూర్తవడం ఆలస్యం... హడావుడిగా ఇతర పనుల్లో నిమగ్నమవుతారు. అలా చేయడం సరికాదంటారు ఫిట్‌నెస్ నిపుణులు.**



వ్యాయామం చేసే సమయంలో శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. చెమట రూపంలో ఎక్కువ మొత్తంలో నీరు బయటకు వెళ్తుంది. శరీరం మళ్లీ మామూలు స్థితికి రావాలంటే... వ్యాయామం తరువాత దాహం తీరేలా నీళ్లు తాగాలి. అప్పుడే డీహైడ్రేషన్ సమస్య ఎదురుకాదు.

తీవ్రంగా కసరత్తు చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం, జీవక్రియల రేటు పెరుగుతాయి. శరీరంపై ఒత్తిడి సైతం అధికమవుతుంది. వీటన్నింటినీ అదుపులో ఉంచాలంటే... వ్యాయామం తరువాత కొన్ని నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలి. కాసేపటి తరువాత చురుగ్గా మారిపోతారు.

వ్యాయామం చేసిన వెంటనే స్నానం చేయడం మంచిది. స్వేద రంధ్రాలు మామూలు స్థితికి చేరుకుంటాయి. రోజంతా తాజాగా, ఉత్సాహంగా ఉంటారు. చెమట పట్టిన దుస్తులు ఎక్కువ సేపు ధరించడం వల్ల చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని మరవకండి.

ఓ గంట, గంటన్నరసేపు వ్యాయామాలు చేశాక... ఇంటికి వచ్చేయడం కాదు. శరీరాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. ఒక్కో శరీర భాగాన్ని ముప్పై సెకన్ల పాటు స్ట్రెచ్ చేయడం వల్ల కండరాలు సాధారణ స్థితికి చేరుకుంటాయి.

అలసిన శరీరానికి శక్తి కావాలంటే... ఏదో ఒకటి తప్పకుండా తినాలి. దీన్ని పోస్ట్ వర్కవుట్ మీల్ అంటారు. గుడ్డు తెల్లసొన, రెండు ఇడ్లీ... ఇలా ఏవో ఒకటి తీసుకోవడం అవసరం. ముఖంపై చెమట ప్రభావం పడకుండా ఉండాలంటే... చర్మానికి కొద్దిగా గులాబీనీరు రాసుకోవాలి. అవసరం అనుకుంటే... తలస్నానం చేయడం మంచిది.



# చెమటకు చెదరకుండా...

**వేసవిలో మేకప్ అంటే కాస్త అసౌకర్యంగానే అనిపిస్తుంది. కానీ ఈ కాలంలో వేడుకలు చాలానే ఉంటాయి. అందుకే సహజ అందానికి మేకప్ తోడవ్వడం తప్పనిసరే. అయితే చెమట, ఉక్కబోత వంటివాటివల్ల వేసుకున్న మేకప్ తొందరగా చెదిరిపోకూడదంటే... కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**

క్లెన్సర్: మేకప్ వేసుకోవడానికి ముందు నాణ్యమైన క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. క్లెన్సర్ అందుబాటులో లేనప్పుడు పచ్చిపాలల్లో కాస్త సెనగపిండి కలిపి ముఖానికి రాసుకుని శుభ్రం చేసుకోవచ్చు.

జిడ్డు లేకుండా: కొందరి చర్మం బాగా జిడ్డుగారుతుంది. అలాంటివారు ముందు ఆయిల్ ఫ్రీ ప్రైమర్‌ని రాసుకోవాలి. దీనిలో ఫేస్ ప్రైమర్, ఐ ప్రైమర్ అని విడివిడిగా ఉంటాయి. దేనికి దాన్నే వాడుకోవాలి. ఎస్‌పీఎఫ్ లేని ఫౌండేషన్‌ను ఈ కాలంలో వాడుకోవడం మేలు. లేదంటే వేసవి ఉక్కబోతకు ముఖం అంతా తెల్లగా ప్యాచ్‌లుగా కనిపిస్తుంది.



ఈ కాలంలో మేకప్ ఎంత తక్కువ ఉంటే అంత మంచిదనే ప్రాథమిక నియమాన్ని తప్పకుండా పాటించాలి.

కళ్లకు: దీనికి ప్రైమర్ వేశాక కాస్త జిడ్డుగా అనిపిస్తుంటే మ్యాటీ పౌడర్ అద్దాలి. ఇలా చేయడం వల్ల మేకప్ చాలా తాజాగా కనిపిస్తుంది. వాటర్‌ప్రూఫ్ ఐలైనర్, షాడో, మస్కారా, అండర్ ఐ కన్సీలర్‌లు వాడటం వల్ల ఐ మేకప్ ఎండకు కరగకుండా ఉంటుంది.

పెదాలు: ఈ కాలంలో పెదాలకు లిప్‌స్టిక్ వేసుకోకపోవడమే మంచిది. ఒకవేళ తప్పదనుకుంటే ముందుగా పెదాలకు స్క్రబ్ చేసుకోవాలి. తరువాత లిప్‌బామ్ రాసుకోవాలి. అదయ్యాక పెన్సిల్‌తో లిప్‌లైన్ గీసుకుని లిప్‌గ్లాస్ వాడటం మేలు. తప్పదనుకుంటే గులాబీ, పీచ్, కోరల్ రంగులు ఎంచుకోవచ్చు.

సన్‌స్క్రీన్‌లోషన్: మేకప్ వేసుకునే ముందు... అంటే కనీసం గంట ముందు సన్‌స్క్రీన్‌లోషన్ వాడాలి. సన్‌స్క్రీన్ వాడాలనకునేవారు ఫౌండేషన్ క్రీమ్‌తో కలిపి రాసుకోవాలి. జిడ్డు చర్మం కలవారు మేకప్ వేసుకునేందుకు కొన్ని నిమిషాల ముందు... కాస్త సన్‌స్క్రీన్ పట్టించుకుంటే చాలు.

# చేద్దాం సహజ సీరమ్

**జుట్టు ఆరోగ్యంగా, చిక్కుల్లేకుండా ఉండాలంటే... నిపుణులు సీరమ్ సూచిస్తారు. కానీ అలాంటి సీరమ్‌ను ఇంట్లో సహజ పదార్థాలతో తయారు చేసుకోవచ్చు. ఎలాగంటే...**



కాఫీ తేనెతో: నాలుగు పెద్ద చెంచాల కాఫీపొడిని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. అందులో రెండు పెద్ద చెంచాల తేనె, నాలుగు పెద్ద చెంచాల వేడినీరు పోసి బాగా కలపాలి. జుట్టును తడిచేసుకుని ఈ మిశ్రమాన్ని పట్టించాలి. ఇరవై నిమిషాల తరువాత షాంపూతో కడిగేయాలి. కాఫీ జుట్టును దృఢంగా మారుస్తుంది. రంగు కూడా ఇస్తుంది. తేనె మెరిసేలా చేసి, జుట్టును తేమగా ఉంచుతుంది.



కలబంద, కొబ్బరినూనెతో: అరకప్పు కొబ్బరినూనెలో గుప్పెడు గోరింటాకు వేసి పొయ్యిమీద పెట్టాలి. నూనె మరిగి, రంగు మారాక తీసేయాలి. తరువాత వడకట్టి, చల్లారనివ్వాలి. అందులో నాలుగు పెద్ద చెంచాల కలబంద గుజ్జు, మూడు పెద్ద చెంచాల జోజోబా నూనె, నాలుగైదు చుక్కల చొప్పున విటమిన్ ఈ నూనె, లావెండర్ నూనె కలపాలి. సీరమ్ సిద్ధమైనట్లే. దీన్ని సీసాలోకి తీసుకుని భద్రపరచుకోవాలి. తలస్నానం చేశాక దీన్ని చాలా కొద్దిగా రాసుకుంటే చాలు.



సోయానూనెతో: రెండు పెద్ద చెంచాల చొప్పున సోయా నూనె, కొబ్బరినూనె, ఆలివ్‌నూనె, జోజోబానూనె తీసుకోవాలి. అన్నింటినీ కలిపి సీసాలోకి తీసుకోవాలి. గోరువెచ్చగా చేసుకుని తలకు రాసి, మర్దన చేయాలి. ఇరవైనిమిషాలయ్యాక కడిగేయాలి. జుట్టు పట్టులా మెరుస్తుంది.

